ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

సోమవారం 3 ఆగస్టు 2026 | సంపుటి: 1 సంచిక: 47 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## సీజేపీ భవిష్యత్ కార్యాచరణ

### ఆగస్టు 5న కీలక సమావేశం

కాక్రోచ్ జనతా పార్టీ తదుపరి కార్యాచరణపై దృష్టి సారించింది. పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నివాసంలో (మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్) ఈ నెల 5న కోర్ కమిటీ సమావేశం జరగనుంది.



న్యూఢిల్లీ, ఆగస్టు 2 (సింగిడి)

2




2

## ఎన్‌టీఏ పరీక్షల భద్రత మరింత కట్టుదిట్టం

రూ.7.5 కోట్లతో టెండర్‌ను ఆహ్వానం

# విజయం తమిళనాట..

# ప్రజారంజక పాలనా బాట

## మహిళల రక్షణకు ప్రత్యేక వ్యవస్థ



మాటలు చెప్పడం సులువు.. వాటిని పాలనా నిర్ణయాలుగా మార్చడం అసలు సవాలు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు ఇదే చర్చకు దారితీస్తున్నాయి. మహిళల రక్షణ, డ్రగ్స్ నియంత్రణ, యువత ఉపాధి, విద్య, మౌలిక వసతులు, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ.. ఇలా సంక్షేమం, భద్రత, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం కనిపిస్తోంది. ఎన్నికల హామీలను పాలనా ఎజెండాగా మార్చడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడం విజయ్ ప్రభుత్వానికి కీలక పరీక్షగా మారింది. నిర్ణయాలు ఎంతవరకు ఫలితాలిస్తాయన్నదే తుది కొలమానం.

చెన్నై ప్రతినిధి - సింగిడి

### డ్రగ్స్‌పై కఠిన చర్యలు.. యువతకు భరోసా

### ఉపాధి–అభివృద్ధికి సమాంతర ప్రాధాన్యం

### హామీలకు ఆర్థిక క్రమశిక్షణే కొలమానం

#### తొలి అడుగుల్లోనే కొత్త దిశ

అధికార బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలోనే విజయ్ ప్రభుత్వం సంక్షేమం, శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చే చర్యలను ముందుకు తెచ్చింది. అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళల కోసం ప్రత్యేక రక్షణ విభాగం, మాదకద్రవ్యాల కట్టడికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ వంటి నిర్ణయాలు పాలనా దిశను స్పష్టం చేస్తున్నాయి. మహిళలు ఎక్కువగా సంచరించే బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థల్లో నిఘా, గస్తీ, ఫిర్యాదుల స్వీకరణ, వేగవంతమైన స్పందనకు ప్రాధాన్యం ఇస్తోంది. నిర్ణయాలతో పాటు వాటి అమలుకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ విధానంలో కనిపిస్తున్న మరో అంశం.

#### మహిళల చేతికి ఆర్థిక బలం

మహిళా కుటుంబ పెద్దలకు నెలకు రూ. 2,500 నగదు సాయం, ప్రతి కుటుంబానికి ఏడాదికి ఆరు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు, పేద కుటుంబాల్లో వివాహానికి 8 గ్రాముల బంగారం, పట్టుచీర వంటి హామీలు టీవీకే మేనిఫెస్టోలో కీలకంగా ఉన్నాయి. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల ప్రతిపాదన కూడా ఉంది. కుటుంబ ఆర్థిక భద్రతలో మహిళల పాత్రను కేంద్రంగా చేసుకున్న సంక్షేమ విధానం ఇందులో కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఇప్పటికే అమలైన పథకాలు కాకుండా ఎన్నికల హామీలు, ప్రతిపాదిత చర్యలు. బడ్జెట్ కేటాయింపులు, కార్యరూపం తర్వాతే వాటి వాస్తవ ప్రభావాన్ని అంచనా వేయాల్సి ఉంటుంది.

#### రక్షణకు కొత్త వ్యవస్థ.. డ్రగ్స్‌కు కళ్లెం

మహిళల భద్రత కోసం 'సింగపెన్' తరహా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించడం, పర్యవేక్షణ, గస్తీని బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టింది. మరోవైపు మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడటాన్ని కేవలం పోలీసింగ్ అంశంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలన్న దృక్పథం ఇందులో కనిపిస్తోంది. మహిళల రక్షణ, యువత భవిష్యత్తును ఒకేసారి ప్రాధాన్యాలుగా తీసుకురావడం ప్రభుత్వ విధానంలో కీలక కోణంగా నిలుస్తోంది.



### కర్ణాటక-తమిళనాడు మధ్య మరోసారి జలవివాదం

2

ఆగస్టు 13న బంద్!
ప్రజలకు కర్ణాటక ప్రభుత్వం విజ్ఞప్తి

కావేరి నదీ జలాల పంపకాలపై కర్ణాటక–తమిళనాడు మధ్య మరోసారి వివాదం తీవ్రరూపం దాల్చింది. కావేరి జలాలను విడుదల చేయాలని కోరుతూ తాజాగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

- బెంగళూరు, ఆగస్టు 2 (సింగిడి)




### జంతర్‌మంతర్ ఆందోళనల్లో ఉగ్రకుట్ర

పోలీసు యూనిఫాంలో చొరబడేందుకు యత్నం

2

బంగాల్ సీఎం సువేందు అధికారిని లక్ష్యంగా నిందితుల ప్రణాళికలు

గుర్తించిన అధికారులు

బంగాల్‌లో రెండ్రోజుల క్రితం పట్టబడ్డ అనుమానిత ఉగ్రవాది హమీమ్ మోండల్ పోలీసుల విచారణలో కీలక విషయాలు వెల్లడించాడు. ఇటీవల దిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల చేపట్టిన ఆందోళనలోకి చొరబడి, అల్లర్లు సృష్టించేందుకు అతడు ప్లాన్ చేసినట్లు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఐజీ గౌరవ్ శర్మ తెలిపారు. బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని సైతం లక్ష్యంగా చేసుకున్నాడని వెల్లడించారు. అతడికి సహకరించిన యువతిని కూడా అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

- న్యూఢిల్లీ, ఆగస్టు 2 (సింగిడి)

## 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

### తెలంగాణను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నాం: డిప్యూటీ సీఎం



2

తెలంగాణలోని తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తోందని, రాష్ట్ర రూపురేఖలను మారుస్తూ ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సమావేశం అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

- హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)

## గోదావరి, కృష్ణా ప్రాజెక్టులకు వరద పరవళ్లు

ఎగువ రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాలలో కురిసిన తాజా వర్షాలతో పోటెత్తిన గోదావరి, కృష్ణా నదులు క్రమంగా శాంతిస్తున్నాయి. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టినప్పటికి పరివాహక ముంపు గ్రామాల ప్రజల కష్టాలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి. భద్రాచలం వద్ద క్రమంగా తగ్గుతున్న వరద ప్రవాహంతో ప్రస్తుత నీటి మట్టం 47 అడుగులకు చేరింది. గోదావరి వరదలలో లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి.

- హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)



2

## ఘనంగా లష్కర్ బోనాలు ప్రారంభం

### అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

### ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్‌లో లష్కర్ బోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎంకు నిర్వాహకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు ఉన్నారు. కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు.

- హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)

2





## కేరళలో భారీ వర్షాలు

8 మంది మృతి..
13 మందికి గాయాలు..

2

### సీఎం సతీష్ కీలక సూచనలు

కేరళను భారీ వర్షాలు ముంచెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా 8 మంది మరణించగా, 13 మంది గాయపడ్డారు. మరో ఎనిమిది మంది గల్లంతయ్యారు. వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అనేక చోట్ల భారీ ఆస్తి నష్టం సంభవించింది.

- త్రివేండ్రం (సింగిడి)

## నన్ను క్షమించండి

### క్షమించరాని తప్పు చేశాను... బాలిక ఆవేదన

2





ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాలిక క్షమాపణ

తన వయసు 15 ఏళ్లేనని, క్షమించాలంటూ వీడియో విడుదల చేసిన బాలిక

ఇతరుల ప్రోద్బలంతోనే తప్పు చేశా.. దేశ ప్రజలందరూ క్షమించాలని విజ్ఞప్తి

## హిందూ పండుగలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

### బోనాల ఏర్పాట్లపై బండి అసంతృప్తి

2



సికింద్రాబాద్ మహాకాళి అమ్మవారిని కేంద్ర మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. బోనాల ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్సవాల నిర్వహణ కోసం బిచ్చమెత్తుకోవాలా?అని ప్రశ్నించారు.

- హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)

## మేం ఏడిస్తే రాష్ట్రానికే మంచిది కాదు

### ప్రభుత్వంపై జోగిని శ్యామల ఫైర్

మేం కన్నెర్రజేసి ఏడిస్తే తెలంగాణ రాష్ట్రానికే అరిష్టమని, మంచిది కాదని జోగిని శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాలకు హాజరైన ఆమె ప్రభుత్వ ఏర్పాట్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

- హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)



2

## ప్రజా స్వామ్యమంటే ఇదేనా..

ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్‌పై జగన్ రియాక్షన్

2

## ఏపీలో ఇంటింటికీ టీడీపీ

### ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు..

### ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనమన్న లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ – 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి–సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

- అమరావతి, ఆగస్టు 2 (సింగిడి)



2

## ఎన్‌టీఏ పరీక్షల భద్రత
# మరింత కట్టుదిట్టం

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 (సింగిడి)**

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో ఎన్‌టీఏ పరీక్షల భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తోంది. ప్రధాన కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయాలు, సర్వర్ గదులు, స్ట్రాంగ్‌రూమ్‌లు, ప్రశ్నపత్రాల నిల్వ కేంద్రాలకు 24 గంటల భద్రత కల్పించేందుకు సుమారు రూ.7.5 కోట్లతో టెండర్‌ను ఆహ్వానించింది. రెండేళ్ల పాటు అమలయ్యే ఈ ఒప్పందానికి ఆగస్టు 17 వరకు బిడ్లు స్వీకరించనుంది. భద్రతతో పాటు హౌస్‌కీపింగ్, సెక్యూర్ ప్రింటింగ్ (అత్యంత సురక్షితంగా ప్రశ్నపత్రాల ముద్రణ) కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది.

# సీజేపీ భవిష్యత్ కార్యాచరణ

కాక్రోచ్ జనతా పార్టీ తదుపరి కార్యాచరణపై దృష్టి సారించింది. పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నివాసంలో (మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్) ఈ నెల 5న కోర్ కమిటీ సమావేశం జరగనుంది. వాలంటీర్లు, విద్యార్థుల అభిప్రాయాలను సేకరించి సమావేశానికి రావాలని సభ్యులు నిర్ణయించుకున్నారు. ఈ ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలి, విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ విషయమై కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. అనంతరం విలేకరుల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. ఇదిలా ఉండగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో కలిసి దీప్కే ఆదివారం వేడుకలు నిర్వహించారు

## మేం ఏడిస్తే రాష్ట్రానికే
# మంచిది కాదు

ప్రభుత్వాలు వస్తాయి.. పోతాయి, తమలో ఊపిరి ఉన్నంత వరకు ఇదే వృత్తిలో ఉండి అమ్మవారి సేవకు అంకితం అవుతామని అన్నారు. గత ప్రభుత్వంలో కొంతైనా సాధారణ భక్తులకు, జోగినిలకు ప్రయారిటీ ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం తమ పట్ల అతి దారుణంగా వ్యవహరిస్తోందని జోగిని శ్యామల కామెంట్ చేశారు. వేలాదిగా ఉన్న శివశక్తుల్లో కేవలం తమకు 5 పాస్‌లు ఇస్తామని చెప్పారని అన్నారు. ఆ ఐదుగురిలో బాగా ఫేమస్ అయిన వాళ్లకు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని వేడుకున్నామని, పోలీసులు మాత్రం తమ రిక్వెస్ట్‌ను పట్టించుకోలేదని ఆరోపించారు. అమ్మవారిని దర్శించుకునే సమయంలో ఆలయానికి వస్తుండగా.. భక్తుల రద్దీ మధ్య తాము తీవ్ర అసౌకర్యానికి లోనయ్యామని జోగిని శ్యామల అన్నారు. జోగినిలు ఏడిస్తే.. రాష్ట్రానికి మంచిది కాదని, అరిష్టమని పేర్కొన్నారు. బోనాలకు ముందు మమ్మల్ని ప్రభుత్వం మీటింగ్‌కి రావాలని చెబితే వెళ్లామని.. వాళ్లకు సహకరించామని అన్నారు. తీరా చూస్తే సెక్యూరిటీ కల్పించకుండా, పాస్‌లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసమేనా అని ప్రశ్నించారు. జోగినిల్లో అంతా చదువుకున్నవాళ్లమే ఉన్నామని, తమకు ఆలయ బోర్డులలో ఎందుకు అవకాశం కల్పించరని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగను రాజకీయ నాయకులు, పోలీసులే చేసుకోండని సెటైర్లు వేశారు. మహంకాళి అమ్మవారి బోనాలు ఇవాళ కాదని.. జోగినులమైన తాము ఎప్పుడు బోనాలు ఎక్కిస్తామో ఆనాడు పండుగని జోగిని శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు.

## హిందూ పండుగలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

జంటనగరాల్లో 3 వేలకు పైగా ఆలయాల్లో బోనాల ఉత్సవాలు జరుగుతాయని, అందుకు రూ.20 కోట్లు సరిపోతాయా? అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం బోనాలకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన పండుగలు, ఉత్సవాలకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నన్ను క్షమించండి

**హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)**

జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన విద్యార్థుల నిరసన ప్రదర్శనలో ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర అభ్యంతరకర పదజాలం ఉపయోగించిన కేసులో నిందితురాలిగా ఉన్న బాలిక సోషల్ మీడియా వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పింది. చేతులు జోడించి నమస్కరిస్తూ.. మాట్లాడిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట తీవ్రంగా వైరల్ అవుతోంది. ఇతరుల ప్రోద్బలంతోనే తాను ప్రధానిపై ఆ తరహా అనుచిత వ్యాఖ్యలు చేశానని, తన ప్రవర్తన పట్ల తీవ్రంగా నామూషిగా భావిస్తున్నానని ఆ బాలిక ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే ప్రస్తుతం తన వయసు కేవలం 15 ఏళ్లేనని చెప్పుకొచ్చింది. వైరల్ అవుతున్న వీడియోలో టీషర్టు ధరించిన ఆ బాలిక.. తీవ్ర పశ్చాత్తాపంతో తన పొరపాటును అంగీకరించింది. పోలీసుల ఎఫ్ఐఆర్‌లో నిందితురాలి వయస్సును 25 ఏళ్లుగా పేర్కొన్నప్పటికీ.. ఆ వీడియోలో తాను "కేవలం 15 ఏళ్ల వయసు కలిగిన చిన్న పిల్లను" అని చెప్పడం గమనార్హం."నేను చేసిన పని ఏమాత్రం క్షమించరానిది. ప్రధానిపై చాలా చెడు వ్యాఖ్యలు చేశాను. దేశ ప్రజలందరికీ నమస్కరించి క్షమాపణలు కోరుతున్నాను. నా చర్యల పట్ల నాకు చాలా సిగ్గుగా ఉంది. నన్ను నేనే చూసుకోలేకపోతున్నాను. ఇది నా మొదటి, చివరి తప్పుగా భావించి నన్ను క్షమించండి" అని చేతులు జోడించి విజ్ఞప్తి చేసింది. అయితే ఈ వీడియో చేసింది నిజంగా ఆ బాలికేనా కాదా అనేది ఇంకా ధ్రువీకరణ కాలేదు.

**అసలేం జరిగిందంటే..?**

నీట్ పేపర్ లీకేజీలపై జూలై 23వ తేదీన కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో ఓ యువతి ప్రధానిపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. పోలీసులు సదరు యువతిపై కేసు నమోదు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, ప్రజల్లో అశాంతి రేకెత్తించడం, మానసనష్టానికి పాల్పడటం వంటి భారతీయ న్యాయ్ సంహితలోని సెక్షన్లు 352, 353(1), 356(1) కింద జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు కోసం ఈ కేసును ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

**వాళ్లంతా మన పిల్లలే క్షమిస్తున్నా.. ప్రధాని మోదీ ఎమోషనల్ వీడియో**

క్షమించేద్దామన్న ప్రధాని.. వెంటనే సారీ చెప్పిన బాలిక జంతర్ మంతర్ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం రాత్రి సోషల్ మీడియా ద్వారా ఓ వీడియో విడుదల చేశారు. తనపై, తన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యువతను తాను క్షమిస్తున్నానని.. అలాగే ప్రజలు కూడా వారిని క్షమించాలని ఆ వీడియోలో కోరారు. తప్పుగా మాట్లాడినప్పటికీ ఆ పిల్లలంతా మన వాళ్లేనని చెప్పుకొచ్చారు. ఈ వీడియో వైరల్ అయిన కాసేపటికే సదరు బాలిక కూడా వీడియో చేసి పెట్టడం గమనార్హంగా మారింది.

# ప్రజా స్వామ్యమంటే ఇదేనా..

**అమరావతి, ఆగస్టు 2 (సింగిడి)**



కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ ఇన్సిడెంట్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. దాడి చేసిన వారిని వదిలేసి వైసీపీ వాళ్లపై కేసులు పెట్టడమేంటని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని నిలదీశారు. నారాసుర పాలనలో అరాచకం పరాకాష్టకు చేరిందని విమర్శించారు. దాడి చేసింది అధికార పార్టీ అని, వాళ్లపై ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. బాధితులైన వైసీపీ వాళ్లపై కేసులు పెడతారా మండిపడ్డారు. బాధితులకు అండగా నిలబడినందుకే వైసీపీ ప్రజా ప్రతినిధులపై కేసులు పెట్టారని జగన్ ఆరోపించారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారని, నిలదీస్తే అర్ధరాత్రి దాడులు చేస్తారని మాజీ సీఎం జగన్ మండిపడ్డారు. విరూపాక్షి ఇంటిపై పోలీసులు అర్ధరాత్రి దాడులు చేశారని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే విరూపాక్షి ఇంటి తలుపులు బద్దలుకొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని వదిలేసి బాధితులపై హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల అరాచకాలు దాచుకునేందుక సీపీటీవీ ఫుటేజులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. రాజకీయ కక్షతోనే సీదిరి అప్పలరాజుపై కేసు పెట్టారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసిందని జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జెన్ జీ తరం పోరాటం చేస్తోందని, డీఎస్సీలో అక్రమాలు జరిగితే ఎందుకు సీబీఐ విచారణ చేయడంలేదన్నారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని జగన్ డిమాండ్ చేశారు.

# విజయం తమిళనాట.. ప్రజారంజక పాలనా బాట



**యువతకు ఉపాధి.. అభివృద్ధికి ఊతం**

సంక్షేమంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల సృష్టిపైనా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఐటీ, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల విస్తరణపై ఫోకస్ పెడుతోంది. 2026–27లో లక్ష మందికి పైగా విద్యార్థులకు విద్యా రుణాలు అందించే లక్ష్యాన్ని ప్రకటించడంతో పాటు, ఏఐ రంగంలో పెట్టుబడులు, పరిశోధన, ఉద్యోగాల సృష్టికి ఊతమిచ్చే ఉద్దేశంతో చెన్నైలో భారీ ఏఐ సిటీ ఏర్పాటుపై పరిశీలన చేస్తోంది. విద్య, వైద్యం, ప్రభుత్వ పాఠశాలలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఉచిత పథకాలను మించి దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న సంకేతం ఇస్తోంది.

**కావేరీపై రాష్ట్ర ప్రయోజనమే ముందు**

కావేరీ జలాల విషయంలో తమిళనాడు ప్రయోజనాలను కాపాడేందుకు కర్ణాటకతో చర్చలకు సిద్ధమవుతూనే.. మెకెడాటు ప్రాజెక్టుపై కేంద్రం వద్ద అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. జూలై 28న మెకెడాటు ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వకూడదని, అమల్లో ఉన్న చట్టాలు, న్యాయస్థానాల తీర్పులకు అనుగుణంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరింది. రైతుల ప్రయోజనాలు, రాష్ట్ర హక్కుల పరిరక్షణను రాజకీయ ప్రకటనలకు మాత్రమే పరిమితం చేయకుండా పరిపాలనా స్థాయిలో ముందుకు తీసుకెళ్లడం విజయ్ ప్రభుత్వానికి కీలక బాధ్యతగా మారింది.

**మోడల్‌గా మారాలంటే..**

విజయ్ ప్రభుత్వానికి అసలు సవాలు హామీల అమలు, ఆర్థిక నిర్వహణ. మహిళలకు నగదు సాయం, ఉచిత విద్యుత్, ఎల్‌పీజీ సిలిండర్లు, విద్యా సహాయం, వివాహ ప్రోత్సాహకాలు వంటి కార్యక్రమాలకు భారీగా నిధులు అవసరం కావడంతో ఖజానాపై భారం పడే అవకాశం ఉంది. ఆగస్టులో ప్రవేశపెట్టనున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌లో ఈ హామీలకు ఎంత కేటాయిస్తారు, ఆర్థిక క్రమశిక్షణను ఎలా కొనసాగిస్తారన్నది కీలకం.
సినీ రంగం నుంచి నేరుగా ముఖ్యమంత్రి పీఠానికి వచ్చిన విజయ్‌కు ప్రజాదరణ ఉన్నా.. పాలనా ఫలితాలే అసలు పరీక్ష. ఎన్నికల హామీ ఇవ్వడం ఒక దశ అయితే.. నిధులు కేటాయించడం, యంత్రాంగాన్ని కదిలించడం, ప్రజలకు ఫలితాలు అందించడం మరో దశ. అందుకే విజయ్ పాలనకు కొలమానం హామీల సంఖ్య కాదు.. కార్యరూపంలోకి వచ్చిన నిర్ణయాలు, ప్రజలకు అందిన ఫలితాలే. సంక్షేమం, అభివృద్ధి, భద్రత, ఉపాధి, ఆర్థిక క్రమశిక్షణ మధ్య సమతుల్యత సాధించగలిగితేనే విజయ్ పాలన ఒక రాష్ట్ర ప్రయోగాన్ని దాటి.. ఇతర పాలకులు పరిశీలించే రోల్ మోడల్‌గా నిలిచే అవకాశం ఉంటుంది.

# జంతర్‌మంతర్ ఆందోళనల్లో ఉగ్రకుట్ర

**బంగాల్ సీఎం లక్ష్యంగా ప్రణాళికలు**

బంగాల్లోని తూర్పు బర్ధమాన్ జిల్లాలో హమీమ్ మోండల్ అనే అనుమానిత ఉగ్రవాదిని స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్టు చేశారు. ఉగ్రసంస్థ జైషే మహ్మద్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు అతడు పనిచేస్తున్నట్లు ఐజీ గౌరవ్ శర్మ తెలిపారు. ముఖ్యమంత్రి సువేందు అధికారి కదలికలపై నిఘా ఉంచి, ఆయనకు ఎక్కడ భద్రత తక్కువగా ఉంటుందో సమాచారం సేకరించాలని పాకిస్థానీ హ్యాండ్లర్లు హమీమ్‌ను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. పోలీసు యూనిఫాంలో దిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల్లోకి చొరబడి, విధ్వంసం సృష్టించేందుకు కూడా అతడు ప్లాన్ చేశాడని చెప్పారు.

**పోలీసుల అదుపులో ఝార్ఖండ్ యువతి**

అయితే అతడు జంతర్‌మంతర్ వద్దకు వెళ్లాడా? లేదా? అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఉగ్ర హ్యాండ్లర్‌లతో వారు చేసిన చాట్‌లను పరిశీలిస్తున్నామని ఐజీ గౌరవ్ శర్మ వివరించారు. హమీమ్‌కు సహకరించిన ఝార్ఖండ్ యువతి అర్పితా సర్కార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హనీట్రాప్ ద్వారా రాజకీయ నాయకులు, ప్రముఖుల నుంచి సమాచారం సేకరించి వాటిని హమీమ్‌కు పంపుతోందని పోలీసులు తెలిపారు. యువతి అర్పిత సర్కార్ హమీమ్‌కు ప్రియురాలని అధికారులు వెల్లడించారు. బంగాల్ మంత్రి ఉమేష్ రాయ్ కుమారుడిని హనీట్రాప్ ద్వారా కిడ్నాప్ చేసి, భారీగా డబ్బు వసూలు చేసేందుకు వీరిద్దరూ ప్లాన్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. చిన్నస్థాయి నేతలను పరిచయం చేసుకొని వారి ద్వారా ప్రముఖ నేతలపై నిఘా పెట్టడం, తమ వారిని రాజకీయ పార్టీల్లో కార్యకర్తలుగా నియమించడం వంటి పనులకు హమీమ్ ఆమెను వినియోగించుకునేవాడు.

**దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు**

పాకిస్థాన్‌కు చెందిన షెహజాద్ భట్టి గ్యాంగ్‌తో వీరికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. రానా, ఉజైర్, అబిద్ జట్, అనే పేర్లతో ఉన్న పాక్ హ్యాండ్లర్ల ద్వారా వీరికి ఆదేశాలు వచ్చినట్లు గుర్తించారు. ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా నిందితులిద్దరూ సమాచారాన్ని పంచుకునేవారని కనుగొన్నారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన ఈ ఇద్దరూ, తర్వాత పాకిస్థాన్ ఆపరేటర్ల వలలో పడి తీవ్రవాద భావజాలాన్ని అలవర్చుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరు ఎస్‌టీఎఫ్ కస్టడీలో ఉన్నారు. ఈ ఉగ్రవాద నెట్‌వర్క్‌కు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టేందుకు అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.
అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు ఈ ముఠా ప్రయత్నించినట్లు ఏటీఎస్ అధికారులు పేర్కొన్నారు. ఈ మాడ్యూల్ గుజరాత్‌కే పరిమితం కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించే ప్రయత్నం చేసినట్లు అనుమానాలు ఉన్నాయని స్పష్టం చేశారు. నిందితులను అహ్మద్, ఇబ్రహీం, ముదస్సిర్, జకారియా దురానీ, ముఫ్తీ ఫౌజాన్, మహమ్మద్ అమీన్ షేరా, మహమ్మద్ అబ్దుల్, బిలాల్ మహమ్మద్‌గా ఏటీఎస్ అధికారులు గుర్తించారు.



# ఆధార్ తరహాలో ‘భూధార్’

**ప్రతీ సర్వే నంబర్‌కు కేటాయిస్తామన్న పొంగులేటి**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధుల కొరత ఉండదని హామీ**

**హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)**

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. పేదల భూములను అక్రమంగా చేజిక్కించుకున్న వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై త్వరలోనే ఫాస్ట్ ట్రాక్ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలోని ధరణి వ్యవస్థ నుంచి ప్రస్తుత ‘భూ భారతి’ వరకు జరిగిన ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చలేదని, గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన జాబితాపై ప్రస్తుతం సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో విశిష్ట ‘భూధార్’ నంబర్‌ను కేటాయించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. అసైన్డ్ భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి త్వరలోనే స్పష్టమైన, సమగ్రమైన విధానాన్ని తీసుకువస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. అదే సమయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడబోదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైనప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా చెల్లింపులు జరుపుతామని ఆయన భరోసా ఇచ్చారు. భూముల విలువ సవరణ అనంతరం రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం 10 నుంచి 20 శాతం మేర పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# కేరళలో భారీ వర్షాలు

రహదారులు దెబ్బతిన్నాయి. అనేక ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక ఇండ్లు ధ్వంసం కాగా.. ఐదు వేల మంది ప్రజల్ని లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం వర్షాలు కాస్త తగ్గుముఖం పడుతున్నట్లు కనిపించినా.. ఇంకా పూర్తిస్థాయిలో పరిస్థితులు అదుపులోకి రాలేదు. మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేరళ సీఎం వీడీ సతీషన్ ప్రజలకు, అధికారులకు సూచించారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే, అత్యవసర మెడిసిన్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. పర్వత ప్రాంతాల్లో నివసించేవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు పూర్తి అప్రమత్తతతో ఉండాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో తాజా వర్షాల కారణంగా 27 ఇండ్లు పూర్తిగా దెబ్బతినగా, 196 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాల నుంచి 5792 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారి కోసం 209 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల తొలగింపు, వ్యర్థాలు, మురికి నీరు తొలగిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాల్ని కూడా అధికారులు చేపట్టారు. పాడైన రోడ్లను కూడా మరమ్మతులు చేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి ఏపీ అనిల్ కుమార్ వెల్లడించారు. కేరళ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (కేఎస్‌డీఎంఏ) సిబ్బందితోపాటు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. కేరళలోని 12 జిల్లాలకు ఐఎండీ ఆదివారం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అంటే, ఈ జిల్లాల్లో కనీసం 115 మిల్లీమీటర్ల నుంచి 204 మిల్లీమీటర్ల వరకు వర్షం కురిసే ఛాన్స్ ఉంది. వర్షాలు, వరదల వల్ల సంభవించే అంటువ్యాధుల్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి మురళీధరన్ అన్నారు.



## 3 ట్రిలియన్
# ఆర్థిక వ్యవస్థే లక్ష్యం..

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలను విదేశీ ప్రతినిధులు, ఎన్‌ఆర్‌ఐలకు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లు, రాబోయే ఐదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ ప్లాన్‌ను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు తోడుగా ఫోర్త్ సిటీగా ముచ్చర్ల ప్రాంతంలో కాలుష్య రహిత నెట్-జీరో ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

**యంగ్ ఇండియాతో విద్యా రంగంలో విప్లవం..**

పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని నెలకొల్పామని, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. టాటా గ్రూప్ భాగస్వామ్యంతో రూ.2,100 కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను హైటెక్ డిజిటల్ శిక్షణా కేంద్రాలుగా మారుస్తున్నట్లుగా ఆయన వివరించారు. ఇప్పటికే మోడల్‌గా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించామన్నారు.

**ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం.. మూసీకి పూర్వవైభవం ..**

హైదరాబాద్ మహానగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు చెక్ పెట్టేందుకు హైడ్రావ్యవస్థను తీసుకొచ్చామని, ప్రకృతి వనరులను కాపాడేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. లండన్ థేమ్స్ నది తరహాలో మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు ద్వారా మూసీ నదిని శుద్ధి చేసి, పర్యాటక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టామని ఆయన వెల్లడించారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు.

**రాష్ట్ర అభివృద్ధిలో ఎన్‌ఆర్‌ఐలు భాగస్వాములు కావాలి..**

రీజినల్ రింగ్ రోడ్డు వేగవంతం చేయడం, మెట్రో రైలు రెండో దశ విస్తరణతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా రాబట్టడం వల్ల తెలంగాణ తలసరి ఆదాయం రూ. 4.18 లక్షలకు చేరిందని భట్టి విక్రమార్క వివరించారు. అమెరికాలోని తెలుగు ఎన్‌ఆర్‌ఐలు, పారిశ్రామికవేత్తలు స్వరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.



# ఏపీలో ఇంటింటికీ టీడీపీ

ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ – 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి–సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఏడు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,61,197 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం విరామం తీసుకోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడో రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను గణాంకాలతో సహా తెలియజేశారు.
ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.
మరోవైపు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఆదివారం కూడా విశేష ఉత్సాహంతో పాల్గొనడం, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని లోకేశ్ అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరును వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.



## హైదరాబాద్‌లో పలు చోట్ల
# భారీ వర్షం

**హైదరాబాద్, ఆగస్టు 2 (సింగిడి)**

నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, బోరబండ, యూసుఫ్‌గూడ, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, దోమలగూడ, కవాడిగూడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అయ్యింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరికొన్ని ప్రాంతాల్లో రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, మాన్‌సూన్ టీమ్స్ రంగంలోకి దిగాయి. రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాయి.

## కర్ణాటక-తమిళనాడు మధ్య
# మరోసారి జలవివాదం

ఇదే సమయంలో కావేరి జలాల నిర్వహణ అథారిటీ రోజుకు 3,500 క్యూసెక్కుల చొప్పున 15 రోజుల పాటు నీటిని విడుదల చేయాలని కర్ణాటకను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆదివారం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రానికి తాగునీరు, ఇతర అవసరాల కోసం సుమారు 40 టీఎంసీల నీరు అవసరమని శివకుమార్ తెలిపారు. అయితే దేశ చట్టాలను గౌరవిస్తూ, తమిళనాడుపై ఉన్న చట్టబద్ధ బాధ్యతలను కూడా కర్ణాటక పాటిస్తుందని స్పష్టం చేశారు.

**ఆగస్టు 13 బంద్‌కు పిలుపు**

ఆగస్టు 13న ప్రతిపాదించిన బంద్‌ను రైతులు, ప్రతిపక్షాలు, కన్నడ సంఘాలు విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బంద్ వల్ల ప్రజలకు, వ్యాపారాలకు, విద్యాసంస్థలకు ఇబ్బందులు తప్ప రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగం ఉండదని అన్నారు. కావేరి జలాల వివాదాన్ని రాజకీయాలకు అతీతంగా చర్చల ద్వారా పరిష్కరించాలన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది.

ప్రభాతవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
03-8-2026



# ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా సర్ కార్యక్రమం

- ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి
- శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు



**పటాన్చెరు, ఆగస్టు 02 (సింగిడి):** ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా సర్ కార్యక్రమం చేపట్టుతుందని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని జేపీ కాలనీలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (అసెంబ్లీ ప్రవాస్) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు–చేర్పులపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి ఓటు అత్యంత బలమైన ఆయుధమని, దేశ భవిష్యత్తును మరియు సముచిత నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటు కీలకపాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీయువకులు ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో విధిగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా సవరణలు, తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దుకోవడానికి ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు జేపీ కాలనీలోని ప్రసిద్ధ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆంజనేయ స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణ మహోత్సవం



**వికారాబాద్, ఆగస్టు 2 (సింగిడి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వైభవలక్ష్మి ఆలయంలో గీతా వాహిని ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భగవద్గీత పారాయణ మహోత్సవం ఆదివారం తొమ్మిదవ రోజుతో ఘనంగా ముగిసింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో నిర్వహించిన ఈ పారాయణ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాయి. గీతా వాహిని సంస్థ గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరంగా భగవద్గీత ప్రచారం నిర్వహిస్తూ, భగవద్గీతలోని జీవన విలువలు, ధర్మబోధనలు, ఆధ్యాత్మిక సందేశాలను సమాజానికి చేరవేస్తూ విశేష సేవలు అందిస్తోంది. ఈ ముగింపు కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఫసల్వాడి జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ, భగవద్గీత మానవ జీవితానికి మార్గదర్శిని అని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన గీతా సందేశం నేటి సమాజానికీ ఎంతో అవసరమని తెలిపారు. మహేశ్వర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ, మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొంటూ, వారి జీవన విధానం, దైవారాధనలో పాటించాల్సిన నియమాలు, పూజా విధానాలు, వివిధ వ్రతాలను శాస్త్రోక్తంగా ఎలా ఆచరించాలి, సనాతన ధర్మ సంప్రదాయాలను ఎలా పరిరక్షించాలి అనే అంశాలను సులభంగా వివరించారు. భక్తి, సేవ, ధర్మం, సత్సంకల్పం, నిత్య పారాయణం ద్వారా కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యం, ఆధ్యాత్మిక వికాసం కలుగుతాయని ఆయన తెలిపారు. ఆయన ప్రసంగం భక్తులను విశేషంగా ఆకట్టుకుని ఆధ్యాత్మిక చింతనలో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు, కాలనీవాసులు, వికారాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా గీతా పారాయణం, మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గీతావాహిని అధ్యక్షురాలు శ్రీదేవి , ప్రధాన కార్యదర్శి జై శ్రీ కమిటీ సభ్యులు మాధురి విజయలక్ష్మి ఝాన్సీ రాణి, నీరజ, సంజీవరాణి, కరుణ, సునీత, సరిత, లక్ష్మి, సరళ,వరలక్ష్మి, నాగరాణి, సరిత, అనిత, స్వాతి, ఆలయ నిర్వహకురాలు స్వరూప రమేష్, ఆలయ అర్చకులు విక్రమ్, మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, డాక్టర్ దీప భక్తవత్సలం, మాజీ జిల్లా అధ్యక్షులు సదానంద రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ గౌడ్, అమరేందర్ రెడ్డి, నర్సింలు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నం

- నీలం మధు ముదిరాజ్
- మహేశ్వరంలో ఘనంగా బోనాల పండుగ పాల్గొన్న నీలం



**పటాన్చెరు, ఆగస్టు 02 (సింగిడి):** తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.. ఆదివారం ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా ఆయన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానికులు మహేందర్, ఈశ్వర్, మల్లేష్, హరికృష్ణ, ఎట్టయ్యా, జంగయ్య, యాదయ్య, కుమార్, పరమేశ్, నరేష్, శ్రీను, కావలి జంగయ్య, మహేష్, శివరామకృష్ణ, జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఆగస్టు 02 (సింగిడి):** పటాన్చెరు మండలం భానురు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ధనమైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో అమ్మ వారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ బోనాల ఉత్సవ కమిటీ ఎన్నిక

**ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక**



**జవహర్ నగర్, ఆగస్టు 2 (సింగిడి):** ఉత్సవాలు ఐక్యతకు చిహ్నాలని శాంతి సౌభ్రాతృత్వానికి వేదికలని అంబేద్కర్ నగర్ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాజ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ అంబేద్కర్ నగర్లో బోనాల పండుగ ఉత్సవాలకు ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బోనాల పండుగ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షులుగా రాజకుమార్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రాంతం చల్లగా ఉండాలని అమ్మవార్ల దయ జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు ఈ ఉత్సవాలను ఈ ఏడు ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులందరి ఆమోదంతో నిర్ణయించామని తెలిపారు. ఈ బోనాల ఉత్సవ కమిటీకి ఉపాధ్యక్షులుగా ఎర్ర రాము, పొలాస అశోక్, కర్ణాకర్, సునీల్, స్వామి యాదవ్, నరేందర్, గూడెల్లి సురేష్, వెంకటేష్, పలాస కిరణ్ కుమార్, చేపూరి యాకయ్య, పొలాస సాయికుమార్, జడల బాలకృష్ణ, భాస్కరాచారి, యాకేష్, దుర్గేష్, బూరుగు కృష్ణ యాదవ్, నరేష్ యాదవ్, సోమరాజు బైరపాక, మహేందర్, వేణు, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా శాంతి కోటేష్ గౌడ్, మారగాని వెంకటేష్ గౌడ్, బల్లి శ్రీను, ఆర్కే బాబు, శివాజీ, కుతాడి సాయికుమార్, విజయకుమార్, సిద్ధులు యాదవ్, సలహాదారులుగా రాజయ్య, ముక్క నరసింహులు, మంద ఆనంద్, మేడ స్వామి, పెద్దాపురం వెంకట్ నర్సు, కాగితా రాజు, జనార్ధన్ తదితరులు ఎన్నికయ్యారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

- లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు



**ఆమనగల్లు, ఆగస్టు 02 (సింగిడి):** తలకొండపల్లి మండలం రామకృష్ణపురంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ (డిస్ట్రిక్ట్ 320ఏ ) ఆధ్వర్యంలో జి. అంజి రెడ్డి స్మారకార్థం ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని లింగారావుపల్లి సర్పంచ్ లయన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, గట్ల కేశవ రెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ మిట్టపల్లి సునంద అంజయ్య, లయన్ జూలూరి రమేష్ , లయన్ బండెల రామచంద్ర రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రక్తదానం అత్యున్నత మానవ సేవ అని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అవసరమైన వారికి ప్రాణదాతగా నిలవాలని పిలుపునిచ్చారు. దివంగత జి. అంజి రెడ్డి గారు జీవితకాలంలో ఎన్నోసార్లు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని, వారి సేవా స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ సభ్యులు మాట్లాడుతూ, "రక్తదానం -- మహాదానం... ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు జీవదానం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పారు. ప్రతి ఆరోగ్యవంతుడు ఏడాదికి కనీసం రెండు సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజ సేవలో భాగస్వామి కావాలని కోరారు. శిబిరంలో యువత, స్వచ్ఛంద రక్తదాతలు విశేషంగా స్పందించి 40 మంది రక్తదానం చేశారు. కార్యక్రమానికి క్యాంప్ చైర్మన్ లయన్ పి. అంజి రెడ్డి నాయకత్వం వహించగా, లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కోటి రెడ్డి యువత, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి వ్యక్తి ఒక ప్రాణాన్ని మాత్రమే కాదు... ఒక కుటుంబానికి కొత్త ఆశను అందిస్తాడు" అని పి ఆర్ ఓ పాషా తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు పనులు ప్రారంభం



**వికారాబాద్, ఆగస్టు 2 (సింగిడి):** గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు సింగితం మన్మోహన్ గౌడ్. ఈ నేపథ్యంలో టేకులపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన సుద్దోడ్కతాండలో ఇచ్చిన హామీ మేరకు ఫార్మేషన్ రోడ్డు పనులను సొంత నిధులతో టేకులపల్లి గ్రామము నుండి సుద్దోడ్కా తాండకు వెళ్లే దారి లో అర కిలోమీటర్ రోడ్డు పనులను ఆదివారం నాయకులు సింగితం మన్మోహన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి సుద్దోడ్కాతాండా ప్రజలు, రైతులు, విద్యార్థులు అనేక వ్యయ ప్రయాసలకు గురవుతూ టేకులపల్లి గ్రామానికి ప్రతినిత్యం వస్తుండేవారు. కొన్ని సందర్భాల్లో అనారోగ్యానికి గురైన వ్యక్తి మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయని ,ఈలాంటి సంఘటనలు తమ దృష్టికి రాగా చలించిన ఆయన ఎట్టి పరిస్థితుల్లో తాండ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు రోడ్డు సౌకర్యము కల్పిస్తానని తాండవాసులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్నారు. రోడ్డు వేసేందుకు దళిత పట్టదారులకు, ప్రత్యామ్నాయంగా దళిత రైతులకు రాజు, చంద్రయ్య, నాగేష్, డప్పు మల్లేష్‌లకు మిగతావారికి భూమి ఇప్పిస్తామని తెలంగాణ రాష్ట్ర శాసనసభా పతి,గడ్డం ప్రసాద్ కుమార్ తో ప్రత్యేకంగా దళిత రైతులతో మాట్లాడించి వారికి ప్రత్యామ్నాయంగా భూమి ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో, మోమిన్ పేట తాహసిల్దార్ మునీరుద్దీన్ తో స్పీకర్ మాట్లాడగా భూమి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని తాహసిల్దార్ అన్నారు. దీంతో దళిత రైతులు సంతోషించి పట్టా భూమి ని రోడ్డుకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో మన్మోహన్ గౌడ్ ముందుకు వచ్చి తాండావాసుల ప్రజల చిరకాల వాంఛ నెర వేర్చారు. దీని ద్వారా తండావాస ప్రజలు టేకులపల్లి గ్రామానికి రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా మార్గం సుగమన మైయింది. తాండ ప్రజలు, విద్యార్థులు మహిళలు పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఓటమిని అంగీకరించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తూచ తప్పకుండా నెరవేర్చడం పై పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నే వెంకటేశం యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నరేందర్ గౌడ్, పాండు, ఫయాజ్, సద్దాం, ఫిరోజ్, సీనియర్ నాయకులు కొండాపురం మహబూబ్అలి,ఎగ్బాల్ జలీల్ ,ఆర్ శ్రీనివాస్, బి అశోక్, టి ప్రభోప్, బాబు నాయక్, దీప్లా నాయక్, ప్రశాంత్, బబ్లు, రామావత్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ హైస్కూల్ క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం



**అల్వాల్, ఆగస్టు 2 (సింగిడి):** అల్వాల్ సర్కిల్ నారాయణ హైస్కూల్, వెస్ట్ మారేడ్పల్లిలో శనివారం క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల తరపున వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించేందుకు ఎన్నికైన విద్యార్థి నాయకులను ఈ కార్యక్రమంలో నియమించారు. నూతనంగా ఎన్నికైన క్యాబినెట్ సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రముఖుల సమక్షంలో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతన క్యాబినెట్ సభ్యులను అభినందించి, క్రమశిక్షణ, అంకితభావం నాయకత్వ లక్షణాలతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులలో నాయకత్వ నైపుణ్యాలు, బృంద సహకారం బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ప్రధాన ఉపాధ్యాయు లు పేర్కొన్నారు.

# ఇంటి నుండి బయటకు వెళ్లిన దివ్యాంగుడు అదృశ్యం



**జవహర్ నగర్, ఆగస్టు 2 (సింగిడి):** ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ దివ్యాంగుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్ననాటి నుండి మానసిక వైకల్యంతో బాధపడుతున్న అఖిల్ (24) జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ నగర్ వాటర్ ట్యాంకు వద్ద తన తల్లిదండ్రులతో నివసిస్తున్నాడు. కాగా తన నివాసం నుండి గత ఆదివారం ఉదయం 11 గంటలకు బయటికి వెళ్లాడని ఇంతవరకు అతని ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ మేరకు అఖిల్ గురించి బంధువుల వద్ద వెతికినా స్నేహితుల ఇళ్లలో వెతికినా ఎంతకీ సమాచారం లభించకపోవడంతో అఖిల్ తండ్రి రామాచారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దివ్యాంగుడైన అఖిల్ కు సరిగ్గా మాటలు రావని కనీసం తన అడ్రస్ గానీ తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ గాని ఎవరికి చెప్పలేడని ఈ యువకుడి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే సమీపంలోనే పోలీస్ స్టేషన్లకు తెలియజేయాలని లేదా 9866784848 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరానగర్ నల్ల పోచమ్మ ఆలయ నూతన కమిటీ ఏర్పాటు



**నాచారం, ఆగస్టు 2 (సింగిడి):** హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు బొల్లం చెంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పెంటం రమేష్ కుమార్, ట్రెజరర్ బి బాలయ్య, ఉపాధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, కే అశోక్, ఆర్ శ్రీశైలం, పి సురేందర్ స్వామి, ఆర్ . శ్రీధర్, కే నిఖిల్ సాయి, జాయింట్ సెక్రెటరీలు ఉమామహేశ్వర చారి, శేఖర్ గుప్తా, రమేష్, అంజయ్య, విజయ్ కుమార్, సాయికుమార్, ఇంద్రసేనారెడ్డి, యాదగిరి ఆర్గనైజర్స్ కాళిదాస్, శ్యాం కుమార్, శ్రీను నాయక్, బాల సిద్దులు, రవికుమార్, రాములు, రవి మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రభాకర్, బాలమల్లు, వెంకటేష్, సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్, రాంప్రసాద్, కృష్ణ, శ్రీనివాస్, ప్రభాకర్, రవి, సుధాకర్, శ్రీనివాస్ జన, శివ, రమేష్, రవి చారి, గోపాల్, మహేష్, ఉప్పలయ్య ఏర్పడిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నాచారం బీజేపీ నాయకులు పోతాగాని గోపాల్ గౌడ్, మోర నరసింహారెడ్డి, మంజుల వాణి, జి కృష్ణారెడ్డి, మహేష్ యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ అనివార్యం

- డీఎస్పీ అంజయ్య



**వికారాబాద్, ఆగస్టు 2(సింగిడి):** పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాల పాటు క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ ఇర్షద్ ఆలీ కి ఆదివారం పదవి విరమణ విడుకోలు సమావేశం డి.ఎస్.పి. అంజయ్య ఆధ్వర్యంలో నవాబు పేట పి ఎస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డీ ఎస్పీ తో పాటు సి.ఐ. వెంకట్, ఎస్.ఐ. గిరి ఆధ్వర్యంలో పదవి విరమణ పొందుతున్న ఇర్షద్ ఆలీ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ శాఖకు అందించిన సేవలు ప్రశంసనీయమని, వారి కర్తవ్యనిర్వహణ కొత్త తరానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. సి.ఐ, ఎస్.ఐ, సహితం ఆయన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతర జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ కు బహుమతిని అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటరు ఫారాలు త్వరగా అందజేయండి

**ఎస్ఐఆర్ గడువు సమీపంలో ఉంది**

**ఓటర్లకు కాంగ్రెస్ నాయకుల పిలుపు**



**అల్వాల్, ఆగస్టు 2 (సింగిడి):** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమము గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఎన్యూమినేషన్ పారాలు త్వరగా బిఎల్వలకు అందజేయాలని భూదేవి నగర్ డివిజన్ అధ్యక్షుడు మల్లెల శివ సీనియర్ నాయకుడు నిమ్మ అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక ఓటర్ నమోదు (సర్) ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ లకు అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు. నిర్ణీత గడువు లోపు అట్టి పనులను సమర్థంగా పూర్తి చేయాలని కోరారు. భూదేవి నగర్ పార్కు వద్ద జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూదేవి నగర్ డివిజన్ అధ్యక్షుడు మల్లెల శివ, సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, రాజేందర్, లక్ష్మణరావు, భాస్కర్ ,సుదర్శన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మల్లేష్, జ్యోతి పాల్గొన్నారు.

# Editorial

# ఎడిటోరియల్




## ఆకస్మిక వెనకడుగు వెనుక ఉన్న

# వ్యూహాత్మక రహస్యం!?

అడవిలో రాత్రి నిశ్శబ్దం... గాలి కదలిక కూడా ఆగిపోయినట్లు అనిపించే క్షణం. పులి రెండు మూడు అడుగులు వెనక్కి వేస్తుంది. చూసేవారికి అది భయపడి వెనుదిరిగినట్లు కనిపించవచ్చు. కానీ ప్రకృతి పరిశీలనల్లో అది ఓటమి కాదు. గరిష్ట శక్తిని కూడబెట్టుకుని, గాలి దిశను లెక్కించి, ఎర కదలికను అంచనా వేసి, సరైన క్షణం కోసం వేచి ఉండే వ్యూహాత్మక సన్నాహంగా వివరించబడింది. వన్యప్రాణి పరిశోధనల ప్రకారం పులి ప్రతి వేట ప్రయత్నంలో విజయవంతం కావడం తప్పనిసరి కాదు; అందుకే ప్రతి దాడికి ముందు పరిశీలన, ఓపిక, సమయస్ఫూర్తి కీలక పాత్ర పోషిస్తాయి. చరిత్రను పరిశీలించినా అనేక కీలక నిర్ణయాలు హఠాత్తుగా కాకుండా దీర్ఘకాలిక చర్చలు, సమీక్షలు, వ్యూహాత్మక విరామాల అనంతరమే అమలులోకి వచ్చిన ఉదాహరణలు కనిపిస్తాయి. అందువల్ల ప్రతి మౌనాన్ని బలహీనతగా, ప్రతి వెనకడుగును ఓటమిగా అర్థం చేసుకోవడం సముచితం కాదు.

ప్రపంచ ప్రకృతి పరిరక్షణ నిధి, అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం, గ్లోబల్ టైగర్ ఫోరం, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ తదితర సంస్థల నివేదికలు, పరిశోధనలు, పరిరక్షణ సాహిత్యం పులి వేటలో ఓపిక, సమయస్ఫూర్తి, శక్తి నిర్వహణ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తున్నాయి. ఈ పరిశీలనను ఏ ఒక్క దేశం, ప్రభుత్వం లేదా సంస్థ తీసుకునే నిర్ణయాలకు నేరుగా అన్వయించడం సముచితం కాదు. అయితే ఒక విస్తృత రూపకంగా చూస్తే, బాధ్యతాయుతమైన నిర్ణయాలు సహనం, విశ్లేషణ, సమగ్ర సమాచార సేకరణ, సమయోచిత ఆలోచనలపై ఆధారపడతాయని అర్థమవుతుంది. ప్రజాస్వామ్యంలోనూ, పరిపాలనలోనూ, అంతర్జాతీయ వ్యవహారాల్లోనూ తొందరపాటు తీర్పుల కంటే వాస్తవ నిర్ధారణ, శాస్త్రీయ దృక్పథం, చారిత్రక సందర్భం, బహుముఖ విశ్లేషణకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. ఇలాంటి దృక్పథం ఆధారాలతో కూడిన ప్రజా చర్చలను ప్రోత్సహించి, ప్రజాస్వామ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి.

### మారుతున్న వ్యూహాల భాష

21వ శతాబ్దం మూడవ దశాబ్దంలో ప్రపంచ భద్రతా, ఆర్థిక, సాంకేతిక సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సంప్రదాయ సైనిక ఘర్షణలతో పాటు సైబర్ దాడులు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ సమాచార యుద్ధం, ఆర్థిక ఆంక్షలు, సరఫరా గొలుసుల అంతరాయం, ఇంధన భద్రత, వాతావరణ మార్పు వంటి అంశాలు ప్రభుత్వాల విధాన నిర్ణయాలను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక విడుదల చేసిన ప్రపంచ ప్రమాదాల నివేదికలో భౌగోళిక–ఆర్థిక ఉద్రిక్తతలు, వాతావరణ ప్రమాదాలు, తప్పుడు సమాచార వ్యాప్తి, సాంకేతిక పరిణామాలు వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా ప్రస్తావించబడ్డాయి. అదే సమయంలో ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని విధాన నిర్ణయాలు లేదా అంతర్జాతీయ పరిణామాలు ఇతర ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలు, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సరఫరా, ఆహార భద్రతపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. అందువల్ల చర్చలు, దౌత్య ప్రయత్నాలు, తాత్కాలిక విధాన మార్పులు లేదా వ్యూహాత్మక విరామాలను ఒకే కోణంలో అర్థం చేసుకోవడం కంటే, వాటి వెనుక ఉన్న భద్రతా, ఆర్థిక, చట్టపరమైన, మానవతా అంశాలను సమగ్రంగా పరిశీలించడం అవసరం. బాధ్యతాయుతమైన జర్నలిజం లక్ష్యం సంచలనం సృష్టించడం కాదు; వాస్తవాలను, వాటి నేపథ్యాన్ని, సాధ్యమైన ప్రభావాలను సమతుల్యంగా ప్రజలకు అందించడం.

### సమాచార యుగంలో నిజమైన శక్తి

డిజిటల్ యుగంలో సమాచారం క్షణాల్లో ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తోంది. అదే సమయంలో అసంపూర్ణ సమాచారం, సందర్భం లేని వ్యాఖ్యలు, నిర్ధారణ లేని ప్రచారం కూడా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే శక్తిని సంపాదించాయి. ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన సమాచార సమగ్రత సూత్రాలు సమాచార నాణ్యత, పారదర్శకత, సామాజిక విశ్వాసం, పరిశోధన, బాధ్యతాయుతమైన డిజిటల్ వ్యవస్థల నిర్మాణానికి సంబంధించిన ప్రధాన సూత్రాలను ప్రతిపాదించాయి. అలాగే యునెస్కో డిజిటల్ వేదికల పాలనా మార్గదర్శకాలు వాస్తవ నిర్ధారణ, పారదర్శకత, మానవ హక్కుల ఆధారిత విధానాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి నిర్ణయాన్ని ప్రశ్నించే హక్కు ఎంత ముఖ్యమో, ఆ నిర్ణయానికి సంబంధించిన పూర్తి నేపథ్యం, చట్టపరమైన కోణాలు, విభిన్న అభిప్రాయాలు, విశ్వసనీయ ఆధారాలను ప్రజలకు అందించడం కూడా అంతే ముఖ్యమైన మీడియా బాధ్యత. భావోద్వేగాలకు బదులుగా వాస్తవాలు, వైరల్ ప్రచారాలకు బదులుగా పరిశోధన, పక్షపాతానికి బదులుగా సమతుల్యతను ఎంచుకోవడం ప్రజల విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థల్లో వాస్తవ నిర్ధారణ, బాధ్యతాయుతమైన సమాచార ప్రసారం, సమాచారంపై విమర్శనాత్మక అవగాహన ప్రజా చర్చలను మరింత బలోపేతం చేస్తాయని అనేక అంతర్జాతీయ సంస్థలు సూచిస్తున్నాయి.

### నిర్ణయం మనదే

ప్రకృతి శబ్దం చేయదు; కానీ స్పష్టమైన సంకేతాలు ఇస్తుంది. ఆ సంకేతాలను అర్థం చేసుకుని శాస్త్రీయ అవగాహనతో స్పందించిన సమాజాలు దీర్ఘకాలంలో స్థిరత్వాన్ని సాధించిన ఉదాహరణలు చరిత్రలో కనిపిస్తాయి. పులి మనకు నేర్పేది ఘర్షణ కాదు; శక్తిని వివేకంతో వినియోగించడం, సరైన సమయాన్ని గుర్తించడం, పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి అవసరమైనప్పుడు మాత్రమే చర్య తీసుకోవడం. ఈ సూత్రాలు వ్యక్తిగత జీవితం, పరిపాలన, ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ సంబంధాలు, విధాన రూపకల్పన వంటి అనేక రంగాల్లో ఆలోచించదగినవే. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ మానవతా చట్టాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు కూడా సంభాషణ, శాంతి, సహకారం, మానవ భద్రత, స్థిరమైన అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాయి. అందువల్ల ప్రతి వెనకడుగును బలహీనతగా లేదా ప్రతి ముందడుగును విజయానికి హామీగా నిర్ధారించడం సముచితం కాదు. పులి వేసే వ్యూహాత్మక వెనకడుగు భయానికి ప్రతీక కాదు; బాధ్యతతో కూడిన దూరదృష్టికి ఒక రూపకంగా చూడవచ్చు. అదే విధంగా విధానాలు, నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాలను కూడా భావోద్వేగాల కంటే వాస్తవాల వెలుగులో విశ్లేషించడం ప్రజాస్వామ్య సమాజానికి మరింత ప్రయోజనకరం. వేగంగా మారుతున్న ప్రపంచంలో భావోద్వేగాల కంటే వాస్తవాలు, ఊహాగానాల కంటే పరిశోధన, తొందరపాటు తీర్పుల కంటే సమగ్ర విశ్లేషణ ఆధారంగా తీసుకునే బాధ్యతాయుతమైన నిర్ణయాలు దీర్ఘకాలిక స్థిరత్వానికి మరింత అనుకూలంగా ఉండవచ్చని చరిత్ర, శాస్త్రీయ అధ్యయనాలు, అంతర్జాతీయ అనుభవాలు కూడా ఇదే విషయాన్ని సూచిస్తున్నాయి.

ఉక్కల్కర్ రాజేందర్
నాథ్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170



## సంగీత సాధనలో సిద్ధి పొందిన

# తాపసి పినాక పాణి

## గురువులకే గురువు శ్రీపాద పినాక పాణి

కర్ణాటక సంగీతం అనగానే మనకు వెంటనే స్ఫురణకు వచ్చే పేర్లు అన్నమయ్య, క్షేత్రయ్య, రామదాసు, త్యాగయ్య తదితరులు. శాస్త్రీయ కర్ణాటక సంగీతం నేటికీ సంప్రదాయ రీతిలో కొన సాగుతున్న దంటే ఇలాంటి కారణ జన్ములైన సంగీతజ్ఞులు తమ సర్వస్వాన్నీ సంగీతానికి ధారపోసిన ఫలితమే. అయితే నిరాడంబరంగా, నిశ్శబ్దంగా, నిర్విరామంగా సంగీతానికి తొంభయ్యేళ్ళకి పైగా కృషి చేసిన ఒక గొప్ప సంగీత విద్వాంసుని సేవల గురించి చాలామందికి తెలియక పోవచ్చు. శత వత్సర జీవన యానంలో సంగీతమే ప్రపంచంగా జీవించిన సంగీత తపస్వి ఆయన. వృత్తి రీత్యా వైద్యుడేయినా, సంగీతజ్ఞుడినని చెప్పుకోవడానికే ఇష్టపడిన అరుదైన వ్యక్తిత్వం ఆయనకే సొంతం. ఆయన కేవలం గాయకుడే కాదు, కేవలం వైణికుడే కాదు. సంగీత శాస్త్రాన్ని ఆసాంతం అవగాహన చేసుకున్న వాగ్గేయకారుడు కూడా. వందలాది వాగ్గేయకారుల కృతులకు స్వరరచన చేసి ఒక చోట పుస్తకంగా అచ్చు వేయడానికి తన జీవితకాలాన్ని వెచ్చించిన కళా పిపాసి, సిద్ధి పొందిన తాపసి ఆయన.



నూకల చిన సత్యనారాయణ, నేదునూరి కృష్ణమూర్తి, శ్రీరంగం గోపాలరత్నం, మల్లాది సూరిబాబు, నేతి శ్రీరామశర్మ, ఓలేటి వేంకటేశ్వర్లు, సినీ నేపథ్య గాయని ఎస్. జానకి, ఎందరో లబ్ధ ప్రతిష్టులైన గాయకులకు సంగీతం నేర్పి, గురువులకే గురువుని పేరు ప్రఖ్యాతులు గడించిన సంగీత కళా నిధి ఆయన. ఆయనే డాక్టర్ శ్రీపాద పినాక పాణి. ఈ శతాబ్దపు అద్భుత సంగీత విద్వాంసుడు, మధుర గాయకుడు, సంగీత కళానిధి, పద్మ భూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి. సంగీత కళాభివృద్ధికి విశిష్ట కృషిచేసి, భావి తరాలకు అందించాలన్న కుతూహలంతో అనేక సంగీత రచనలు చేసి, తన శిష్య, ప్రశిష్యులకు సంగీతంలోని మెళకువలు నేర్పించిన సంగీత శాస్త్ర విశారదుడు. నిరంతర పరిశ్రమతో, సంక్లిష్టమైన, విషయాలను సమన్వయించి నిశితంగా పరిశీలించి, విశ్లేషించి రాగ యుక్తంగా శిష్యులకు నేర్పేవారు.



ఒకవైపు రోగాలను, మరోవైపు రాగాలను సరిచేసిన సవ్యసాచి డాక్టర్ శ్రీపాద పినాక పాణి (ఆగష్టు 3, 1913 – మార్చి 11, 2013) వైద్య, సంగీత రంగాలలో నిష్ణాతులు. శాస్త్రీయ సంగీతం తెలుగునేలపై అంతంత మాత్రంగా ఆదరణ ఉన్నరోజులు. నాటక పద్యాలలోనో, హరికథలలోనో తప్ప శాస్త్రీయ సంగీతం అంతగా వినబడని ఆ రోజులలో, తమిళ నాట లాగే శాస్త్రీయ సంగీతం తెలుగునాట వర్ధిల్లాలని నిరంతరం తపన పడ్డారు. శాస్త్రీయ సంగీత వైభవాన్ని ఆకాంక్షించారు. ఆ దిశగా ఎందరో సంగీత శిఖామణులను తెలుగు వారికి అందచేశారు.

శ్రీపాద పినాక పాణి శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారంలో 1913, ఆగష్టు 3 వ తేదిన కామేశ్వరరావు, జోగమ్మ దంపతులకు జన్మించారు. రాజమండ్రికి చెందిన లక్ష్మణరావు గారి వద్ద తొలి సంగీత పాఠాలకు శ్రీకారం చుట్టారు. 1939వ సంవత్సరంలో విశాఖపట్నం ఆంధ్ర వైద్య కళాశాల నుండి ఎం.బి.బి.ఎస్. పట్టా తీసుకున్నారు. 1945వ సంవత్సరంలో జనరల్ మెడిసన్ ఎం.డి. పూర్తి చేసారు. తర్వాత రాజమండ్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా ప్రభుత్వ సర్వీసులో చేరారు. 1951 నుండి 1954 వరకు విశాఖలో వైద్య కళాశాలలో సివిల్ సర్జన్ గా పనిచేసారు. 1957లో కర్నూలు వైద్య కళాశాలకు బదిలీ అయి, అక్కడే కళాశాల ప్రిన్సిపాల్ గా, సూపరింటెండ్ గా పనిచేసి 1968 లో పదవీ విరమణ చేసారు. కర్నూలులో స్థిర పడ్డారు.

సంగీతం వింటూనే నొటేషన్స్ రాయగల నైపుణ్యం ఆయనకు దేవుడిచ్చిన వరం. పదవీ విరమణానంతరం, త్యాగరాజాది వాగ్గేయకారుల రచనలు, గీతాలు, స్వరజతులు, స్వరపల్లవులు, తాన పద వర్ణములు, కృతులు, జావళీలు మొదలైన సంగీత రచనలు ఏరి కూర్చి, పుస్తక రచనకు శ్రీకారం చుట్టారు. సంగీత సౌరభం పేరుతో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన నాలుగు సంపుటాలలో శ్రీపాద స్వర పరచిన అన్నమాచార్య కృతులు 108, త్యాగరాజాది వాగ్గేయ కారుల కృతులు 607, ముత్తు స్వామి దీక్షితుల కృతులు 173, పదములు 44, జావళీలు 40, తానవర్ణములు 56, తిల్లనాలు 10, మొత్తం 1088 సంగీత అంశాలు ఉన్నాయి. పాణినీయం, ప్రపత్తి, స్వరరామమ్, అభ్యాసమ్, నా సంగీత యాత్ర పుస్తకాలు ఆయన విరచితాలు.

సంగీతకళా శిఖామణి, సప్తగిరి సంగీత విద్వాన్ మణి, సంగీత కళానిధి, గానకళా సాగర, కళా ప్రపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ పురస్కారం, సంగీత నాటక అకాడమీ పురస్కారాలు అందుకొన్నారు. ఆయన సంగీతాన్ని కేంద్రనాటక అకాడమీ రికార్డ్ చేసి ఆర్కైవ్స్ లో పొందు పరచింది. 1977 లో సంగీత నాటక అకాడమీ అవార్డు, 1978 లో ఆంధ్ర విశ్వ విద్యాలయంచే కళాప్రపూర్ణ బిరుదు, 1984 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. 2011 లో సంగీత నాటక అకాడమీ ఠాగూర్ ఫెలో గౌరవాన్ని పొందారు. 2012, ఆగష్టు 3 న తన 99 వ జన్మదినాన తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే "జ్ఞాన విద్యా వారధి" బిరుదు పొందడం జరిగింది.

అనేకమంది వాగ్గేయకారులు రచించిన పాటలకు స్వరాలతో, అనుస్వర, గమక సహితంగా స్వరరచన చేసి పినాకపాణి సంగీత సౌరభంలో పొందు పరిచారు. సంగీత సౌరభం అనే పుస్తకంలో అన్నమయ్య కీర్తనలూ, క్షేత్రయ్య పదాలూ, జావళీలూ, వర్ణాలూ ఇలా దాదాపు రెండు వేలకు పైగా పాటలకు స్వర రచన అందించారు. స్వతహాగా వైద్యులు కావడం వలన రోగానికి కారణం వెతికినట్లే, సంగీతం ఎలా నేర్పాలి, ఎలా నేర్పితే సులభతరం అవుతుంది అనే విషయాలపై లోతుగా అధ్యయనం చేసి గ్రంథస్థం చేశారు. సంగీతాభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**

# నేలకొరిగిన ఉద్యమ కెరటం 'పెద్ది సుదర్శన్ రెడ్డి'

తెలంగాణ ప్రజలపై ఆంధ్ర పాలకుల దౌర్జన్యం,చిన్నచూపు,యాస,భాషలపై వస్తున్న వెక్కిరింపులతో పాటు తెలంగాణ సమాజానికి నీళ్లు, నిధులు,నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణతోనే తెలంగాణ ఆత్మగౌరవం సిద్ధిస్తుందనే దృఢ సంకల్పంతో,నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని ప్రసిద్ధ కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్యులు తన కవిత ద్వారా స్వర్ణాక్షరాలతో చాటిచెప్పిన సందర్భాన్ని అణుగుణంగా నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉవ్వెత్తున ఉద్యమం సాగినా విజయతీరాలకు చేరలేకపోయింది. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించునే ఏకైక లక్ష్యంగా గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కేసిఆర్ నేతృత్వంలో 2001ఏప్రిల్ 27న హైదరాబాదులోని జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్)గా పార్టీ ఆవిర్భవించింది. ప్రత్యేక తెలంగాణ కోసం కేసిఆర్ వ్యూహరచన,సిద్ధాంతాలకు ఆకర్షితులైన పెద్ది ప్రత్యేక రాష్ట్ర అవతరణతోనే సబ్బండ వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని విశ్వసించి, కేసీఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ జెండాను ఎత్తుకున్నారు.

### ఉద్యమ శిఖరం 'పెద్ది' ప్రస్థానం...

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో నిస్వార్థంగా అహర్నిశలు శ్రమించిన పెద్ది సుదర్శన్ రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లిలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో రాజిరెడ్డి,అమృతమ్మ పుణ్య దంపతులకు 1974 ఆగష్టు 6న జన్మించారు.తన ప్రాథమిక విద్యను స్వగ్రామంలో అభ్యసించి, వరంగల్ లోని ప్రముఖ మహబూబియా పంజాథన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.తను పుట్టింది వ్యవసాయ కుటుంబంలోనైనా విద్యార్థి దశనుండే రాజకీయాలపై మక్కువతో 1992లో కాంగ్రెస్ అనుబంధ సంఘం(ఎన్ఎస్ యూఐ)తో పాటు యువజన కాంగ్రెస్ ద్వారా పిన్న వయస్సులోనే పూర్తి స్థాయిలో ప్రజాసేవ,రాజకీయంలోకి అడుగులు వేశారు.

### జెడ్పిటీసి నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎదిగి...

సుదర్శన్ రెడ్డి మొదటిగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల్లో యువజన నాయకుడిగా, ప్రియదర్శిని యూత్ క్లబ్ అధ్యక్షులుగా కొనసాగుతూ,జెడ్పిటీసి బరిలో ప్రత్యర్థి వేం నరేందర్ రెడ్డిపై విజయం సాధించారు.అనంతరం ప్రత్యేక తెలంగాణే ధ్యేయంగా కేసిఆర్ నేతృత్వంలో ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుని, స్వరాష్ట్ర సాధనే ఊపిరిగా భావించి, ఉమ్మడి వరంగల్లో జరిగిన అనేక ఉద్యమాలకు రథసారథిగా వ్యవహరించారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి గులాబీదళానికి నేతృత్వం వహించడమే కాకుండా 2009 ఎన్నికల్లో టీఆర్ఎస్ ఇబ్బందుల్లో ఉన్నప్పుడుజిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరించారు.

2006 నుండి 2014 వరకు జిల్లా పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యుడిగా పనిచేస్తూ కెసిఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా ఉద్యమ నేతగా అనతి కాలంలోనే రాష్ట్ర స్థాయిలో రాజకీయ గుర్తింపు పొందారు.చరిత్రలో నిలిచిపోయేలా వరంగల్లో నిర్వహించిన మహా గర్జన సభకు పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షత వహించారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్ జిల్లా కేంద్రంగా జరిగిన అన్ని సభలకు పెద్ది సుదర్శన్ రెడ్డి నే ప్రాతినిధ్యం వహించారు. ప్రతి రాజకీయ నాయకుడి ప్రయాణం ఒక పదవితో ప్రారంభం కాదు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవాలనే తపన, సమాజానికి సేవ చేయాలనే సంకల్పం, ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలనే కృషితో ఆ ప్రయాణం రూపుదిద్దుకుంటుంది. నర్సంపేట రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం కూడా అలాంటి ప్రజా ప్రస్థానమే.ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో అనేక మంది నాయకులు తమ ముద్ర వేశారు. ఆ వరుసలో



నర్సంపేట నియోజకవర్గ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకుని, గ్రామీణ సమస్యలను రాజకీయ చర్చల్లో ప్రధాన అంశంగా నిలబెట్టిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు వినిపిస్తుంది.ఆయన ఎదుగుదల ఒక్కసారిగా జరిగినది కాదు. గ్రామస్థాయిలో ప్రజలతో మమేకం కావడం, పార్టీ కార్యకర్తలతో కలిసి పనిచేయడం, స్థానిక సమస్యలపై స్పందించడం ద్వారా క్రమంగా రాజకీయంగా ఎదిగారు. ప్రజల మధ్య తిరుగుతూ వారి అవసరాలను అర్థం చేసుకోవడం ఆయన నాయకత్వానికి పునాదిగా నిలిచింది.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన కాలంలో, ఉద్యమ భావజాలానికి అనుగుణంగా పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు. గ్రామాల్లో నిర్వహించిన సమావేశాలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు, కార్యకర్తల సమన్వయం వంటి అంశాల్లో ఆయన పాత్రకు గుర్తింపు లభించింది.

ప్రజా నాయకుడికి ఎన్నికల్లో విజయం మాత్రమే ప్రమాణం కాదు. ప్రజల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావడం, సమస్యలు విని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, కార్యకర్తలతో నిరంతర సంబంధం కొనసాగించడం వంటి లక్షణాలు ఆయన రాజకీయ జీవితంలో ప్రధానంగా కనిపించాయి.రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉండటం సహజం. అయినప్పటికీ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించడం ఆయన ప్రత్యేకతగా చెప్పబడుతుంది. నర్సంపేటలో జరిగిన ఎన్నికలు ఆయనకు విజయాలను మాత్రమే కాదు, పరాజయాల ద్వారా మరింత ప్రజల మధ్యకు వెళ్లే అవకాశాన్ని కూడా ఇచ్చాయి.

### తొలిసారిగా శాసనసభకు పెద్ది

2018 లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీపై పోటీ చేసిన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిపై 16,949 ఓట్ల మెజార్టీతో సుదర్శన్ రెడ్డి గెలుపొందారు ఇది కేవలం ఒక ఎన్నికల విజయం మాత్రమే కాదు, ప్రజల మధ్య సంవత్సరాలుగా నిర్మించుకున్న విశ్వాసానికి లభించిన గుర్తింపు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించారు.ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన నియోజకవర్గ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యేందుకు ప్రయత్నించారు. ప్రజాదర్బార్లు, గ్రామ పర్యటనలు, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. తాగునీరు, గ్రామీణ రహదారులు, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అంశాలు ఆయన ప్రజా చర్చల్లో తరచుగా ప్రాధాన్యం పొందాయి.

### ఆపదలో పెద్ది...అహర్నిశలు కృషిచేసిన బిఆర్ఎస్ పెద్దలు

టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మెలిగిన సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో తీవ్రత గురై చికిత్స పొందుతున్న తరుణంలో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలు అండగా నిలుస్తూ, ఎలాగైనా పెద్దిని కాపాడుకోవాలనే లక్ష్యంగా మెరుగైన వైద్య సేవలను అందిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పేరుమోసిన వైద్యులచే వైద్యం అందేవిధంగా అహర్నిశలు కృషి చేయడం ఆయన అభిమానులు,పార్టీ నాయకులకు కొంత భరోసను ఇస్తుంది. పెద్ది సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని బిఆర్ఎస్ పార్టీ నేతలతో పాటు అధికార అయిన కాంగ్రెస్ ముఖ్యులు సైతం భావించి, గ్రీన్ ఛానల్ ద్వారా వరంగల్ నుండి హైదరాబాద్ యశోద ఆస్పత్రికి తరలించడమే కాకుండా చికిత్స పొందుతున్న పెద్దిని కాంగ్రెస్ పార్టీ నేతలు,మంత్రులు సీతక్క, పొంగులేటి,ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేలు కడియం,కేఆర్ నాగరాజు,నాయిని రాజేందర్,దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డిలతో పాటు వివిధ పార్టీల నేతలు,ప్రజా సంఘాల ప్రముఖులు ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లతో సంప్రదించి,తిరిగి ప్రజాక్షేత్రంలో రావాలని ఆకాంక్షించడం పెద్ది రాజకీయ చతురతకు గౌరవాన్ని చేకూర్చడమే.

### అంతిమయాత్రకు హాజరైన అశేష జనవాహిని

హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో తుది శ్వాస విడిచిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది మృతదేహాన్ని హనుమకొండలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం తన ప్రాతినిధ్య నియోజకవర్గం అయిన నర్సంపేట మీదుగా స్వగ్రామం నల్లబెల్లికి అంతిమ యాత్రను కొనసాగించడంతో పార్టీలకు అతీతంగా సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాది సంఖ్యలో హాజరై,కన్నీటి నివాళుల మధ్య తన స్వగృహానికి ఆయన పార్థివదేహం చేరుకుంది. స్వరాష్ట్ర సాధనలో ఆయన కృషి, తన పోరాట పటిమను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు పూర్తి చేశారు.

–ఈదునూరి మహేష్
సీనియర్ జర్నలిస్ట్
సెల్: 9949134467



## అంబాల రజనీకాంత్‌ను సన్మానించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్



**జమ్మికుంట, ఆగస్టు 2 (సింగిడి) :** జమ్మికుంట అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ ను ఘనంగా సన్మానించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. శనివారం జరిగిన ఎన్నికల్లో గతంలో అధ్యక్షుడిగా పని చేసిన అంబాల రజనీకాంత్ ను సహచర ఉద్యోగులు మరొకసారి అవకాశం కల్పిస్తూ ఏకగ్రీవంగా ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నిస్వార్థంగా సేవ చేస్తూ సహ ఉద్యోగులకు అండగా నిలబడుతున్న రజనీకాంత్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పరిష్కారం చూపుతూ వారికి అండగా ఉంటూ వారి సంక్షేమమే లక్ష్యంగా తన సేవలను అందిస్తూ ఉద్యోగుల అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా పింగళి రమేష్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఒక మంచి వ్యక్తి అంబాల రజనీకాంత్ అని కొనియాడారు. ఒకవైపు సమాజ సేవ చేస్తూనే మరొకవైపు తను నిర్వహిస్తున్న ఉద్యోగ బాధ్యతలను విస్మరించకుండా అందరికీ అందుబాటులో ఉండే రజనీకాంత్ మరొకసారి అగ్రికల్చర్ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం నాయకుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో రజనీకాంత్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో తెలుగు వైభవం...



- ఆట మహాసభల్లో పాడి ఉదయ్ నందన్ రెడ్డికి ఘన సన్మానం

**జమ్మికుంట, ఆగస్టు 2 (సింగిడి) :** ఆట మహాసభల్లో భాగంగా యాప్ టీవీ వ్యవస్థాపకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని మేరీ ల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ నగరం వేదికగా జరుగుతున్న 19 వ అమెరికా తెలుగు సంఘం ఆట మహాసభలు ఘనంగా నిర్వహించారు. 2026 తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు సేవా కార్యక్రమాలు వ్యాపార విజయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. ప్రపంచం నలుమూలల నుంచి వేలాది మంది తెలుగు ప్రజలు ఈ మహాసభలకు హాజరై తెలుగు భాష సాహిత్యం కలలు వ్యాపారం సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ మహాసభల్లో భాగంగా తెలంగాణ ముద్దుబిడ్డ వీణవంక గ్రామస్తులు యాప్ టీవీ సీఈవో వ్యవస్థాపకులు పాడి ఉదయ్ నందన్ రెడ్డిని ఆట నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు ముఖ్యంగా తెలుగు ప్రజలకు తమ మాతృభాషలో టెలివిజన్ చానల్స్ ను సినిమాలు వినోద కార్యక్రమాలను ఎక్కడి నుంచైనా వీక్షించే అవకాశం కల్పించాలని లక్ష్యంతో ఉదయ్ నందన్ రెడ్డి 2007 వ సంవత్సరంలో యాప్ టీవీ ని స్థాపించి తెలుగు ప్రసారాలను అందిస్తూ తెలుగు భాష సంస్కృతిని కాపాడుతూ సేవలందిస్తున్నారు. డిజిటల్ వినోద రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించిన ఆట నిర్వాహకులు ప్రత్యేకంగా సత్కరించి ఈ సందర్భంగా గౌరవించారు. ఉదయ్ నందన్ రెడ్డిని సన్మానించడంతో తెలుగు ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉదయ్ నందన్ రెడ్డి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆట నిర్వాహకులు కొనియాడారు.

## డిజిటైజేషన్‌లో అనంతగిరి మండలానికి తొలిస్థానం



Mandal wise Forms Digitization Status of Suryapet District as on 31.07.2026 At 12:00 PM

| SL. NO | Mandal_Name | NO OF PS IN MANDAL | Total Votes | Digitized | Digitized % | ADDS | ADDS% | Total Digitized With ADDS | Total Digitized With ADDS% | Death | Permanent Shifting | Already Enrolled | Absent | Others |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Mothey | 48 | 37747 | 34001 | 90.08 | 3746 | 9.92 | 37747 | 100.00 | 1491 | 1426 | 713 | 110 | 6 |
| 2 | Munagala | 44 | 36675 | 33236 | 90.62 | 3439 | 9.38 | 36675 | 100.00 | 1510 | 1324 | 443 | 79 | 83 |
| 3 | Chilkur | 38 | 33175 | 30573 | 92.16 | 2602 | 7.84 | 33175 | 100.00 | 1298 | 1031 | 230 | 40 | 3 |
| 4 | Ananthagiri | 33 | 25595 | 24034 | 93.90 | 1561 | 6.10 | 25595 | 100.00 | 506 | 520 | 247 | 15 | 273 |
| 5 | Kodad Town | 65 | 58666 | 47634 | 81.20 | 11032 | 18.80 | 58666 | 100.00 | 2013 | 6877 | 893 | 1229 | 21 |
| | Kodad Rural | 39 | 32014 | 29205 | 91.23 | 2809 | 8.77 | 32014 | 100.00 | 1191 | 839 | 507 | 170 | 102 |
| 6 | Nadigudem | 29 | 24302 | 22780 | 93.74 | 1522 | 6.26 | 24302 | 100.00 | 664 | 480 | 347 | 28 | 3 |
| | Total | 296 | 248174 | 221463 | 89.24 | 26711 | 10.8 | 248174 | 100.00 | 8673 | 12497 | 3380 | 1671 | 491 |

**కోదాడ,ఆగస్టు 2 (సింగిడి):** కోదాడ నియోజకవర్గంలో 93.90 శాతం డిజిటైజేషన్ పూర్తి చేసి తొలి స్థానంలో నిలిచిన అనంతగిరి మండలంలోని బీఎల్ఏలు, బూత్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేసిన ప్రతి ఒక్కరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఇదే ఉత్సాహంతో మిగిలిన డిజిటైజేషన్ ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేసి అనంతగిరి మండలాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి బీఎల్ఏ, బూత్ ఏజెంట్, గ్రామ నాయకత్వానికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## కళలు సంస్కృతిక నిలయాలు

ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పూసపాటి పరమేష్



**మిర్యాలగూడ, ఆగస్టు 2 (సింగిడి):** కళలు సాంస్కృతిక నిలయాలు అని ఆల్ ఇండియా లాయర్ అసోసి యేషన్ అధ్యక్షులు పూసపాటి రమేష్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లోని శ్రీనివాస కల్చరల్ స్టూడియోలో “స్వర రాగ ప్రవంతి” తొలి సంచిక సంగీత విభావరి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్టూడి యో అధినేతలు వై. శ్రీనివాసరావు, వై. విఘ్నేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కందుకూరి సుదర్శన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌గా వ్యవహరించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మిర్యాలగూడ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పూసపాటి పరమేష్ ని నిర్వాహకులు, గాయనీ గాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు శైలజ, నాగమణి, సరస్వతి, మౌనిక, ముడుంబై దామోదరాచార్యులు, నందిగామ అరవిందశర్మ, రవి, వంగూరి శ్రీనివాస, కందుకూరి సుదర్శన్, ఏలె సత్యనారాయణ తదితరులు తమ మధుర గానాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలోస్టూడియో అధినేత వై. విగ్నేష్,అడ్వకేట్ నేతి సత్యనారాయణ పునీత్, పబ్బతి గంగాధర్, శేఖర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

మంత్రి దామోదర్ రాజనర్సింహా



**సంగారెడ్డి బ్యూరో, అగస్టు 2 (సింగిడి):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు సంగారెడ్డి జిల్లాలో ముఖ్యంగా ఆందోల్ నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన బోడిషెట్ పల్లి సర్పంచ్ పి. మల్లేశ్వరి సంగన్న, వార్డు సభ్యులు అనంత శ్యామమ్మ, అనంతలక్ష్మి, శ్రీకాంత్ గార్ల ముఖ్య అనుచరులు, కార్యకర్తలు యాదుల్ల షబానా, డా. సుల్తాన్ లతో పాటు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి మంత్రి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, జైనుద్దీన్ పాల్గొన్నారు.

# సంఘాలు సమాజ అభివృద్ధికి వారధులుగా నిలవాలి

- గ్రేటర్ విద్యానగర్ మున్నూరుకాపు సంఘం
- నూతన కమిటీ ప్రమాణస్వీకారం వనభోజనంలో ఉత్సాహంగా పాల్గొన్న సభ్యులు



**కరీంనగర్, ఆగస్టు 2(సింగిడి):** మున్నూరుకాపు సంఘాలు సమాజ అభివృద్ధికి వారధులుగా నిలుస్తూ విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. గ్రేటర్ విద్యానగర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ రోడ్డులోని లత గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం, సన్మాన కార్యక్రమం, వనభోజన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కుల సంఘాలు సామాజిక ఐక్యతకు వేదికలుగా నిలవడంతో పాటు సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. సంఘం చేపట్టే ప్రజాహిత కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘాలు యువతను సమాజాభివృద్ధి దిశగా నడిపిస్తూ విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ పరస్పర సహకారం, సోదరభావాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని, నూతన కమిటీ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తంరావు, జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, విద్య, ఉపాధి, యువత సాధికారతకు సంఘాలు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులు, కుల పెద్దల సమక్షంలో ప్రమాణస్వీకారం చేయగా, వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో సభ్యులు, మహిళలు, యువత, చిన్నారులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చల్లా హరిశంకర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పురమల్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు బోనాల నర్సయ్య పటేల్, అధ్యక్షుడు ఉప్పు తిరుపతి పటేల్, ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ పటేల్, కోశాధికారి ఐల రాంమోహన్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్ పటేల్, యువజన సంఘం అధ్యక్షుడు సత్తినేని శ్రీనివాస్ పటేల్, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు, వివిధ కాలనీల ప్రతినిధులు, మహిళలు, యువజన సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ బిల్డ్ ఎక్స్‌పో విజయవంతం

ఆధునిక నిర్మాణ సాంకేతికత, నాణ్యమైన నిర్మాణ సామగ్రిపై సందర్శకులకు అవగాహన




**కరీంనగర్, ఆగస్టు 2(సింగిడి):** కరీంనగర్ ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 6వ బిల్డ్ ఎక్స్‌పో--2026 విజయవంతంగా ముగిసిందని అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా (ఏసీసీఈఐ) కరీంనగర్ కేంద్రం ప్రతినిధులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు వరంగల్, మంచిర్యాల, సిద్దిపేట, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి సివిల్ ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, నిర్మాణదారులు, కాంట్రాక్టర్లు, విద్యార్థులు, గృహ నిర్మాణదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆధునిక నిర్మాణ ఉత్పత్తులను పరిశీలించారు. ఏసీసీఈఐ కరీంనగర్ కేంద్రం చైర్మన్ నల్ల లక్ష్మయ్య, కార్యదర్శి సబ్బని శ్రీనివాస్, కోశాధికారి వేణుమాధవ్, కన్వీనర్ పాత పవన్ కృష్ణ, సమన్వయకర్త జి. వెంకట కిషన్ మాట్లాడుతూ, నిర్మాణ రంగంలోని అత్యాధునిక సాంకేతికతను ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. పునాది నిర్మాణం నుంచి అంతర్గత అలంకరణ వరకు అవసరమైన ఉక్కు, సిమెంట్, రంగులు, హార్డ్‌వేర్, ప్లైవుడ్, లామినేట్లు, లిఫ్టులు, నీరు చొరబడకుండా నిరోధించే రసాయనాలు, విద్యుత్, పారిశుద్ధ్య సామగ్రి, యూపీవీసీ కిటికీలు, పీటీ స్లాబ్ సాంకేతికత తదితర ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు తమ ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు నిపుణులు గృహ నిర్మాణంపై ఉచిత సలహాలు అందించారని తెలిపారు. నాణ్యమైన నిర్మాణ సామగ్రి ఎంపిక, ఆధునిక నిర్మాణ విధానాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ఈ ప్రదర్శన కీలక పాత్ర పోషించిందన్నారు. ఎక్స్‌పో విజయవంతానికి సహకరించిన సంస్థలు, సందర్శకులు, ప్రాయోజకులు, సభ్యులందరికీ ఏసీసీఈఐ కరీంనగర్ కేంద్రం కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులో నిర్మాణ రంగానికి మరింత ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గొల్లపల్లి వెంకట్, అనిల్, ప్రశాంత్, పెద్ది ప్రమోద్, ఫణి, అసోసియేషన్ ప్రతినిధులు, నిర్మాణదారులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల వ్యవస్థను పరిశీలించిన గులాబీ నేతలు

కూళేశ్వరం' కాదన్న బీఆర్ఎస్ నేతలు

ప్రాజెక్టుపై కాంగ్రెస్ మంత్రుల వ్యాఖ్యలు అవగాహనలేమికి నిదర్శనమని విమర్శ

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్



**కరీంనగర్, ఆగస్టు2(సింగిడి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ మంత్రులు చేస్తున్న విమర్శలు వారి అవగాహనలేమికి నిదర్శనమని మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలను తీర్చిన అద్భుత నిర్మాణ మని, అది ‘కూళేశ్వరం’ కాదని.. తెలంగాణ ఆత్మగౌర వానికి ప్రతీక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన ‘కాళేశ్వరం బాట’ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తదితరులతో కలిసి కోటిలింగాల సమీపంలోని ఎల్లంపల్లి వెనుకజలాలను పరిశీలించారు. అనంతరం మేడారం నంది, రామడుగు గాయత్రి ఎత్తిపోతల కేంద్రాలను సందర్శించి నీటి ఎత్తిపోతల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మంత్రులకు గురుత్వాకర్షణ సూత్రంపైనే అవగాహన లేదని, అయినప్పటికీ ప్రాజెక్టుపై నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ నుంచి గాయత్రి ఎత్తిపోతల కేంద్రం వరకు గురుత్వ ప్రవాహం లేదంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు 140 మీటర్లు, మేడారం నంది ఎత్తిపోతల కేంద్రం వరకు 230 మీటర్లు, రామడుగు గాయత్రి ఎత్తిపోతల కేంద్రం వరకు 331 మీటర్ల ఎత్తు ఉందని తెలిపారు. గాయత్రి కేంద్రంలో 115 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోసి, అక్కడి నుంచి గురుత్వ ప్రవాహం ద్వారా మిడ్‌మానేరు జలాశయానికి తరలిస్తారని వివరించారు. తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించిన బీఆర్ఎస్ నేతలు, మోటార్లను నిరంతరం నడిపించి ఉత్తర తెలంగాణ జలాశయాలను పూర్తిస్థాయిలో నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్పారోకాన్ ఆర్కిటెక్ట్స్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన ఆర్కిటెక్చర్ విద్యార్థులు



**పటాన్చెరు, ఆగస్టు 02 (సింగిడి):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కు చెందిన ముగ్గురు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, స్పారోకాన్ ఆర్కిటెక్ట్స్‌లో తమ వేసవి ఇంటర్న్‌షిప్ ను విజయవంతంగా పూర్తిచేసినట్టు ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. పరిశ్రమతో అనుసంధానించిన అభ్యాసం, అనుభవపూర్వక విద్య పట్ల విశ్వవిద్యాలయ నిబద్ధతలో ఇది మరో ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణించారు. స్పారోకాన్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ ఆర్. జబ్బర్ షేక్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు– మోసిన్, శ్రియా, మరియా తమ ఇంటర్న్ షిప్ ను పూర్తిచేశారని, తద్వారా వారు ఒక చైతన్యవంతమైన పారిశ్రామిక వాతావరణంలో వృత్తిపరమైన ఆర్కిటెక్చరల్ పద్ధతులు, డిజైన్ విధానాలు, ప్రాజెక్టు అమలుపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందినట్టు పేర్కొన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ), విశ్వవిద్యాలయ ఇండస్ట్రీ సెల్ (యూఐసీ)ల సమన్వయంతో ఈ ఇంటర్న్ షిప్ అవకాశం లభించిందన్నారు. జీసీజీసీ సమన్వయకర్త ఆర్. స్నిగ్ధ రాయ్ ఈ ముగ్గురినీ సిఫారసు చేయగా, యూఐసీ సభ్యుడు ఆర్. అభిషేక్ కుమార్ సింగ్ ఈ ప్రక్రియను సమన్వయం చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు వారి విద్యా ప్రస్థానం ప్రారంభ దశలోనే అర్థవంతమైన పరిశ్రమ అనుభవాన్ని అందించడానికి విశ్వవిద్యా లయం చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో భాగంగా, ఆర్కిటెక్చర్ స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బందన్ కుమార్ మిశ్రా ఈ కార్యక్రమానికి మద్దతిచ్చి, ప్రోత్సహించినట్టు వివరించారు. ఇంటర్న్ షిప్ సమయంలో, విద్యార్థులు వృత్తిపరమైన పని విధానాలు, సమకాలీన ఆర్కిటెక్చరల్ డిజైన్ పద్ధతులు, ప్రాజెక్టు సమన్వయం, కార్యాలయ సహకారంపై ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందినట్టు తెలియజేశారు. ఈ అనుభవం వారి సాంకేతిక, వృత్తిపరమైన సామర్థ్యాలను మెరుగుపరుస్తూ, తరగతి గది అభ్యాసానికి, వాస్తవ ప్రపంచ ఆర్కిటెక్చరల్ ఆచరణకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి వారికి వీలు కల్పించిందన్నారు. విద్యార్థుల పనితీరును ప్రశంసిస్తూ, ఆర్కిటెక్ట్ జబ్బర్ షేక్, ఆర్కిటెక్చరల్ సాఫ్ట్ వేర్ లో విద్యార్థులకున్న పటిష్టమైన పునాదిని, సమర్థవంతమైన భావ ప్రకటనా నైపుణ్యా లను, నేర్చుకోవాలనే ఆసక్తిని, వృత్తిపరమైన వాతావరణంలో కలిసికట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని అభినందిం చినట్టు తెలిపారు. విద్యార్థులు ప్రశంసనీయమైన వృత్తి నైపుణ్యాలను, సానుకూలతను ప్రదర్శించినట్టు ఆయన ప్రశంసించారన్నారు. ఈ ముగ్గురి అంకితభావం, సామర్థ్యాలకు ముగ్ధుడైన జబ్బర్ షేక్, ముఖ్యంగా విద్యార్థుల ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్లు, భవిష్యత్ పరిశ్రమ భాగస్వామ్య కార్యక్రమాలలో, విశ్వవిద్యాలయ ఇండస్ట్రీ సెల్ ద్వారా గీతంతో పరిశ్రమ–విద్యా సంస్థల సహకారాన్ని బలోపేతం చేయడానికి ఆసక్తిని వ్యక్తపరిచనట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి





**ఆమనగల్లు, ఆగస్టు 02(సింగిడి):** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతి యువకులు రక్తదానం చేయటం వల్ల ఒకరి ప్రాణాలు కాపాడిన వారవుతారని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లు అన్నారు. ఆదివారం కడ్తాల్ పట్టణంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో తల సేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తాలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి యువతి యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం వల్ల ఆపద సమయంలో ఏవైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం చాలా అవసరం అవుతుందని అన్నారు. అలాంటివారికి మీరు ఇచ్చే రక్తం ఒకరి ప్రాణాలు కాపాడవచ్చునని గుర్తు చేశారు. అదేవిధంగా తల సేమియా వ్యాధితో బాధపడే వారు వైద్యుల సూచన మేరకు 15 లేదా 20 రోజుల కోసారి రక్తం అవసరం అవుతుందని సరైన సమయానికి రక్తం అందకపోతే వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. మీరు ఇచ్చే రక్తం వారి ప్రాణాన్ని నిలబెడుతుందని వారన్నారు. ఫ్రెండ్స్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో స్వచ్ఛందంగా 60 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్, రైతు సమన్వయ సమితి సభ్యులు మంగళపల్లి నరసింహ, రావిచెడు ఉపసర్పంచ్ యాదయ్య, రావిచెడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, అమృతం పాండు, సురేష్, దాసు, ఏ సురేందర్, జి శ్రావణ్ కుమార్, విశ్రాంత్, రషీద్, శశికాంత్, గౌస్, రాకేష్, అబ్బ రమేష్, వెంకటేష్, శ్రీకాంత్, మహేష్, రాకేష్, ఒగ్గు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల మహోత్సవం

పోచమ్మ అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న



**కరీంనగర్, ఆగస్టు 2 (సింగిడి):** కరీంనగర్ నగరంలోని కట్టరాంపూర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ, మంగళ వాయిద్యాల నడుమ కట్టరాంపూర్ నుంచి కోతిరాంపూర్‌లోని పోచమ్మ దేవాలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సొగాని కొమురయ్య, నలువాల పుష్పలత--రవీందర్, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, తోట మధు, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## నాలాపై బ్రిడ్జి నిర్మాణంతో తీరిన ప్రజల కష్టాలు

న్యూషాపూర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన నాలా బ్రిడ్జిని ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (సింగిడి) :** గాజులరామారం సర్కిల్ న్యూ షాపూర్ నగర్ లో నాలాపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో వర్షాకాలంలో ప్రజలకు కలిగే వరద ఇబ్బందులు కష్టాలు తొలగిపోయాయని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ నాయకుడు కూన రాఘవేందర్ గౌడ్ సొంత నిధులతో పాటు కాలనీ వాసుల సౌజన్యంతో సుమారు రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన నాల బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టిన శుభ పరిణామం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కాలనీవాసులు నాలా కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు చాలా కష్టాలు పడేవారని తెలిపారు, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని విమర్శించారు, ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రజల అవసరాలను గాలికి వదిలేశారని విమర్శించారు.. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో స్థానిక ప్రజలకు ఎంతో ఉపశమనం లభించిందని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించినట్లైందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, చౌద శ్రీనివాస్, నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం 03-8-2026



# ప్రతి ఇంటికి 24 గంటలు తాగునీటిని అందిస్తాం

• మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 2 (సింగిడి):** నల్గొండ పట్టణంలోని ప్రతి డివిజన్లో సిసి రోడ్లు, డ్రైన్లతో పాటు, ప్రతి ఇంటికి 24 గంటలు తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండ తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 64 లక్షల 7424 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లో ఇదివరకే సిసి రోడ్లు, మురికి కాలువలు చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తాగునీటి వాటర్ ప్లాంట్ కు 83 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయించడం జరిగిందని, అంతేకాక మరో 300 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి తాగునీటి కోసం పట్టణానికి మంజూరు చేశారని చెప్పారు. నల్గొండ మునిసిపాలిటీ కార్పొరేషన్ అయినందున కేంద్రం నుండి 1000 కోట్ల రూపాయల నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. పట్టణంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్నామని, అంతేకాక ఇదివరకే 700 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇల్లు రానివారు సొంత స్థలాలు ఉంటే ఈ సంవత్సరం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వం పేదవారిదని, అందువల్ల పేదల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటితో పాటు, అన్ని రకాలుగా మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నగర్ లో నిర్మాణంలో ఉన్న పెద్ద డ్రైన్ పనుల పురోగతిని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ -2 కింద నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మంజూరైన పనులను పబ్లిక్ హెల్త్ ఏస్ ఈ వెంకటేశ్వర్లు ద్వారా అడిగి తెలుసుకున్నారు. వెంట జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,ఎంపీడీవో యాకూబ్ నాయక్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, కార్పొరేటర్ రఫీ ఉద్దీన్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం ,ఇతర కార్పొరేటర్లు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదల ఆసుపత్రికి పెద్ద రోగం

• రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలే ముఖ్యం
• ఎంఆర్ఐ స్కాన్ యంత్రం పనిచేయకపోవడం
• ఆస్పత్రి నిర్వహణకు ప్రత్యేక అధికారిని నియమించాలి
• జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి
• మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**భూపాలపల్లి, ఆగస్టు 02 (సింగిడి):** పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలే ముఖ్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి కాదు రిఫరల్ సెంటర్ గా మారిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని వార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రస్తుతం సమస్యల కేంద్రంగా మారిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో తాగునీటి కొరత,అపరిశుభ్రత, వాష్ రూమ్ లో నీరు లేక బాటిల్స్ లలో మూత్రం పోసి కిటికీల ద్వారా బయటికి విసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి,కనీస సౌకర్యాలు లేవు రోగులకు వచ్చిన జబ్బేమో కానీ ఆసుపత్రి అపరిశుభ్రత వలన ఇంకో జబ్బు వచ్చే అవకాశం ఉందంటూ రోగులు వాపోతున్నారు. ఇటీవల ప్రారంభించిన ఎంఆర్ఐ స్కాన్ యంత్రం పనిచేయకపోవడం అవసరమైన వైద్యులు లేకపోవడం, దారుణం అన్నారు. చిన్న సమస్య వచ్చినా ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం వలన పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇది "జిల్లా ఆసుపత్రా? లేక రిఫరల్ సెంటరా "అని ప్రశ్నించారు. టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండటం కొన్ని మూసి వేయడం ఆక్సిజన్ ప్లాంట్ సమస్యలు నిరుపయోగంగా పడిన ట్రాన్స్ఫార్మర్ వంటి అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారాల్లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం పట్ల కూడా ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో జిల్లా ఆసుపత్రి పై నిరంతర సమీక్షలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించమని, ప్రస్తుతం నిర్లక్ష్య ధోరణి కొనసాగుతుందని విమర్శించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వెంటనే స్పందించి జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శిస్తే ఇక్కడి పరిస్థితులు అర్థం అవుతాయని అన్నారు. ఆసుపత్రి నిర్వహణకు ప్రత్యేక అధికారిని నియమించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన తాగునీరు, పరిశుభ్రత, వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, మందులు,పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కృషి ఆత్మీయ సంఘం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు

**ఆలేరు,ఆగస్టు 2(సింగిడి):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కృషి ఆత్మీయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు, గ్రామ పెద్దలు, యువకులు ఒకేచోట చేరి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధమని, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే నిజమైన స్నేహితులను ఎల్లప్పుడూ గౌరవించాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు స్నేహితులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్, గంగుల శ్రీనివాస్,మాధవ రెడ్డి బేధరబోయిన్ వెంకటేష్, తలారి యాదగిరి, చెవ్వ సోములు, ఆరె పాండు, కాశెట్టి శ్రవణ్, వలబోజు వెంకటేష్ పాల్గొన్నారు.



# సత్యానికి, ధర్మానికి ప్రతికగా నిలిచిన మహనీయుడు సత్య హరిశ్చంద్రుడు

## సత్య హరిచంద్ర' నాటకం నేటికీ సమాజానికి ఆదర్శం ఎస్సై ప్రవీణ్

**హుజుర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 02 (సింగిడి):** సత్యానికి ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు సత్య హరిశ్చంద్రుడు అని మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. మఠంపల్లి గ్రామంలో జ్యోతి ప్రకాష్ నాట్య కళామండలి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఉచిత పౌరాణిక సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సై ప్రవీణ్, గ్రామ సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి--పాపయ్య జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి నాటకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ, సత్య హరిచంద్రుడు సత్యానికి, ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యాన్ని వీడకుండా జీవించిన హరిచంద్రుని చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. నేటి సమాజంలో యువతకు ఇటువంటి



పౌరాణిక నాటకాలు మంచి సందేశాన్ని అందిస్తాయని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను భావితరాలకు చేరవేయడంలో ఇలాంటి కళారూపాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. పౌరాణిక నాటకాలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ఏసుమల్ల వీరలక్ష్మి--పాపయ్య మాట్లాడుతూ, గ్రామంలో ఉచితంగా పౌరాణిక నాటకాన్ని నిర్వహిస్తున్న జ్యోతి ప్రకాష్ నాట్య కళామండలిసభ్యులను అభినందించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాటకాన్ని వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, రఘునాథపాలెం సర్పంచ్ మాకం కామని నరసింహారావు, ఉపసర్పంచ్ శౌరి, జ్యోతి ప్రకాష్ నాట్య కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రకాశ్ బాబు, సంఘ సభ్యులు భక్తిని ధర్మయ్య, భద్రం రాజు, రామారావు, జాల కిరణ్, కంటూ గోపి, కళాకారులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో వైభవంగా జరిగింది.

## హరితహారం మొక్కలు నాటిన జననీ స్వచ్ఛంద సేవా సభ్యులు

**ఆలేరు, ఆగస్టు 2(సింగిడి):** స్నేహితుల దినోత్సవ సందర్భంగా జననీ స్వచ్ఛంద సేవా సంస్థ ( జె ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్లో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "మొక్కలు నాటుదాం -- భవిష్యత్ తరాలకు హరిత బాట వేయుదాం" అనే నినాదంతో సంస్థ సభ్యులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. ఈ సందర్భంగా జేఎస్ఎస్ చైర్మన్, వ్యవస్థాపకుడు మైదం భాస్కర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్ఎస్ అధ్యక్షుడు పేరుపు ఆనంద్, కన్వీనర్ కమలాకర్ కుంతావత్, కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, మహిళా కన్వీనర్ మైదం భాను, సభ్యులు చింతకింది వెంకటేష్, మైదం రాజేష్, పడాల రాజు, దీపక్ చారి, గుజ్జ ఉదయ్, పేరుపు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# పిహెచ్సిగా మార్చాలని సంతకాల సేకరణ



**అమరచింత, ఆగస్టు 2, (సింగిడి):** మురళీధర్ రెడ్డి మెమోరియల్ హాస్పిటల్‌ను ప్రైమరీ హెల్త్ సెంటర్ గా పునరుద్ధరించాలని అలాగే రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ. రాఘవేంద్ర మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి. వెంకటేష్ అమరచింతలో మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి దేశాయి మురళీధర్ రెడ్డి హాస్పిటల్ ను పిహెచ్సిగా పునరుద్ధరించాలని రెగ్యులర్ డాక్టర్లు నియమించాలని అమరిచింత మండల కేంద్రంలో డాక్టర్లు లేక ఆత్మకూర్ కి వనపర్తికి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని మంత్రి వాకిటి శ్రీహరి గారు ఆరోగ్యశాఖ మంత్రిని దామోదర రాజనర్సింహ గారిని తీసుకొచ్చి శంకుస్థాపన చేసి హాస్పిటల్ నే మరిచిపోయారని వెంటనే పీహెచ్సీగా మార్చి రెగ్యులర్ డాక్టర్ నియమించి పేద ప్రజలకు వైద్యాన్ని అందించాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి రాఘవేంద్ర మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు హరీష్, షారుక్ ఇస్మాయిల్, వెంకటేష్,మోహన్,పోసి, రసూల్ రాము మౌలాలి అంజి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంగోదావరిలో విషాద సంఘటన



**మహదేవపూర్, ఆగస్టు 2 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గోదావరి నదిలో ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగీ వ్యక్తి మరణించిన విషాద సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా ప్రశాంత్ నగర్ కు చెందిన బొబ్బల శ్రీనివాసరెడ్డి తన భార్య సుధ తో కలిసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనానికి రాగా గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో నదిలో ప్రమాదవశాత్తు మునిగిపోగా అతని అరుపులకు స్థానికులు రక్షించే ప్రయత్నం చేసినప్పటికి అప్పటికే అతను మృతి చెంది పరలోకాలకు వెళ్లిపోయాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## డి-లిమిటేషన్‌తో సంబంధం లేకుండా ఆలేరు రెవెన్యూ డివిజన్ ప్రకటించాలి

• ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు అఖిలపక్ష కమిటీ విజ్ఞప్తి

**ఆలేరు, ఆగస్టు 2(సింగిడి):** డి-లిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా ఆలేరు రెవెన్యూ డివిజన్‌ను వెంటనే గెజిట్ ద్వారా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కోరింది. ఈ మేరకు ఆదివారం ఆలేరు ఆర్యవైశ్య భవనంలో అఖిలపక్ష కమిటీ సమావేశం, అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ అంశంపై చర్చించేందుకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అఖిలపక్ష కమిటీ సభ్యులను ఆహ్వానించగా, కమిటీ సభ్యులు ఆహ్వానాన్ని స్వాగతిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యేతో సమావేశమై రెవెన్యూ డివిజన్ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 11 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై పరిశీలన చేస్తోందని, అయితే డి-లిమిటేషన్ అనంతరం వాటిని అమలు చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి వద్ద ఉందని కమిటీ సభ్యులకు వివరించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన అఖిలపక్ష కమిటీ సభ్యులు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 100 రోజుల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే పలుమార్లు త్వరలో డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, డి-లిమిటేషన్‌తో సంబంధం లేకుండా వెంటనే అధికారిక గెజిట్ విడుదల చేసి హామీని అమలు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే, త్వరలోనే కమిటీ సభ్యులతో కలిసి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆలేరు రెవెన్యూ డివిజన్ అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా, ఇటీవల ఎమ్మెల్యే చేసిన "విచిత్ర పొత్తులు" అనే వ్యాఖ్యలను కమిటీ సభ్యులు ప్రస్తావిస్తూ, తమకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆలేరు ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలు, ప్రాంత అభివృద్ధి దృష్ట్యా మాత్రమే రెవెన్యూ డివిజన్ సాధనే తమ ఏకైక లక్ష్యమని తెలిపారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ అధికారిక ప్రకటన కోసం ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపును వీరేశం, రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, మొరిగాడి రమేష్, రచ్చ రామ్ నరసయ్య, పంతం కృష్ణ, కర్రె అశోక్, ఎలుగల వెంకటేష్, కామిటికారి అశోక్, బేతి కృష్ణహరి, ఎలుగల కుమారస్వామి, మంచన మల్లేశం, గొట్టిపాముల వద్దేమాన్ బాలరాజ్, ఎర్రం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# వరదను వీక్షించండి.. ప్రమాదాన్ని కొని తెచ్చుకోవద్దు





• సెల్ఫీల కోసం ప్రాణాలను పణంగా పెట్టొద్దు
• అమరచింత ఎస్సై స్వాతి

**అమరచింత, ఆగస్టు 2, (సింగిడి):** ప్రియదర్శిని జూరాల ప్రోగ్రాంకు భారీ కొనసాగుతుండడంతో అధికారులు 32 గేట్లు ఎత్తి శ్రీశైలానికి భారీగా నీటిని వదులుతున్నారు. సెలవు నేపథ్యంలో జూరాలకు భారీగా సందర్శకులు. ఆదివారం సెలవు కావడంతో సందర్శకులు ఒక్కసారి జూరాల ప్రాజెక్టు నిర్మించింది వీక్షించేందుకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లాఎస్పీ సునీత రెడ్డి ఆదేశాలతో అమరచింత ఎస్సై స్వాతి కట్టుదిట్టమైన ప్రత్యేక ఏర్పాటు చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమరచింత ఎస్సై, స్వాతి జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లోకి ఎవరూ వెళ్లకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, నీటి ప్రవాహానికి సమీపంలోకి వెళ్లకుండా పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించారు. సందర్శకులు సురక్షిత దూరం నుంచే వరద ప్రవాహాన్ని వీక్షించేలా చర్యలు తీసుకున్నారు. వరదల సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కేవలం వరదను చూడాలనే ఉద్దేశంతో ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని పోలీసుశాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించి, వరద ప్రవాహాన్ని సమీపం నుంచి చూడాలనే ఉత్సాహంతో ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం, సెల్ఫీలు లేదా వీడియోల కోసం నీటి అంచులకు చేరుకోవడం ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను దాటే ప్రయత్నం చేయకుండా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారిని ఒంటరిగా నీటి ప్రాంతాల వైపు వెళ్లనివ్వవద్దని సూచించారు. సందర్శకులు సురక్షిత ప్రదేశాల నుంచే వరదను వీక్షించాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే సమీప పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని అమరచింత ఎస్సై స్వాతి తెలిపారు.

### భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలి

• ముత్తిరెడ్డిగూడెంలో కరపత్రాల ఆవిష్కరణ
• మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ



**మోటకొండూరు, ఆగస్టు 02 (సింగిడి):** భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఐఎఫ్‌డబ్ల్యూ) యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభను విజయవంతం చేయాలని మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో మహిళలకు పిలుపునిచ్చారు. మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ ఆధ్వర్యంలో ఆగస్టు 5న ఆలేరులోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహించనున్న జిల్లా నాలుగో మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంచాల రాధమ్మ మాట్లాడుతూ, మహిళల హక్కులు,సామాజిక న్యాయం,ఆర్థిక సమానత్వం,భద్రత, స్వేచ్ఛ సాధన కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య నిరంతరం ఉద్యమాలు,పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలు గడిచినా,మహిళలపై వివక్ష, దోపిడీ, వరకట్న వేధింపులు,గృహహింస, అత్యాచారాలు,బాల్య వివాహాలు,యాసిడ్ దాడులు,సైబర్ నేరాలు,భ్రూణహత్యలు వంటి ఘటనలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మహిళలకు రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 50 శాతం, శాసనసభలు,పార్లమెంటులో మహిళలకు తగిన రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ,అమలులో జాప్యం,చట్టాల అమలులో లోపాల వల్ల మహిళలకు పూర్తి స్థాయి న్యాయం అందడం లేదన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళలు చూపిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని,మహిళా సమస్యల పరిష్కారానికి మరింత బలమైన ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 5న ఆలేరులో జరిగే జిల్లా నాలుగో మహాసభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశువుల కలమ్మ, దూసేటి అండాలు,పంతులు లక్ష్మి, ఎరకల మమత, హేమలత,వంగరక్క అండాలు,కొప్పుల లావణ్య,గంగంపోని మంగమ్మ,ఆడెపు లక్ష్మి,పంతుల నరసమ్మ,కందుల లక్ష్మి,పంతుల జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి టమోటాలతో ఎన్ని లాభాలో తెలుసా?

## ఆ పోషకాల గురించి వింటే షాక్ అవుతారు!

టమోటాలో ఉండే 'లైకోపీన్' అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ క్యాన్సర్ గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుందని శాస్త్రీయంగా నిరూపితమైంది. అయితే, టమోటాలు కొంత ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటాయి, దీనివల్ల కొందరిలో జీర్ణక్రియ సమస్యలు తలెత్తవచ్చు. అందుకే పచ్చి టమోటాలను ఆహారంలో చేర్చుకునే ముందు మీ శరీర తత్వాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పచ్చి టమోటాల వల్ల కలిగే లాభనష్టాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.







**టమోటాలు తినడం వల్ల కలిగే 5 అద్భుత ప్రయోజనాలు:**

**యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్:** ఇందులోని లైకోపీన్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణజాలం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఇది వయస్సు సంబంధిత కంటి సమస్యలను కూడా నివారిస్తుంది.

**చర్మ సౌందర్యం:**

విటమిన్ C పుష్కలంగా ఉండటం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి ముడతలు రాకుండా చేస్తుంది.

**హైడ్రేషన్:** టమోటాలలో నీటి శాతం చాలా ఎక్కువ. ఎండకాలంలో లేదా శరీరం డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు టమోటా ముక్కలను తినడం వల్ల బాడీ హైడ్రేటెడ్‌గా ఉంటుంది.

**బరువు నియంత్రణ:**

తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల టమోటాలు తింటే త్వరగా ఆకలి వేయదు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ స్నాక్ ఆప్షన్.

**జీర్ణ ఆరోగ్యం:** పచ్చి టమోటాలోని ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**జాగ్రత్తలు-సాధ్యమయ్యే దుష్ప్రభావాలు:**

**యాసిడ్ రిఫ్లక్స్:** టమోటాలు సహజంగానే ఆమ్ల గుణాన్ని కలిగి ఉంటాయి. కాబట్టి కడుపులో మంట, ఎసిడిటీ లేదా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు పచ్చి టమోటాలను మితంగా తీసుకోవాలి లేదా ఉడికించి తినాలి.

**అలెర్జీలు:**

కొంతమందికి టమోటాలు తింటే చర్మంపై దద్దుర్లు లేదా దురద వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు వైద్యుని సలహా తీసుకోవాలి.

**కిడ్నీ సమస్యలు:** టమోటాలలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. కిడ్నీ వ్యాధులు ఉన్నవారు పొటాషియం స్థాయిలను అదుపులో ఉంచుకోవాలి కాబట్టి వైద్యుని సంప్రదించి తీసుకోవడం మంచిది.



## మీ ముఖం అద్దంలా

# మెరవాల్సిందే!

**మన ఇంట్లో రోజూ వాడే కొన్ని పదార్థాలు మన చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంతో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. వాటిలో పచ్చి పాల కూడా ఒకటి. పచ్చి పాలలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి.**

పచ్చి పాలలో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది చర్మాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. అలాగే చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు మీ చర్మ కాంతిని పెంచడంలో సహాయపడుతుంది. మీ ముఖం నిస్తేజంగా మారితే మీరు మీ ముఖానికి పచ్చి పాలను అప్లై చేయడం ద్వారా ప్రకాశవంతంగా మార్చుకోవచ్చు.



మీ ముఖం మీద ఉన్న పిగ్మెంటేషన్ లేదా మొండి నల్లటి మచ్చలను వదిలించుకోవాలనుకుంటే.. మీరు పచ్చి పాలను ఉపయోగించడం ఉత్తమం. ఇందుకోసం మీరు రాత్రి పడుకునే ముందు పచ్చిపాలను ఒక కాటన్ సహాయంతో ముఖంపై అప్లై చేసుకోండి. ఇలా కొన్ని రోజులు చేస్తే మీ ముఖం అందంగా మారుతుంది.



పచ్చి పాలు సన్ టానింగ్‌ను తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి చర్మ కణాలను మరమ్మతును చేస్తాయి. పోషకాలు అధికంగా ఉండే పచ్చి పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన, అందమైన చర్మాన్ని పొందవచ్చు.

పచ్చి పాలలో ఉండే సమ్మేళనాలు చర్మంపై ఉన్న ముడతలను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. అయితే, మీ మొత్తం ముఖానికి పచ్చి పాలను పూయడానికి ముందు మీరు ఎల్లప్పుడూ ప్యాచ్ టెస్ట్ చేయించుకోడం చాలా ముఖ్యం. మీకు పాల ఎలర్జీ కనుక ఉంటే.. పాలను ఉపయోగించే ముందు వైద్యులను సంప్రదించండి ఉత్తమం.

## ఈ రహస్యం తెలిస్తే షుగర్‌ను

# ఈజీగా కంట్రోల్లో పెట్టుకోవచ్చు..



**మధుమేహం ఉన్నవారు తమ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి రాత్రి పగలు కష్టపడుతుంటారు. కార్బోహైడ్రేట్లు తగ్గించి, డయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారం తీసుకున్నప్పటికీ, ఉదయాన్నే ఫాస్టింగ్ గ్లూకోజ్ లెవల్స్ ఎక్కువగా ఉండటం చాలామందిని ఆందోళనకు గురిచేస్తుంది. దీనిని వైద్య పరిభాషలో డాన్ ఎఫెక్ట్ అని పిలుస్తారు. ఈ సమస్యను అధిగమించడానికి కేవలం ఆహారం మార్చడం సరిపోదని, మీ ఉదయపు అలవాట్లను మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.**

అసలు ఏంటి ఈ డాన్ ఎఫెక్ట్..?

మనం ఏమీ తినకపోయినా, తెల్లవారుజామున మన శరీరం సహజంగానే కార్టిసాల్, అడ్రినలిన్, గ్లూకాగాన్ వంటి హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇవి శరీరానికి శక్తిని ఇవ్వడానికి కాలేయం నుండి చక్కెరను రక్తంలోకి విడుదల చేస్తాయి. మధుమేహం లేనివారిలో ఇన్సులిన్ దీనిని కవర్ చేస్తుంది. కానీ డయాబెటిస్ ఉన్నవారిలో ఇది షుగర్ స్పైక్‌కు దారితీస్తుంది.

నిద్రలేవగానే కంగారు పడకండి

చాలామంది నిద్రలేవగానే ఫోన్ తనిఖీ చేయడం లేదా ఆఫీసు పనుల గురించి టెన్షన్ పడటం చేస్తారు. ఇది శరీరంలో ఒత్తిడిని పెంచి, చక్కెర స్థాయిలను మరింత పెంచుతుంది. నిద్రలేచిన వెంటనే 5 నిమిషాలు ప్రశాంతంగా కూర్చోండి. నిటారుగా ఉండి, దీర్ఘ శ్వాస తీసుకోండి. ఇది మీ నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది.

నీటికే తొలి ప్రాధాన్యం

నిద్రలో శరీరం కొంత డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీనివల్ల రక్తం చిక్కబడి చక్కెర శాతం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి నిద్రలేచిన వెంటనే 1-2 కప్పుల సాధారణ నీరు తాగండి. ఇది కిడ్నీలు గ్లూకోజ్‌ను వడపోయడానికి మరియు ఇన్సులిన్ సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది.

తేలికపాటి కదలికలు

ఖాళీ కడుపుతో తీవ్రమైన వ్యాయామాలు చేస్తే శరీరంపై ఒత్తిడి పెరిగి షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అల్పాహారానికి ముందు 10-15 నిమిషాల పాటు తేలికపాటి నడక, సాగదీత వంటివి చేయండి. ఇలా చేయడం వల్ల ఇన్సులిన్ అవసరం లేకుండానే కండరాలు రక్తంలోని గ్లూకోజ్‌ను వినియోగించుకుంటాయి.

సూర్యరశ్మితో సహవాసం

మన శరీరంలోని జీవ గడియారం ఇన్సులిన్ పనితీరును ప్రభావితం చేస్తుంది. ఉదయాన్నే 5-10 నిమిషాలు ఎండలో ఉండండి. ఇది మీ నిద్ర మేల్కొనే చక్రాలను క్రమబద్ధీకరించి, జీవక్రియను మెరుగుపరుస్తుంది.

ఖాళీ కడుపుతో కాఫీ -- టీ వద్దు

ఖాళీ కడుపుతో కెఫిన్ తీసుకుంటే అది అడ్రినలిన్ హార్మోన్‌ను ప్రేరేపిస్తుంది, తద్వారా షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరుగుతాయి. టీ లేదా కాఫీ తాగాలనుకుంటే, ముందుగా నీళ్లు తాగి, వ్యాయామం ముగిసిన తర్వాత లేదా అల్పాహారంతో కలిపి తీసుకోండి.

ప్రోటీన్ అధికంగా ఉండే అల్పాహారం

అల్పాహారంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటే చక్కెర వేగంగా పెరుగుతుంది. గుడ్లు, పనీర్, మొలకలు, బాదం లేదా పెరుగు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎంచుకోండి. ఇది రోజంతా మీ ఆకలిని నియంత్రించడమే కాకుండా షుగర్ పెరగకుండా చూస్తుంది.

కాగా రక్తంలో చక్కెర నియంత్రణ అనేది ఆహారం తీసుకోవడంతో మొదలవ్వదు.. మీరు కళ్లు తెరిచిన మొదటి నిమిషంతోనే ప్రారంభమవుతుందని డాక్టర్ మోహిత్ శర్మ నొక్కి చెప్పారు. ఈ మార్పులు మందులకు ప్రత్యామ్నాయం కావు, కానీ మీ మందుల ప్రభావాన్ని రెట్టింపు చేస్తాయి.

# సర్వరోగాలకు దివ్యౌషధం..

## ఉదయాన్నే నాలుగు ఇగుర్లు చాలు.. ఎవరికీ తెలియని వేపాకు సీక్రెట్స్ ఇదిగో..

**ఆయుర్వేద సంప్రదాయం నుండి ఆధునిక సైన్స్ వరకు.. భారతీయ సంస్కృతిలో వేప చెట్టుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. మన ఋషులు వేపలో దాగి ఉన్న అద్భుత ఔషధ గుణాలను ప్రాచీన కాలంలోనే గుర్తించారు.పంటలకు పురుగు మందుగా, బియ్యంలో పురుగు పట్టకుండా, క్రిమికీటకాలను నివారించడానికి వేపను ఉపయోగించేవారు. ఆధునిక శాస్త్ర పరిశోధనలు కూడా ఈ ప్రయోజనాలను నిర్ధారించాయి. అంతేకాకుండా పురాతన కాలం నుంచి వేప చెట్టుకు పూజలు కూడా చేస్తారు. వేప చెట్టుకు పసుపు రాసి, బొట్లు పెట్టి ప్రదక్షిణలు కూడా చేస్తారు. వేపాకులు (చీవవఎ శ్రీఘుజవం) అద్భుతమైన ఔషధ గుణాలు.. పోషకాల గని. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, భాస్వరం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ వ్యాధులు, మధుమేహం, జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా సహాయపడతాయి.**
**వేపలో దాగి ఉన్న అద్భుతమైన ప్రయోజనాలను శాస్త్రవేత్తలు నాలుగు ముఖ్యమైన పరిశోధనల ద్వారా నిరూపించారు. అవేంటో తెలుసుకుందాం..**

మొదటిది: నింబల్ ఫ్లేవోన్..

2015వ సంవత్సరంలో భారతదేశంలోని వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు వేపలో నింబల్ ఫ్లేవోన్ అనే రసాయనాన్ని గుర్తించారు. ఈ రసాయనం యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరస్ గుణాలను కలిగి ఉంటుందని, క్రిములను సమర్థవంతంగా చంపుతుందని వారు స్పష్టంగా నిరూపించారు.

రెండవది: అజాదిరచిటిన్..

జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ హెన్రిచ్ కు చెందిన శాస్త్రవేత్తలు 2011వ సంవత్సరంలో వేపలో అజాదిరచిటిన్ అనే రసాయనం ఉందని కనుగొన్నారు. వేప నూనెలో ఉండే ఈ రసాయనం తలకు అప్లై చేసిన 10 నుండి 15 నిమిషాల్లో తలలోని పేలను పూర్తిగా నిర్మూలిస్తుందని వారి పరిశోధనలు నిరూపించాయి.

మూడవది: నింబిడిన్

2014వ సంవత్సరంలో ఇండోనేషియాలోని యూనివర్సిటీ ఆఫ్ గడ్జా మడ శాస్త్రవేత్తలు వేపలో నింబిడిన్ అనే రసాయనాన్ని కనుగొన్నారు. ఈ నింబిడిన్ ప్యాంక్రియాస్ గ్రంథిలోని బీటా కణాలను ఉత్తేజపరిచి, ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను తగ్గిస్తుందని, తద్వారా షుగర్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుందని వెల్లడించారు. ఈ రసాయనం ఇన్సులిన్ ఉత్పత్తికి కూడా దోహదపడుతుంది.

నాల్గవది: నింబిడాల్

అమెరికాలోని రోస్వెల్ పార్క్ క్యాన్సర్ ఇన్స్టిట్యూషన్ శాస్త్రవేత్తలు 2014లో వేపలో నింబిడాల్ అనే రసాయనాన్ని గుర్తించారు. ఈ రసాయనం క్యాన్సర్ కణాలు వాటంతట అవే చనిపోయేలా (అపోప్టోసిస్) ప్రేరణ కలిగిస్తుందని, క్యాన్సర్ వృద్ధిని అదుపు చేయడానికి, తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుందని వారు నిరూపించారు.





ఈ నాలుగు రకాల పరిశోధనలు వేపలో ఉన్న ఔషధ గుణాలను, శక్తివంతమైన మెడిసిన్స్ లాగా ఇవి జబ్బులను తగ్గించడానికి పనికొస్తున్నాయని రుజువు చేశాయి.

వేపాకులతో ఎన్నో సమస్యలు దూరం..

పైన చెప్పిన ప్రయోజనాలతో పాటు, వేపను సాంప్రదాయకంగా అనేక ఇతర అవసరాలకు ఉపయోగిస్తారు. వేపాకు నీటిని ఎనిమాగా వాడితే పొట్టలోని పురుగులు నశిస్తాయి. వేపాకు పసరును గజ్జలు, చంకల్లో దురదలకు, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులకు రాస్తే ఉపశమనం లభిస్తుంది. వేప నూనెను సోరియాసిస్ ఉన్నవారు వాడితే పుండ్లు మానడానికి, దురదలు తగ్గడానికి, ఇన్ఫెక్షన్లు నివారించడానికి మంచిది. వేప ఆకులు తింటే కఫం తగ్గి, గొంతులోని ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వేపపుల్లతో పళ్లు తోముకుంటే నోటిలోని బ్యాక్టీరియాలు, లాలాజలంలోని హానికర క్రిములు చనిపోయి దంత ఆరోగ్యం మెరుగుపడుతుంది.

వ్యవసాయ రంగంలో కూడా వేపకు కీలక పాత్ర ఉంది. పంటలకు పురుగు మందులుగా, బియ్యంలో పురుగు పట్టకుండా వేపనూనె, వేపచెక్క, వేపాకు కషాయాలను ఉపయోగిస్తారు. ఇన్ని లాభాలను అందిస్తున్న వేప చెట్టుకు కృతజ్ఞతగా మన సంస్కృతిలో పసుపు రాసి, బొట్టు పెట్టి ప్రదక్షిణలు చేసే ఆచారం ఉంది. వేప ఔషధ గుణాలను తెలుసుకొని, అవసరమైనప్పుడు ఉపయోగించుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు.ఉదయాన్నే నాలుగు వేపాకుల ఇగుర్లు నేరుగా తినడం లేదా వేపాకుల నీటిని తాగడం మంచిది.. డైలీ తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.అయితే.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. వైద్యులను, ఆయుర్వేద నిపుణులను సంప్రదించడం మంచిది..

# మార్కెట్‌కు ఐటీ షాక్..

# 3 లక్షల కోట్ల సంపద ఆవిరి

స్టాక్ మార్కెట్ Stock Market



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. అమెరికాలో జనవరి నెలకు సంబంధించి అంచనాల కంటే మెరుగైన జాబ్స్ డేటా రావడం మన మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. మెరుగైన జాబ్స్ డేటా వల్ల ఇప్పట్లో ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీనికితోడు ఐటీ షేర్లను ఏఐ భయాలు వెంటాడాయి. ఇటీవల వరుస లాభాల వేళ గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమూ సూచీలపై ఒత్తిడి పడింది.

ఐటీ స్టాక్స్‌ను ఆంత్రోపిక్ భయాలు ఇంకా వెంటాడుతున్నాయి. దీనికితోడు అమెరికాలో వెలువడిన జాబ్స్ డేటా కూడా ఐటీ షేర్లపై ప్రభావం చూపింది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోతే అమెరికన్ కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకుంటాయి. దీనివల్ల మన ఐటీ కంపెనీలకు ఆర్డర్లు తగ్గుతాయి. ఈ నేపథ్యంలో నేడు ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ వంటి షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 5 శాతం మేర పతనమైంది. బీఎస్ఈలో మదుపర్ల సంపదగా భావించే నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3 లక్షల కోట్లు క్షీణించింది.

సెన్సెక్స్ ఉదయం 83,968.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,233.64) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 83,516.67 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 558.72 పాయింట్ల నష్టంతో 83,674.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 146.65 పాయింట్ల నష్టంతో 25,807.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.61గా ఉంది.
సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5064 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## అమెరికా - వెనెజువెలా నుంచి

# మరింత చమురు!





అమెరికా, వెనెజువెలా నుంచి ముడిచమురు కొనుగోళ్లు పెంచడాన్ని పరిశీలించాల్సిందిగా ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వరంగ రిఫైనరీ సంస్థలను ప్రభుత్వం కోరింది. తమతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా రష్యా చమురు కొనుగోలు చేయడాన్ని భారత్ నిలిపి వేయనుందని అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, టెండర్ల ద్వారా స్పాట్ మార్కెట్ నుంచి చమురు కొనుగోలు చేసే సమయంలో అమెరికా గ్రేడ్‌లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కోరినట్లు రిఫైనరీ వర్గాలు తెలిపాయి. వెనెజువెలా ముడిచమురు విషయంలోనూ ప్రభుత్వం ఇటువంటి సూచనే చేసినట్లు వెల్లడించాయి.

అధికారిక ప్రకటనైతే లేదు రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇంధన భద్రతకు ప్రాధాన్యమిస్తామని, దేశ అవసరాలకు అనుగుణంగా అవకాశం ఉన్న చోట కొనుగోలు చేస్తామనే మనదేశం వెల్లడించింది.

ఆ చమురు అనుకూలమేనా?
అమెరికా, వెనెజువెలా చమురు కొనుగోళ్ల విషయంలో భారత రిఫైనరీలకు పరిమితులు ఉన్నాయి. అమెరికా చమురు గ్రేడ్‌లలో తక్కువ గంధకం (సల్ఫర్) ఉంటుంది. అయితే భారత రిఫైనరీలు తమ యూనిట్లను మధ్యరకం చమురును శుద్ధి చేసేందుకు వీలుగా ఏర్పాటు చేశాయి. అందువల్ల అమెరికా చమురు ఎంతవరకు సరిపోతుందో చూడాల్సిందే. దీంతోపాటు చమురు రవాణా ఖర్చులూ అధికమవుతాయి. పశ్చిమ ఆఫ్రికా, కజకిస్థాన్ నుంచి అయితే ఖర్చు తగ్గుతుంది.

వెనెజువెలా ముడిచమురు నిల్వలను విక్రయించడంపై అమెరికా దృష్టి పెట్టింది. మనదేశం నుంచి ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం రిఫైనరీలు ఇటీవల 4 మిలియన్ బ్యారెళ్ల వెనెజువెలా ముడిచమురును దిగుమతి చేసుకున్నాయని సమాచారం.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు



**ముకలపల్లి,(సింగిడి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంములకలపల్లి మండలంలోస్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోయారు. బాలికలు భక్తిశ్రద్ధలతో శిరస్సుపై బోనాలను ఎత్తుకొని రాగా, బాలురు పోతురాజుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణ అంతా భక్తిపారవశ్యంతో, కోలాటాలు, నృత్యాలతో కోలాహలంగా మారింది.?ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిప్రధానోపాధ్యాయురాలు మడకం కమల కుమారి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను, పండుగల విశిష్టతను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు ఎంతో దోహద పడతాయని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుంచే మన ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ బోనాల వేడుకలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల నిర్వహణలో ఆచార్య బృందం సభ్యులు కళ్యాణి, ఉషారాణి, త్రివేణి, రామలక్ష్మి, పెద్దారామ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్లెలమడుగు-1 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం




**అశ్వాపురం, (సింగిడి):** అశ్వాపురం మండలం,మల్లెలమడుగు-1 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మచ్చ నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఉపసర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయుడు శ్యామసుందర్, అంగన్‌వాడీ టీచర్ రెడ్డి అరుణ, ఆశా వర్కర్ సుశీల, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ రెడ్డి అరుణ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు దేవుడిచ్చిన అమూల్యమైన వరమని అన్నారు. శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమని, జననం నుంచి ఆరు నెలల వయస్సు వచ్చే వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, రోగనిరోధక శక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో దోహదపడతాయని వివరించారు. డబ్బా పాల కంటే తల్లిపాలే శిశువుకు ఉత్తమమైన ఆహారమని పేర్కొంటూ లిలి"తల్లిపాలు ముద్దు --డబ్బా పాలు వద్దు"లిలి అనే నినాదంతో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాలని, శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం తల్లులకు పలు సూచనలు అందజేశారు.

## మొండికుంట ప్రాథమిక పాఠశాలలో బాలసభ

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ సహకారం: సర్పంచ్ మర్రి సంధ్య



**అశ్వాపురం, (సింగిడి):**మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ లోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల ఆధ్వర్యంలో బాలసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ బాలసభల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావం పెంపొందుతాయని అన్నారు. బాలసభలో విద్యార్థుల నుంచే బాల అధ్యక్షుడు, బాల కార్యదర్శిని ఎన్నుకోవడం ద్వారా పాఠశాల, గ్రామానికి సంబంధించిన సమస్యలను విద్యార్థులే గుర్తించి బాలసభలో ప్రస్తావించాలని సూచించారు. ఆ సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువస్తే గ్రామసభలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బాలసభ అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన జాతీయ కార్యదర్శిని కలిసిన అమరచింత జన సైనికులు

**అమరచింత, (సింగిడి):**జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తల్లూరిని అమరచింత జనసేన మండల నాయకులు వీధ భార్గవ్, ఆనంద్, పవన్, గోపి కలిశారు. శనివారం పాలమూరులో జరిగిన జన అభ్యుదయ గర్జన మహాసభకు శ్రీరామ్ తల్లూరి రాగా ఆయనను మర్యాదపూర్వకంగా జనసైనికులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యాప్తంగా జన సేన పార్టీని విస్తరించాలని సూచించారు. జన సైనికులు ప్రజా సమస్యల పట్ల స్పందించి ఎప్పటికప్పుడు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అమరచింత ఆత్మకూరు మండలాల్లో జనసైనికులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివ, పండు, శ్రావణ్ కుమార్,అంజి జన సైనికులు పాల్గొన్నారు.



## మూకమామిడి పంచాయతీని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే జారె





**ములకలపల్లి, (సింగిడి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముఖామమిడి పంచా యతీ నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శనివారం గడుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మూకమామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పంచాయతీలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించడం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ని శాసనసభ హామీల అమలు కమిటీ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించినందుకు సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం పంచా యితీ పరిధిలో పలు సమస్యలు వివరిస్తూ గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీలు ఏకలవ్య పాఠశాల సమస్య మూకమామిడి ప్రాజెక్ట్ కు సీతారామ కాలువ నీళ్లు వదలాలి అని ప్రాజెక్ట్ కుడి,ఎడమ కాలువలు బాగు చేయాలని అలాగే మూకమామిడి పంచాయతీ గ్రామాలలో అనేక విధమైన సమస్యలను సర్పంచ్ ఎమ్మెల్యే కి వివరించారు. వెంటనే అన్ని సమస్యల మీద ప్రతి శాఖ అధికారులతో మాట్లాడి త్వరగా మంజూరు చేయాలని అధికారులకు తెలిపారు. ప్రతి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మూకమామిడి గ్రామంలో ప్రజలకు,విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులకు ఇంటర్నెట్ సౌకర్యం లేక ఇబ్బందికరంగా ఉందని సమస్యను తీర్చాలని చెప్పడంతో వెంటనే సంబంధిత సిగ్నల్ టవర్ కంపెనీ యజమానులతో మాట్లాడడం టవర్ కు అనుమతి ఇవ్వడం జరిగింది. మూకమామిడి రామాలయం గుడికి ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి ఇంజనీరింగ్ అధికారులను పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామాలలో గ్రావెల్ రోడ్లు,రైతు పొలాలకు వెళ్లడానికి రోడ్లు ఏర్పాటు చేయాలని తెలపగా. త్వరలో ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా కలిసి గ్రామాలను అభివృద్ధి చేయాలని. ఎన్నికలు శాశ్వతం కాదు గ్రామాల అభివృద్ధి ముఖ్యమని మంచి చేస్తే ప్రజలు శ్వాసితంగా గుర్తుంచుకుంటారని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని అన్నారు. మూకమామిడి పంచాయతీలో సమస్యలపై పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావటం సంతోషకర విషయం అని ఇలానే కలిసి పనిచేయాలని అన్నారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందే విధంగా చూడాలని. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. త్వరలో మూకమామిడి ప్రాజెక్టు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల పర్యటక కేంద్రంగా అభివృద్ధి కాబోతుందని రాష్ట్రంలోనే సందర్శకుల కు ప్రకృతి ప్రేమికులకు గొప్ప ఆహ్లాదకరమైన పర్యటక కేంద్రంగా మూకమామిడి ప్రాజెక్ట్ మారుతుంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలో పింఛన్ రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు పథకాలు ప్రారంభం కాబోతున్నాయి తెలిపారు. సమస్యలు తెలిపిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసినందుకు ఎమ్మెల్యే కి సర్పంచ్,నాయకులు మరియు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,తమ్మిశెట్టి శీను,వట్టం శీను,సున్నం వీరస్వామి ,పైదా కోటేష్,కాక బాబురావు,సోడే రాంబాబు,కుంజ నాగేంద్ర,సున్నం నాగేంద్రబాబు,కేసరి రాంబాబు,ఊకె వరుణ్,సున్నం నాగరాజు,మెచ్చా రవి,సవలం బాబు,సవలం కృష్ణయ్య,కేసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, (సింగిడి):** గోదావరి వరదల ఉధృతి నేపథ్యంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజరా,రామచంద్రాపురం గ్రామాల్లోని వరద ప్రభావితప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వరద పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సహాయక కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి ప్రజలకు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం వరద బాధితులకు అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మెడికల్ కళాశాలకు పెద్ది పేరు పెట్టాలి: సీపీఐ డిమాండ్



**నల్లబెల్లి, (సింగిడి):**నర్సంపేట మెడికల్ కళాశాలకు దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేరును నామకరణం చేయాలని సీపీఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కళాశాల మంజూరు చేయించడంతో పాటు నిర్మాణ పనులు పూర్తయ్యేలా పెద్ది సుదర్శన్ రెడ్డి విశేష కృషి చేశారని అన్నారు. ప్రజాప్రయోజనాల కోసం నిరంతరం పనిచేసిన ఆయన సేవలకు గుర్తింపుగా మెడికల్ కళాశాలకు ఆయన పేరును పెట్టడం సముచితమని పేర్కొన్నారు. రాజకీయాల్లో సిద్ధాంతాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ తాను నమ్మిన భావజాలం కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని, నర్సంపేట ప్రాంతంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో పెద్ది సీపీఐతో సమన్వయంతో పనిచేశారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీమరవలేరని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం అన్ని రాజకీయ పార్టీలను కలచివేసిందని, ఆయన అంతిమయాత్రలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం ఆయనపై ఉన్న అభిమానానికి నిదర్శనమని చెప్పారు. అధికార లాంఛనాలతోఅంత్యక్రియలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇదే గౌరవంతో నర్సంపేట మెడికల్ కళాశాలకు ఆయన పేరును ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావును త్వరలో కలుస్తామని తెలిపారు. అనంతరం పెద్ది కుటుంబ సభ్యులకు సీపీఐ జిల్లా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు మామిండ్ల పెద్ద ఐలయ్య, పరికి కోర్నేలు, మనుగొండ ప్రసాద్, కనకం సాల్మన్, ఓదెల రవి, కొనుకటి రమేష్, కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లయ్య, బద్రూ తదితరులు పాల్గొన్నారు

## 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

అఖిలపక్ష పార్టీలు, ఆదివాసి సంఘాల పిలుపు.




**గుండాల, (సింగిడి):** ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీలు, ఆదివాసి కుల సంఘాలు శనివారం గుండాల మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా ట్రైబల్ ఫోరం (ఏఐటీఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) జిల్లా అధ్యక్షుడు వాగబోయిన చంద్రయ్య దొర మాట్లాడుతూ, 1982 ఆగస్టు 9న జెనీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఆదివాసీలకు సంబంధించిన తొలి కార్యవర్గ సమావేశం జరిగిన సందర్భంగా, 1994నుంచి ప్రతి ఏడాది ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గుండాలలో జరిగే వేడుకల్లో పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదివాసీల రక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టం, పీసా చట్టాలను సమర్థంగా అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో హరితహారం, ఓపెన్‌కాస్ట్ గనుల పేరుతో అనేక మంది ఆదివాసీల భూములను సరైన పరిహారం లేకుండా స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. జీవో నెం. 3 అమలుతో అనేక మంది ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని, ఆ జీవోను రద్దు చేయడం వల్ల ఆదివాసి యువత తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏల్లో కూడా గిరిజనేతరుల ఆధిపత్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల అస్తిత్వం, రాజ్యాంగబద్ధ హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసి ప్రజలు, విద్యార్థులు, యువత, మేధావులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు గోవింద నరసింహారావు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు పర్శిక రవి, గడ్డం లాలయ్య, కాంగ్రెస్ నాయకుడు ఈసం పాపారావు, బీఆర్ఎస్ నాయకుడు తెల్లం భాస్కర్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు కొమరం శాంతయ్య, తెల్లం రాజు, ఏఎస్పీ నాయకులు పునెం రమణబాబు, కల్తీ లక్ష్మణ్, బీజేపీ నాయకుడు సోలం సతీష్, ఆలిండియా ట్రైబల్‌ఫోరం రాష్ట్రనాయకుడు ఈసం కృష్ణ పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబానికి అండగా..

మృతి చెందిన మున్సిపల్ కార్మికుడి భార్యకు రూ.20 వేల ఆర్థికసాయం

**మెట్‌పల్లి, (సింగిడి):**మెట్‌పల్లి మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేస్తున్న కాంపెల్లి పోచయ్య (57) ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా స్థానిక ప్రజాప్రతినిధులు, తోటి కార్మికులు నిలిచారు. శనివారం మృతుడి నివాసానికి వెళ్లిన మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, పోచయ్య భార్య లక్ష్మికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మిక సంఘం, తోటి కార్మికులు కలిసి మరో రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ సంఘీభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ జవాన్ ముజీబ్, నరేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉస్మాన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, అనిల్, యు. శ్రీను, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాల గ్రామసభ..

హరిత గ్రామం లక్ష్యంగా
ప్రతి ఇంటా మొక్క నాటాలి




**అశ్వాపురం,(సింగిడి):**తుమ్మలగూడెం గ్రామపం చాయతీ పరిధిలోని కొమ్ముగూడెం ప్రాంగణంలో శనివారం సర్పంచ్ కుంజ జాన్, ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ ఆధ్వర్యంలో బాల గ్రామసభతో పాటు మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజ జాన్, ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ మాట్లాడుతూ భావి భారత పౌరులైన చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలనిపిలుపు నిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన చిన్నారులకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, చిన్నారులతో కలిసి పంచాయతీ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఇంటా మొక్కలు నాటాలని గ్రామసభలో తీర్మానించారు. అలాగే బాల గ్రామసభలో పిల్లల విద్య, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, సమగ్ర వికాసానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.



## నల్లబెల్లికి రెగ్యులర్ ఎంపీడీవోను నియమించాలి

జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్టులో విజ్ఞాపన.



**నల్లబెల్లి, (సింగిడి)::** నల్లబెల్లి మండలానికి రెగ్యులర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)ను వెంటనే నియమించాలని కోరుతూ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక ఉద్యమ నేత బట్టు సాంబయ్య శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞాపన పత్రం పంపించారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్‌లో ఈ విజ్ఞాపనను పంపించారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ.. 29 గ్రామపంచాయతీలు, 37,909 మంది జనాభా కలిగిన నల్లబెల్లి మండలానికి చాలాకాలంగా రెగ్యులర్ ఎంపీడీవో లేకపోవడం వల్ల ప్రజలు వివిధ ప్రభుత్వ సేవ లు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారని తెలిపారు. పరిపాలనా వ్యవహారాల్లో జాప్యం చోటు చేసుకోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేద న్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు జిల్లాఅధికారుల దృష్టికి తీసుకె ళ్లినా ఇప్పటివరకు శాశ్వత నియామకం జరగలేదని పేర్కొ న్నారు. మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెం టనే రెగ్యులర్ ఎంపీడీవోను నియమించి పరిపాలనను గాడిలో పెట్టాల ని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థా నిక సబ్ పోస్టుమాస్టర్ (ఎస్‌పీఎం) అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

జాదరావుపేటలో పారిశుధ్య పనులు



**కాటారం, (సింగిడి):** కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామపంచాయతీలో వర్షాకాల వ్యాధుల నివార ణకు ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం విస్తృత పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో పెరిగిన అవాంఛిత మొక్కలను నిర్మూలించేందుకు ప్రత్యేక నివారణ ద్రావణాన్ని పిచికారీ చేశారు. అలాగే మురుగు కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి పారిశుధ్య కార్మికులతో శుభ్రపరి చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి సువర్ణ--రమేష్, ఉపసర్పంచ్ కోట అశోక్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఐదో వార్డు సభ్యుడు దుర్గం అజయ్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పా ల్గొన్నారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ పారిశుధ్యానికి సహకరించాలని ప్రజాప్రతినిధులు సూచించారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు సీఎం క్షమాపణ చెప్పాలి..

బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్

**కాటారం, (సింగిడి)::**తెలంగాణ ఇంజనీరింగ్ విద్యార్థులను "క్రిమినల్ వేస్ట్" అంటూ అవమానించినరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణచెప్పాలి అని బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ డిమాండ్‌చేశారు. విద్యార్థుల గౌరవాన్ని కించపరిచేలా సీఎం మాట్లాడటం సిగ్గు చేటుఅన్నారు. విద్యార్థులను అవమానించేలా సీఎం చేసిన వ్యాఖ్యలను వెంటనేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై నమోదైన కేసులు, నిర్బంధచర్యలను వెంటనే తొలగించాలని రంజిత్ కుమార్ పేర్కొన్నారు.

ప్రభాతవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
సోమవారం
3-8-2026

## గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన భాజపా జిల్లా అధ్యక్షుడు



**అశ్వాపురం, (సింగిడి):**గోదావరి వరదల ప్రభావంతో నష్టపోయిన అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లి, ఆనందపురం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వరదల కారణంగా వ్యవసాయ పొలాల్లో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరదల వల్ల పంటలకు జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని, బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణమే అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోతు వెంకన్న, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొడియం బాలరాజు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు యంపల్ల సిద్ధారెడ్డి, అశ్వాపురం మండల అధ్యక్షుడు ఉమా సుధాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గోసుల రాములు, జంగిలి వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మండల అధ్యక్షుడు బీరక సాయి శ్రీను, ఆశా శ్రీనివాసరావు, ముత్యాల వంశీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కక్కిరాల రత్నాకర్ రావు మరణం

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, (సింగిడి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కక్కిరాల రత్నాకర్ రావు మరణం పార్టీకి తీరని లోటని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ సోదరుడైన రత్నాకర్ రావు శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె వెంటనే వారి నివాసానికి చేరుకుని, సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి జలగం ప్రసాద్ హయాంలో కాంగ్రెస్ పార్టీకి రత్నాకర్ రావు అందించిన విశేష సేవలకు గుర్తుగా ఆయన భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చిన్నశెట్టి చిట్టిబాబు, పగడల రాంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్, పాందేటి పెద్ద వెంకటేశ్వర రావు, పిట్టల శ్రీను, చిన్నశెట్టి గోపి, జి. నాగరాజు, దేవయ్య, అయ్యప్ప, జెట్టి వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశనేశ్వర స్వామికి వైభవంగా తిలతైల అభిషేక పూజలు..



**బిజినపల్లి (సింగిడి)::**శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాడ మాసం క్రిష్ణ పక్షం తదియ,చవితి శనివారం దైవనక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య వైభవంగా జరిగాయి. శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి. సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకర చారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సంతకాల సేకరణ



**కోదాడ, (సింగిడి):**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అనంతగిరి మండల బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు ఆలేటి సాయికృష్ణ ఆధ్వర్యంలో అనురాగ్ కళాశాలలో శనివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా కోదాడ అసెంబ్లీ కన్వీనర్ ఏపూరి గణేష్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల నడ్డి విరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**కుత్బుల్లాపూర్, (సింగిడి)::** అనేక సంవత్సరాలుగా జీవనోపాధి కోసం రోడ్డు పక్కన చిన్నపాటి వ్యాపా రాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న నిరుపేద వీధి వ్యాపారుల జీవనాధారాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చిన్న వ్యాపార సముదాయాలను కూల్చివేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం టి ఎస్ ఐ ఐ సి కాలనీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు ఉన్న వీధి వ్యాపార సముదాయాలను సిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తుండగా,



వెంటనే పుప్పాల భాస్కర్ సంఘటన స్థలానికి చేరుకుని అధికారులను నిలదీశారు. అనంతరం ఈ విషయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, స్థానికంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కనీసం రెండు వారాల పాటు కూల్చివేతలను నిలివి వేసి, వీధి వ్యాపారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి, తాత్కాలికంగా కూల్చివేతలను నిలిపివేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, ఇస్మాయిల్, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెల్లవారుజామున కూరగాయల మార్కెట్లో ఉద్రిక్తత..

పాత మార్కెట్ గదుల కూల్చి వేత పై అఖిలపక్ష ఆందోళన





**ఇల్లందు. (సింగిడి)::** పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ గదులను అక్రమశీగా ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతకు అధికారులు సిద్ధం కావడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణంతో నిండిపోయింది. శనివారం తెల్లవారుజామున మున్సిపల్ అధికారులు పోలీసు సిబ్బందితో బుల్డోజర్లను తీసుకొని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చేరుకోని, సొంతగా నిర్మించుకున్న కూరగాయల దుకాణాలు తోపాటు, అక్రమంగా నిర్మించిన షెడ్లు గదులను కూల్చివేత ప్రారంభించారు. ఈ విషయం తెలుసుకున్న గతంలో ఇక్కడ కూరగాయల వ్యాపారం చేసిన వ్యాపారస్తులు అఖిలపక్ష నాయకులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని కూల్చివేయడం ఏంటని వారితో వాగ్వాదానికి దిగారు. దాదాపు 50 ఏళ్లకు పైగా ఇక్కడ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వీటిలో చాలామంది సొంత దుకాణాలు ఉన్నాయని వాటిని సైతం ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేయటమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన మార్కెట్ ఏర్పాటు చేసినప్పటికీ వ్యాపారాలు మందకోడిగా ఉన్నాయని ముందుగా ఉన్న దుకాణాల్లోకి గిరాకీ ఉంటుందని లోనికి వెళ్లే కొలది కనీసం రోజుకు వంద రూపాయలు కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందని అక్కడికి వచ్చిన మున్సిపల్ సిబ్బంది పోలీసులకు వారు ఇబ్బందులు తెలియజేశారు. క్షణమే కూల్చివేయథాలు నిలిపివేయాలని ఇక్కడున్న దుకాణాలన్నింటికీ మున్సిపల్ శాఖకు ఇంటి పన్నులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. టి పరిస్థితిలో కూల్చివేత కొనసాగించవద్దని అఖిలపక్షం అడ్డుకోవడంతో రెండు రోజుల వరకు గడువు ఇస్తున్నామని ఈలోగా సొంతగా కూల్చివేయటము చేసుకోవాలని లేనిపక్షంలో తామే తీసివేస్తామంటూ మున్సిపల్ అధికారులు వారికి సమాధానం చెప్పి వెళ్ళిపోయారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అబ్దుల్ నబీ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, ఎస్కె ఖాదర్, కూల్చి వేతను ఆపు చేశారు. బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు, గ్రంథాలయ జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, బీజేపీ నేతలు మావునూరి మాధవ్,గోపాలకృష్ణ కూరగాయల వ్యాపారులు గౌస్,జాని,ఖాజా, రాజేష్,ఖాదర్,తదితరులు పాల్గొని మార్కెట్ కూల్చివేత ను తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ అధికారులు కు పోలీసులు బందోబస్తు తో కూల్చివేత ను తీవ్రంగా వ్యతిరేకించారు.

### ఖాళీగా ఉన్న టీజీ వైద్య విధాన పరిషత్ కమిషనర్ పదవికి

## పూర్తిస్థాయి అధికారిని నియమించాలి

పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల మూడు నెలల వేతనాలు చెల్లించాలి.

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి సురేష్

**అమరచింత, (సింగిడి):** పదవి విరమణతో రెండు నెలలుగా ఖాళీగా ఉన్న తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ ను తక్షణమే నియమించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట టీవీవీపి కమిషనర్ ను నియమించాలని, పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ:- తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ గా ఉన్న డాక్టర్ అజయ్ కుమార్ పదవి విరమణ చేసి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ కమిషనర్ పదవికి పూర్తిస్థాయి అధికారిని నియమించకపోవడం చేత ఉద్యోగుల సిబ్బంది సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నడుస్తున్న ఏజెన్సీల మూడు సంవత్సరాల కాల వ్యవధి ముగిసి ఏడాది గడిచిపోతున్న కొత్త టెండర్ల ప్రక్రియ నేటికీ ప్రారంభించ లేదని పాత ఏజెన్సీలకే అనుమతులు పెంచడం చేత కార్మికులు తీవ్రమైన ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వము ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగులుగా మాదిరిగా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి కూడా ఒకటవ తేదీన వేతనాలు



చెల్లిస్తామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో మాత్రం పారిశుద్ధ్య కార్మికులకు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీల నిర్వాహకులను అడుగుతే మా ఏజెన్సీల సమయం అయిపోయిందని దాటవేస్తూ కార్మికులను తీవ్రమైన వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 పెంచే విధంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు పార్వతమ్మ చెన్నమ్మ, బాలకిష్టమ్మ, ఎండి. మైనుద్దీన్, సత్తార్ శ్రీకాంత్, బాలరాజ్,శైలజ, బాలకృష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 10న జైల్ భరో విజయవంతం చేయాలి

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి లాల్మియా



**వైరా, (సింగిడి)::** కేంద్ర ప్రభుత్వరైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరగనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ లాల్ మియా పిలుపునిచ్చారు. వైరా విక్రమ్ భవన్లో శనివారం ఆ పార్టీ వైరా మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుందని, రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ కూలీలు, ఆటో కార్మికులకు ప్రకటించిన పెన్షన్ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న రైతులపై నమోదుచేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. నీట్ పేపర్ లీకేజ్ పై ఢిల్లీలో జంతర్ మంతర్ పాల్గొన్న విద్యార్థులపై వేధింపు కేసులు, అక్రమ అరెస్టులను నిలిపివేయాలని, రైతాంగ సమస్యల పరిష్కారం, పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగంలో కార్పొరేట్ జోక్యాన్ని అరికట్టాలని, తదితర డిమాండ్ల సాధన కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాల్లో రైతులు,వ్యవసాయ కూలీలు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు, అఖిలభారత ఐక్య రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు, మండల నాయకులు కుదురుపాక దరగయ్య, బెజవాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీ టెక్నాలజీతో వాటర్ ట్యాంక్ పరిశుభ్రత

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

**కల్వకుర్తి (సింగిడి):**తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోని బాల్సుల పల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాత్లావత్ విజయదాసు, డిప్యూటీ సర్పంచ్ మూడవత్ అగ్గిరామ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆ రోగ్యకరమైన



తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను ప్రజలు కోరారు.

## 7 వరకు ప్రపంచ తల్లి వారోత్సవాలు



**కామారెడ్డిప్రతినిధి, (సింగిడి)::**జిల్లాలో ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్స వాలు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు జి ల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంవ త్సరం తల్లి పాల వారోత్సవాల యొక్క నేపథ్యం " "స్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు -- ఫలితా లనిస్తున్న చర్యలను మరింత బలో పేతం చేయడం" తో తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పాలిచ్చే తల్లులకు అవసరమైన మద్దతు అందించడం, అనుబంధ పోషకహార పద్ధతులను మెరుగు పరచడం, గృహ సందర్శన ద్వారా అవగాహన వంటి కార్యక్రమాలను అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రసవం అయిన వెంటనే పసుపు రంగులో వచ్చే ముర్రు పాలు అత్యంత పుష్టికరమైనవని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు మాత్రమే పట్టే విదంగా కుటుంబ సభ్యులు బాధ్యత తెసుకోవాలని, బిడ్డ యవసు 6 నెలలు వచ్చే వరకు కేవలం తల్లి పాలే పట్టాలని, తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా అని, తల్లి పాలు బిడ్డను విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి కాపాడ తాయి అని, బిడ్డకు తల్లి పాలు తాగించడం వల్ల తల్లులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని అలాగే తల్లి బిడ్డల మధ్య ప్రేమ అప్యయత పెరుగుతాయి అని అనేక అంశాల గురుంచి గర్భిణి, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం.. సంక్షేమ అంశాలపై సమీక్ష



**కామారెడ్డిప్రతినిధి, (సింగిడి):**జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన శనివారం ఐడీఓసీ కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు, దివ్యాంగుల సమస్యల పరిష్కా రంపై అధికారులు, దివ్యాంగుల సంఘం ప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హాస్టళ్లు, ప్రభుత్వ విద్యా సంస్థలకు నాణ్యమైన స్టీమ్ రైస్, గ్యాస్ సిలిండర్ల సరఫరా, దివ్యాం గులకు రిజర్వేషన్ ప్రకారం చౌక ధరల దుకాణాల కేటాయింపు, ఈ-కేవైసీ సమస్యలు, నిత్యావసర సరుకుల పంపిణీ, దీపం పథకం అమలుపై చర్చించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని, ఈ-కేవైసీ సమస్యల ను వెంటనే పరిష్కరించి అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజ నాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమా వేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, ట్రైనీ కలెక్టర్ రవితేజ, డీఎం శ్రీకాంత్, రవీందర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధి కారులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదవాలి: సర్పంచ్ యట్ల రామదాస్...



**దమ్మపేట, (సింగిడి)::** మండల పరిధిలోని పెద్దగొల్ల గూడెం ఏహెచ్ఎస్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, దుస్తులు, మరియు షూస్ పంపిణీ చేశారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యట్ల రామదాసు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామదాసు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను, ప్రోత్సాహకాలను సద్విని యోగం చేసుకుని చదువులో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పాఠశాల సిబ్బంది కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) చంద్రకళ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యావసరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికీ వస్తువులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ముత్యాలరావు, సరిత, ఇతర ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు అబ్దుల్ రెహమాన్

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

**వైరా, (సింగిడి):**సీపీఎం సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్ ఆదర్శ కమ్యూనిస్టు అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కొనియాడారు. కుటుంబ సభ్యులను శనివారం వైరా మండలం పాలడుగు గ్రామంలోని వారి నివా సానికి వెళ్లి పరామర్శించారు. ఆయన కుమారులతో మాట్లాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెహమాన్ పార్టీ అభివృద్ధికి, ప్రజా ఉద్యమాలకు చేసిన సేవలు చిరస్మరణీ యమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మండల సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, శాఖ కార్యదర్శి షేక్ మజీద్ బి, షేక్ మౌలాలి, షేక్ రెహానా, షేక్ సైనా బీ, శ్రీరామనేని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగ ఉపాధ్యక్షుడిగా దారా ధీరజ్



**కొత్తగూడెం, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన దారా ధీరజ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఆయనకు నియామ క పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, యువజన విభాగ అధ్యక్షులు శిరూప అనిల్, సెక్రటరీ ఉప్పల చంద్రశేఖర్, ట్రెజరర్ సోమిశెట్టి పవన్ కుమార్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ చేతుల మీదుగా ధీరజ్ ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దారా ధీరజ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య యువజనులను ఏకం చేస్తూ, వైశ్య సమాజ అభివృద్ధికి మరియు యువత సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన ఆకాంక్షించారు. ధీరజ్ నియామకం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మరియు యువజన విభాగం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తగూడెం జీఎం సీహెచ్ వెంకటరమణకు టీబీజీకేఎస్ ఘన సన్మానం



**కొత్తగూడెం, (సింగిడి):** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా కార్పొరేట్ కార్యాలయంలో ఆయనను పొన్నాడ, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎం వెంకటరమణ యూనియన్ నాయకులను ఆత్మీయంగా పలకరించి మాట్లాడారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ... జీఎం వెంకటరమణ సమర్థవంతమైన నాయకత్వంలో కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, సంస్థ అభివృద్ధిలో ఏరియా అగ్రస్థానంలో నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు బోరింగ్ శంకర్, కాగితపు విజయ్, గిన్నారపు మహేందర్, మాదాసు ఈశ్వరరావు, ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రాజేష్, కిష్టారం పిట్ సెక్రటరీ కే ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. అలాగే ఆరే దివ్య, అనుదీప్, ఎన్. శంకర్, దేవ్ సింగ్, కిరణ్ కుమార్, గంధమల్ల దుర్గ, తిరుపతి, విద్యాసాగర్, రంజిత్, రాజ్ కుమార్ తదితర నాయకులు, ప్రతినిధులు ఈ సన్మాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో నాయకత్వ

## లక్షణాలను వెలికి తీయాలి

### ఆర్యభట్ట స్కూల్ చైర్మన్ మధుకర్ రెడ్డి



**తొర్రూర్, (సింగిడి):** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను వెలికి తీసి వారిని బావి భారత పౌరులుగాతీర్చిదిద్దాలని ఆర్యభట్ట స్కూల్ చైర్మన్ నెలకుర్తి మధుకర్ రెడ్డిఅన్నా రు. శనివారం పట్టణంలోని ఆర్యభట్ట సీబీఎస్సీ స్కూల్లోవిద్యా ర్థుల్లో సృజనాత్మకత, సాంస్కృతిక విలువలు, నాయకత్వ లక్షణాలు మరియుప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో మెహందీ కార్యక్రమం మరియుస్కూల్ కాబినెట్ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. మెహందీ కార్యక్ర మంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని అందమైన మెహందీడి జైన్లతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి,సంప్ర దాయాల విశిష్టతను ఉపాధ్యా యులు విద్యార్థులకు వివరించారు. అనం తరంవి ద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయు తమైన ఆలోచన, ప్రజాస్వామ్యవి లువలను పెంపొందించేందుకు స్కూల్ కాబినెట్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొని తమ ఓటు హక్కునువినియోగించి విద్యార్థి నాయకు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలకు పాఠశాల చైర్మన్ నెలకుర్తి మధుకర్ రెడ్డి ముఖ్య అతిథిగాహాజరై, విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ నైపుణ్యాలు, బాధ్యతాయుత మైనపౌరసత్వ భావనను అలవర్చుకోవాలని సూచించారు.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ సామర్థ్యం, సేవాభావం, ప్రజాస్వా మ్యవిలువలు మరియు జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్రపోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### లోతట్టు ప్రాంతాల ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

### బాధితులను పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శనివారం 42వ డివిజన్లోని చంద్రశేఖర్ కాలనీలో ఇవల ఎడతెరిపిలేని వర్షం కారణంగా షేక్ ఫిరోజ్ ఇల్లు కూలిపోవడంతో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడితే అధికారులకు, స్థానిక కార్పొరేటర్లకు సంప్రదించాలని కోరారు. సంబంధిత అధికారులు సైతం లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అనంతరం నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బెల్లాల్ శశాంక్, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు



# దమ్మపేట అర్బన్ కాలనీలో "నరక" ప్రాయణం..!

### బురదమయంగా మారిన రోడ్లు అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి
### పాలకులు మారుతున్న మారని కాలనీ రాత... మండిపడుతున్న ప్రజలు..

**దమ్మపేట, (సింగిడి):** స్థానిక అర్బన్ కాలనీలోని ప్రధాన రహదారి ప్రస్తుతం అధ్వాన్నంగా తయారై, బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. కాస్త వర్షం పడితే చాలు, ఈ రోడ్డుపై నడవడం దేవుడెరుగు.. కనీసం అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. వీధుల నిండా బురద గుంటలు రోడ్డుపై వాహనాల టైర్ల గుర్తులు లోతైన కందకాలుగా మారి, నీరు నిలిచిపోయింది. కాలనీవాసులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలు ఈ దారి గుండా వెళ్లాలంటే ప్రాణాలు గుప్పి ట్లో పెట్టుకోవాల్సి వస్తోంది. నిత్యం వాహనదారులు ఇక్కడ జారిపడి గాయాలపాలవుతున్నారు. నివాస ప్రాంతాల మధ్యలో ఇలాంటి రోడ్డు ఉండటం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం కూడా ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల అలసత్వంపై ఆగ్రహం"**

ఓట్ల సమయంలో హామీలు గుప్పించే నాయకులు, సమస్యలు పరిష్కరించ మంటే మాత్రం మొహం చాటేస్తున్నా రు" అని కాలనీవాసులు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. అధికా రులకు, ప్రజాప్రతినిధులకు పలు మార్లు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని, వారి నిర్లక్ష్యా నికి ఈ రోడ్డే సజీవ సాక్ష్యమని మండిపడుతున్నారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి!**

ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ఇకనైనా తమ కుంభకర్ణ నిద్ర వీడి, తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అర్బన్ కాలనీ రహదారికి శాశ్వత పరిష్కారంగా వెంటనే సీసీ రోడ్డు లేదా బీటీ రోడ్డు



నిర్మించి, తమ ఇబ్బం దులను తొలగించాలని, లేనిపక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన లు చేపడ తామని కాలనీ ప్రజలు హెచ్చ రిస్తున్నారు.

## జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షల అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ

### సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కట్టా సతీష్

**కొత్తగూడెం, (సింగిడి):** :సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కట్టా సతీష్ ఆ ధ్వర్యంలో శనివారం జిల్లా గ్రంథా లయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపు లేటి వీరబాబు, జిల్లా గ్రంథాలయ లైబ్రేరియన్ మణి మృదుల, ఆర్ఎల్డి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ పృథ్వి నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలను అందజేశారు. ఈ సంద ర్భంగా పోటీ పరీక్షలకు కష్టపడి సిద్ధమై ఉన్నత లక్ష్యాలను సాధించా లని విద్యార్థులకు సూచించారు. అనంతరం చంద్రుగొండ మండలం రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు



పసుపులేటి వీరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నోట్‌బుక్ పంపిణీ కార్యక్రమానికి కట్టా సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని మార్చగల గొప్ప ఆయుధమని అన్నారు. పేద విద్యా



ర్థులకు విద్య అందించడం నిజమైన సామాజిక సేవ అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్డి స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ పృథ్వి నాయక్, బీజీపీఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రామచం ద్ర, ఉపాధ్యాయులు బాలా జీ, సంధ్యారాణి, డి. సంపత్, పాఠ శాల సిబ్బంది, విద్యార్థులు, నాయ కులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మెలగాలి

### స్వామి వారిని దర్శించుకున్న ఎంపి మల్లురవి

**కల్వకుర్తి (సింగిడి):** సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవచింతన భక్తి మార్గంలో నడిస్తే మనసుకు ప్రశాంతత దైవ అనుగ్రహం లభిస్తాయని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహా యాగం కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాల ప్రదక్షణ చేశారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు తీసుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోని మానవులందరూ సుఖ సంతోషాలతో జీవించడంతోపాటు అన్నదాతలు బాగా పంటలు పండిం చేందుకు వర్షం కురియాలనే లక్ష్యంతో సమాజం బాగుండాలనే తపనతో నిర్వహిస్తున్న యాగం ఎంతో గొప్పది అని చెప్పారు. దైవం కరుణిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. విశ్వంలోని సమస్త ప్రజల కర్మలను రోగాలను మానసిక దౌర్భాల్యాన్ని తొలగించి పాడి పంటలు సమృ ద్ధిగా రండి అందరూ అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో జీవించాలని ఎంపి మల్లురవి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ కాలచక్రం, విష్ణు పంచా యతనం ఆయుత చండీ, అతిరుద్ర హోమాలు యాగాలు వివిధ కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. అందరి బాబు కోసం శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగం ఫలితం ఇవ్వాలని అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. వేకువ జామున ప్రత్యేక పూజలు నవగ్రహ, నక్షత్ర, సరస్వతి పూజలు జపాలు పారాయణ హోమాలు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ విశేష హోమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని హోమం ఆచరించారు.



సాయంత్రం శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవోపేతంగ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పటిస్తున్న వేద ఘోష కల్వకుర్తి ప్రాంతంలో భక్తి భావాన్ని పెంచుతుంది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనందకుమార్ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, కాయతి విజయ్ కుమార్ రెడ్డి, పుస్తకాల రాహుల్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఇరుకుల రామకృష్ణ, గణేష్,చిం తల రవి, చంద్రకుమార్, హకీం రాజేష్, శ్రీరాములు, మాచిపెద్ది శివకుమార్, కొండూరు గోవర్ధన్, కల్వ మనోహర్, యాగ నిర్వాహకులు బీచని బాలకృష్ణ, జూలూరు ప్రకాష్, పోలా సురేందర్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుబ్బ వెంకటేష్, మురళి, శ్రీధర్, కొండూరు కృష్ణయ్య, గోవిందు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ జిల్లా ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు

**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** ప్ర పంచ తల్లిపాల వారో త్సవాలసందర్భంగా బోధన్ జిల్లా ఆసుప త్రిలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విద్య ఆధ్వర్యంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, వైద్య సిబ్బందికి తల్లిపాల ప్రయోజ నాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్య మాట్లాడుతూ శిశువు జన్మించిన తొలి గంటలోపే ముర్రుపాలు త్రాగించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. తల్లి పాలు పిల్లల్లో సహజ రోగనిరోధక శక్తిని అందించి అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత పౌష్టికాహారంతో పాటు తల్లిపాలను అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన, సురక్షితమైన మరియు సహజమైన ఆహారమని పేర్కొన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను అందించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.



### పెన్షనర్స్ అందరికి పాత ఈహెచ్ ఎస్ కార్డ్సతో

# కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం

### ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ రెడ్డి



**గద్వాల బ్యూరో (సింగిడి):** ప్రభుత్వ పెన్షనర్స్ కు పాత ఈహెచ్ఎస్ కార్డులో ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం అందుతుందని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి అన్నారు. శనివారంజోగులాంబ గద్వాల పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డ్ లో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్ రావు ఆధ్వర్యంలో సభ్యులతో సమావేశము జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ ప్రభు త్వానికి వివరించడం జరిగిందని తెలిపారు. పెన్షనర్స్ అనారోగ్య సమస్యలతో ఇబ్బం ది పడుతున్న పెన్షనర్స్ నుండి ఈ హెచ్ ఎస్ ప్రీమియం మే 2026 నుండి బేసిక్ పే 1.5 శాతం తగ్గింపబడి ట్రస్ట్ కు జమచేయబ డుతుందనీ, 17-07-2026 నుండి క్యాష్లెస్ ట్రీట్మెంట్ మొదలైన నాటి నుండి వివిధ హాస్పిటల్స్ లో న్యాయమైన చికిత్స పొందుతున్నారు. అప్పటినుండి ట్రీట్మెంట్ ఖర్చుల అమౌంట్ బిల్స్ ఈహెచ్ సిటికు సమర్పిస్తే వారికి ఈ హెచ్ ఎస్ నుండి డబ్బులు చెల్లించాలని తెలిపారు. హెల్త్ కార్డ్స్ విషయం లో ఆదేశిస్తూ క్రొత్త హెల్త్ కార్డ్స్ వచ్చేవరకు,పాత కార్డ్స్ తో అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ చికిత్స అందచేయా లని, హైదరాబాద్ లోని హాస్పిటల్స్ యాజమాన్యంతో సమావేశం నిర్వహించి వైద్యం అందించటానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. సర్వీస్ పెన్షనర్స్ యొక్కడి పెండెం ట్స్,ఫ్యామిలీ పెన్షనర్స్ వారి ఎలిజిబుల్ ఉన్న క్రొత్త వారికి ఈ హెచ్ ఎస్ కార్డ్స్ కొరకు సంబంధిత ఎస్ టి ఓ/ఏ టి ఓ/డి టి ఓ కార్యాలయములలో అవసరమైన సమాచారముతో అప్లై చేసుకొనుటకు అనుమతించారు. వారికి క్రొత్త కార్డ్స్ ఇవ్వాలి,క్రొత్త కార్డ్స్ వచ్చేవరకు పాత కార్డ్స్ తో చికిత్స అందచేయాలి. ఈ సంఘం టీఎస్ జిఆర్ఈఏ ప్రాతినిధ్యం మేరకు కర్నూల్, విజయవాడ లలో ఎంప్యానెల్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుటకు చేర్చినట్లు వారు తెలిపారు. ఈ సమావేశం లో అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్ రావు, ఆర్థిక కార్యదర్శి బీసిరెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, సీనియర్ పెన్షనర్ హనుమంతు అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

### ఆటో కార్మికులపై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలి

#### ఆర్ఎస్పీ జిల్లా కన్వీనర్ కటారి రాములు




**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ఆటో కార్మికుల పై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని ఆర్ఎస్పీ జిల్లా కన్వీనర్ కటారి రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాందేవాడ ఆర్ఎస్ పీ పార్టీ కార్యాలయంలో యూనిటెడ్ ట్రేడ్ యూనియన్ ఆఫ్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామా బాద్ జిల్లా కన్వీనర్ కటారి రాములు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పెరిగిన డీజిల్ రేట్లలో కనీసం ఇళ్ళు కిరాయి కట్టని పరిస్థితిలో కుటుంబ పోషణ భారంతో వృత్తిని వీడవకుండా ఆటో నడిపిం చుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారిపై ట్రాఫిక్ పోలీసుల జరిమానాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలకు ప్రతి రోజు ఫోటోలు తీసుకుంటూ ట్రాఫిక్ పోలీసులు ఫైన్ లు వేస్తున్నారని, ఒకే రోజు పులాంగ్ చౌరస్తాలో, నిఖిల్ సాయి చౌరస్తాలలో రెండు ఫోటోలు ఒకే రోజు తీసి ఆటో డ్రైవర్లకు 1200, 1500 జరిమానా విధిస్తూ ఇబ్బం దులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒకపక్క మహాలక్ష్మి పథకం పెట్టి ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని, గిరాకీ లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఫైన్ లు వేసి ఆటో డ్రైవర్లకు బతకలేక పోతున్నారన్నారు. పెరిగిన నిత్యవసర ధరలు, డీజిల్ రేట్లు పెరగడంతో ఆటో కిరాయి ఒక వ్యక్తికి 20 మాత్రమే ఉండడం, పైగా ట్రాఫిక్ పోలీసుల జరిమానాతో చేసిన కష్టం మొత్తం జరిమానాలకే పెడుతూ కుటుంబాలు పస్తులుండే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

### శస్త్రచికిత్సకు అండగా

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### బాధితురాలికి చెక్కు అందజేత

#### చెక్కు అందజేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి, మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మహమూద్ బేగం (భర్త సాదిక్) కాలు శస్త్రచికిత్స కోసం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ 30,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి ఈ ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. అవసరంలో ఉన్న వారికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ కల్పన కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ఖాజా, మల్లేష్, ఖాజా, శంకర్, నవీన్, శివతో పాటు గ్రామ ప్రముఖులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## 91వ విశ్వశాంతి మహా యాగానికి 51 వేల విరాళం అందజేసిన సర్పంచ్



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న 91వ శ్రీకృష్ణ కాలచక్ర విశ్వశాంతి మహాయాగం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ యాగ నిర్వాహకులకు 51,000 వేల రూపాయల విరాళాన్ని అందజేసి తన ఆధ్యాత్మిక సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడు మాట్లాడుతూ, ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్రాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. యాగ నిర్వాహకులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాహకులు భక్తులు యాగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** బోధన్ మండలంలోని సంగెం, మినార్ పల్లి, భవానీపేట్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి, డిపిఓ శ్రీనివాసరావు సందర్శించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ,పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె. కిషోర్, ఎంపీఓ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాధా రాణి, రేఖ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సింగిడి

Singidi

సోమవారం 3-8-2026

### ఫ్యూడల్ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన

# పోరాట యోధుడు

## కాంచం కృష్ణమూర్తి- సిపిఎం నాయకులు



నినాదం, వేములపల్లి,(సింగిడి): ఫ్యూడల్ అణచివేత, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు కాంచం కృష్ణమూర్తి అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుశురాములు, పెంటమ్మ సకన్న తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో కాంచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సభను శనివారం వ్యవసాయ కూలీల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కృష్ణమూర్తి విశిష్ట పాత్ర పోషించారని కొనియాడారు. భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల బానిస వ్యవస్థ, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి పోరాట బాట పట్టించారని పేర్కొన్నారు. పోరాట ప్రారంభదశలోనే జైలు నుంచి తప్పించుకొని, పార్టీ పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విస్తృతం చేశారని తెలిపారు. ధాన్య వసూళ్లను అడ్డుకోవడం, పటేల్-పట్వారీ రికార్డులను స్వాధీనం చేసుకోవడం, పన్నుల నిరాకరణ వంటి కార్యక్రమాల్లో ఆయన కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. మొత్తూరు ప్రాంతంలో గడ్డం అమీన్, రజాకారుల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని, అమ్మనబోలు వద్ద పోలీసులు తరలిస్తున్న ధాన్యాన్ని అడ్డుకుని పేద ప్రజలకు పంపిణీ చేసిన ధీరుడని గుర్తుచేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి వంటి మహానాయకులతో కలిసి పనిచేశారని తెలిపారు. కృష్ణమూర్తి ఆశయ సాధనకు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెమిడాల భిక్షం, నాయకులు కొండేటి సుజాత, భూలక్ష్మి, ఈశ్వరమ్మ, ప్రేమలత, మిన్నయ్య, శేఖర్, శివ శంకర్, స్థానిక వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం




సూర్యాపేట ప్రతినిధి (సింగిడి):కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిధికా ఇన్ హోటల్లో జరిగిన ఏఐటియుసి జిల్లా మూడవ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఐటియుసి జిల్లాలో 31 సంఘాలు, 10 రాష్ట్ర సంఘాలతో ఐదు వేల సభ్యత్వాలతో బలమైన యూనియన్ గా జిల్లాలోకార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. గతంలో పోరాట సాధించుకున్న అనేక హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని, 8 గంటల పని విధానం రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని, సమస్యల పరిష్కారం కోసం చివరి అస్త్రంగా సమ్మెలు చేస్తున్నామని, అయితే సమ్మె చేయడం కూడా చట్ట విరుద్ధంగా ప్రకటించి సమ్మె చేసిన వారిని జైల్లో పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని కార్మిక వర్గాలంతా ఏకం కావాలని నియంతృత్వ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో అందరం పోరాడితేనే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, దానివల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని అదేవిధంగా హమాలీ సంక్షేమ బోర్డు, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని అన్నారు. ఈ మహాసభలో కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, ధూళిపాల ధనుంజయ నాయుడు, దేవవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్ చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు బూర వెంకటేశ్వర్లు గుగులోతు రాజారామ్ తిరుపురం సుధాకర్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్, స్వప్న కవిత గోపమ్మ ఖమ్మంపాటి రాము, ఎడవెల్లి శ్రీకాంత్, సాయిబాబు, బి శ్యాంసుందర్ ఎస్ కే లతీఫ్, బూర సైదులు సిపిఐ సీనియర్ నాయకులు ఖమ్మం పాటిఅనంతయ్య సారి రాఘవరెడ్డి దంతాల పద్మ రేఖ తదితర కార్మికులు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ చోరీలతో రైతుకు తీరని నష్టం



భిక్కనూర్, (సింగిడి):భిక్కనూర్ మండలంలోని గుర్జకుంట--బస్వాపూర్ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు కొనసాగుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం రాత్రి దుండగులు నాలుగు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి వాటిలోని కాపర్ వైర్లను ఎత్తుకెళ్లారు. దీంతో సాగునీటికి విద్యుత్ సరఫరా నిలిచిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, గత నెల రోజుల వ్యవధిలో ఇదే ప్రాంతంలో మొత్తం 15 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్లను దొంగలు అపహరించారు. వరుస చోరీలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై గుర్జకుంట గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి స్పందిస్తూ, వర్షాకాలంలో రైతులు నాట్లు వేసి పంటలపై ఆశలు పెట్టుకున్న సమయంలో ఇలాంటి చోరీలు జరగడం బాధాకరమన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చోరీలను అరికట్టేందుకు పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా, ఈ కేసులను పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితులను త్వరలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నాటిన ప్రతి మొక్కను బతికించాలి : సర్పంచ్, ఎంపీఓ

కోడేరు, (సింగిడి): కోడేరు మండల పరిధిలోనితీగలపల్లి పంచాయతీలోని నర్సరీని సర్పంచ్ సురేష్, ఎంపీవో బలరాం నాయక్ శనివారం నాడు పరిశీలించారు. వనమహోత్సవం టార్గెట్ 100 శాతం పూర్తయ్యేలా సమర్థవంతంగా పనులు చేపట్టాలన్నారు. నాటిన మొక్కలన్నింటినీ కంటికి రెప్పలా కాపాడుకోవాలని, సంరక్షణ చర్యల్లో నిర్లక్ష్యం వహించవద్దని ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్యకు సూచించారు. పచ్చదనం పెంచడంలో గ్రామస్థులు, అధికారులు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ సురేష్ అన్నారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నాటిన మొక్కను బ్రతికించుకోవాలని ఆయన సూచించారు

# రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్

### ఇన్స్పెక్టర్ ఏ. సీతయ్య




రాజేంద్రనగర్, (సింగిడి):రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ.సీతయ్య అన్నారు. రాబోయే వినాయక చవితి, బోనాల పండుగల నేపథ్యంలో శనివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు ఇన్స్పెక్టర్ ఏ.సీతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ సీతయ్య మాట్లాడుతూ.... సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే సహించేది లేదని కఠినంగా హెచ్చరించారు. రౌడీ షీటర్ లందరూ పాత పద్ధతులను స్వస్తి చెప్పి, చట్టబద్ధమైన పనులు చేసుకుంటూ సన్మార్గంలో జీవించాలని ఆయన సూచించారు. శాంతియుత జీవనం ప్రతి ఒక్కరూ చట్టపరమైన పనులు చేసుకుంటూ తమ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించాలని అన్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరగడం గుంపులుగా చేరి గొడవలకు దిగడం లేదా ప్రజలను భయాందోళనకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం నిఘా: పోలీసుల తనిఖీలో భాగంగా రాత్రి సమయాల్లో అధికారులు ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా ఇతర ప్రాంతాల నుండి రౌడీషీటర్లు ఆశ్రయం పొందినా లేదా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. బైండోవర్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రతి శనివారం నిర్వహించే పోలీస్ స్టేషన్ హాజరుకు తప్పనిసరిగా హాజరుకావాలని వారిని ఆదేశించారు. పద్ధతి మార్చుకొని సన్మార్గంలో నడిచే వారికి చట్ట ప్రకారం అన్ని విధాల సహకారం ఉంటుందని, మరల నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ సహా కఠినమైన చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# విద్య, చిన్నారుల సంక్షేమమే ధ్యేయం సర్పంచ్ పుప్పాల నరేష్..

### డిజిటల్ బోధన పరిశీలన – చిన్నారులకు దుస్తుల పంపిణీ: సర్పంచ్ వెల్లడి...



ఆర్మూర్ (సింగిడి): క్షేత్రస్థాయి తనిఖీలతో బాధ్యత చాటుకున్న సర్పంచ్ పుప్పాలనరేష్. శనివారం రోజున తిమ్మపూర్ గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్పంచ్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలో విద్యా ప్రమాణాలు పెంచడం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా, సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారంలో రోజున గ్రామ పంచాయతీ కార్యదర్శి, నరేందర్ తో కలసి,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాలను సర్పంచ్ సందర్శించి,క్షేత్రస్థాయి లో పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల సందర్శన సందర్భంగా, డిజిటల్ తరగతుల ద్వారా విద్య బోధన జరుగుతున్న తీరును, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను స్థానిక సర్పంచ్, కార్యదర్శి ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, విద్యా సౌకర్యాలు,వారి సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఆయన, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాల ప్రాంగణం వంట పరిసరాల్లో, అత్యున్నత స్థాయి పరిశుభ్రత పాటించాలని, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం ప్రధానోపాధ్యాయుల తో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి, విద్యా ప్రమాణాల పెంపుపై చర్చించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులు, ఆహార ధాన్యాల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు నూతన యూనిఫామ్ దుస్తులను అందజేశారు. పసిపిల్లల ఆరోగ్య భద్రతే ప్రధాన ధ్యేయంగా, అంగన్‌వాడీ కేంద్రాలలో సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం, నిరంతరం కొనసాగాలని సూచించారు. గ్రామ సమగ్ర అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం పంచాయతీ యంత్రాంగం, ఎల్లవేళలా పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని అని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# ఉద్యమకారులు దళారులను నమ్మి మోసపోవద్దు

### జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య



భీమదేవరపల్లి, (సింగిడి):తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2009 నుంచి 2014 వరకు భీమదేవరపల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు త్యాగాలు చేశారని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారుల వివరాలను సేకరిస్తోందని తెలిపారు. మండల జేఏసీ చైర్మన్‌గా తమ వద్ద ఉన్న ఉద్యమకారుల పూర్తి వివరాలను సంబంధిత కమిటీకి ఇప్పటికే అందజేసినట్లు వెల్లడించారు. ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాల పేరుతో కొందరు మధ్యవర్తులు, దళారులు డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించే అవకాశం ఉందని హెచ్చరించిన సారయ్య, అలాంటి వారి మాటలు నమ్మి ఎట్టి పరిస్థితుల్లోనూ మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా సంబంధిత ప్రభుత్వ అధికారులు లేదా జేఏసీ ప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రతి మహిళ కలలు సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలి



చింతపల్లి, (సింగిడి): ప్రతి మహిళకు జీవితంలో ఒక లక్ష్యం, ఒక కల ఉండాలని, ఆ కలలను సాకారం చేసుకునేలా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆదర్శ మండల మహిళా సమాఖ్య పిలుపునిచ్చింది. సమాఖ్య అధ్యక్షురాలు మానుపాటి మమత అధ్యక్షతన శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహిళల ఆర్థిక, సామాజిక, విద్యా, ఆరోగ్యాభి వృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సిఆర్పిలు భాగ్యలక్ష్మి, ప్రమీల,లు మాట్లాడుతూ మహిళలు బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా పొందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. పాడి పరిశ్రమ, కుట్టు కేంద్రాలు, చిన్నతరహా వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు, పశుపోషణ వంటి జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టి కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని వివరించారు. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా మరిన్ని ఆర్థిక అవకాశాలను పొందవచ్చని తెలిపారు. ఏ పి ఎం. నరసింహ మాట్లాడుతూ మహిళలకు బ్యాంకు, స్త్రీనిధి రుణాల సద్వినియోగం, జీవనోపాధి పెంపు, ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, పరిశుభ్రత, మౌలిక వసతులు, సంస్కృతి--సంప్రదాయాల పరిరక్షణ తదితర అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం కూడా ఆర్థికంగా బలపడుతుందన్నారు. అందుకోసం ప్రతి మహిళ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, రమేష్, రాజశేఖర్ , పి. నాగమణి, విజయ ,నరసింహ, అకౌంటెంట్ హైమావతి కంప్యూటర్ ఆపరేటర్ చెట్టుపల్లి వనజ, వి ఓ ఏ లు, ఇ సి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు ముర్రు పాలే శ్రీరామరక్ష...

### అంగన్‌వాడీ సూపర్వైజర్ పరిమి రజిని



నినాదం,(సింగిడి):బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు శిశువు ఆరోగ్యానికి శ్రీరామరక్ష లాంటివని, ఇది మొదటి టీకాగా పనిచేస్తుందని దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ సూపర్వైజర్ పరిమి రజిని తెలిపారు. శనివారం వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్, 1, 2 రావులపెంట, 1, 3 కామేపల్లి, 1, 2 ఇటిక్యాల, సెట్టిపాలెం, తిమ్మారెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో నిర్వహించిన సమావేశాల్లో పరిమి రజిని మాట్లాడారు. ముర్రుపాలలో ఉండే పసుపు పచ్చని కొలెస్ట్రామ్ బిడ్డకు రోగనిరోధక శక్తిని అందిస్తుందని, పుట్టుకామెర్లు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుందని వివరించారు. నవజాత శిశువుకు తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని, ఎలాంటి డబ్బా పాలు ఇవ్వకూడదని సూచించారు. డబ్బా పాల వల్ల పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు. ఏడో నెల నుంచి పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పడితే పిల్లలు శారీరకంగా, మానసికంగా బలంగా ఎదుగుతారని తెలిపారు. తల్లిపాలలో లభించే పోషక విలువల గురించి గ్రామీణ మహిళలకు, తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లల సందీప్, ఎస్. చంద్రయ్య, పెద్దపంగ సైదులు, డి. శ్రీనివాస రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, కాంతమ్మ, వెంకటరమణ, శారద, సుభద్ర, యాదమ్మ, విమల, తండు నిర్మల, ఆరోగ్య సిబ్బంది జి. జ్యోతి, సైదమ్మ, శ్రీధర్ రెడ్డి, ఆశా వర్కర్లు అన్నపూర్ణ, లక్ష్మి, ఆయాలు, బాలింతలు, గర్భిణులు, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మారపాక దంపతులకు ఘన సన్మానం



కొత్తగూడెం, (సింగిడి)::ప్రముఖ సంగీత దర్శకుడు మారపాక కృష్ణస్వామి గారి సతీమణి శ్రీమతి మారపాక జ్యోతి రేణుక గారి పదవీ విరమణతో పాటు దంపతుల షష్ఠిపూర్తి సందర్భంగా స్థానిక పీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ, కృష్ణస్వామి--జ్యోతి రేణుక దంపతులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అభ్యుదయ కళా సేవా సమితి సభ్యులు దంపతులను శాలువాలు, గజమాలలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థను నిర్మూలించి రిజర్వేషన్లు తొలగించాలి

### అంబేద్కర్ సంఘం నాయకులు చెప్యాల ప్రకాష్



భీమదేవరపల్లి (సింగిడి):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో అంబేద్కర్ సంఘం నాయకులు చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ, భారతదేశంలో స్వాతంత్య్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా బహుజన వర్గాలకు సామాజిక గౌరవం, సమాన అవకాశాలు పూర్తిగా లభించలేదని పలువురు సామాజిక ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రిజర్వేషన్లు తొలగించాలంటే ముందుగా కుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, కుల వివక్ష కొనసాగుతున్నంత వరకు రిజర్వేషన్లు అవసరమని పేర్కొన్నారు. వారి ప్రకారం, 1902లో ఛత్రపతి సాహు మహారాజు వెనుకబడిన వర్గాలకు తొలిసారిగా రిజర్వేషన్లు అమలు చేశారు, అనంతరం రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించబడినట్లు గుర్తు చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ల శాతం తక్కువగా ఉందని, అదే సమయంలో ఈడబ్ల్యూఎస్ కింద 10 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని ప్రస్తావించారు. ఇప్పటికీ అణగారిన వర్గాలు సామాజిక వివక్ష, కుల అవమానాలు, కులాంతర వివాహాలపై దాడులు, విద్యా సంస్థలు, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో వివక్షను ఎదుర్కొంటున్నాయని వారు ఆరోపించారు. కుల వ్యవస్థ కొనసాగుతున్నంత వరకు రిజర్వేషన్లను కొనసాగించాలని, రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు.

## భిక్కనూర్ బస్టాండ్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి..



### రద్దీ వేళల్లో అదనపు బస్సులు నడపాలి

భిక్కనూర్, (సింగిడి):భిక్కనూర్ బస్టాండ్‌లో ప్రయాణి కులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, రద్దీ సమయాల్లో అదనపు బస్సులు నడపాలని గ్రామ సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ కామారెడ్డి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. భిక్కనూర్ బస్టాండ్ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి కోసం మూత్రశాలలు, తాగునీరు, కూర్చునేందుకు బెంచీలు తదితర మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఉదయం ఉద్యోగులు, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణించే సమయంలో బస్సుల కొరత కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆ సమయంలో అదనపు బస్సులు నడిపి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యల సుదర్శన్, సిద్ధ రామేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజబాబు గౌడ్, కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

### అనుమానితులు కనిపిస్తే

## పోలీసులకు సమాచారం ఇవ్వండి:

### ఎస్ఐ అనిల్



భిక్కనూర్, (సింగిడి):బిక్కనూర్ మండల పరిధిలో ఇటీవల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి కాయిల్స్ వరుసగా చోరీకి గురవు తున్న నేపథ్యంలో రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భిక్కనూర్ ఎస్ఐ అనిల్ సూచించా రు. ట్రాన్స్ ఫార్మర్లకు యాంటీ థెఫ్ట్ బోల్టులు వెల్డింగ్ చేయించుకోవడం ద్వారా చోరీలను అరికట్టవచ్చని తెలి పారు. ముఖ్యంగా వ్యవసాయ పొలా ల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రాత్రి వేళల్లో నిఘా ఉంచాలని, విలువైన విద్యుత్ పరికరాల భద్రతపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, 112 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్ఐ అనిల్ కోరారు. ప్రజల సహకా రంతోనే ట్రాన్స్‌ఫార్మర్ చోరీలను అరికట్టి, నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సాధ్యమవు తుందని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### వరద బాధితులకు అండగా నిలిచిన నెల్లిపాక సర్పంచ్ ముంద్రు రామకృష్ణ



అశ్వాపురం, (సింగిడి):గోదావరి వరదలతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామపంచాయతీ సర్పంచ్ ముంద్రు రామకృష్ణ అండగా నిలిచారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చుతో వరద బాధితులకు అవసరమైన ఆహారాన్ని అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. వరదల కారణంగా ఆహారం, తాగునీరు వంటి కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులను గుర్తించిన ఆయన చిన్నారులు, వృద్ధులు, మహిళలు సహా బాధితులకు పాలు, సాయంత్రం భోజనాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పలువురు వరద బాధితులకు ఊరట లభించింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా పదవి అనేది అధికారాన్ని ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడానికేనని ముంద్రు రామకృష్ణ తన సేవల ద్వారా నిరూపించారని కొనియాడారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడంఅభినందనీయమని పేర్కొన్నారు. వరద బాధితుల పట్ల ఆయన చూపిన సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఇలాంటి మానవతా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తినిస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.




'ఎల్లమ్మ'లో పర్షిగా

# దేవిశ్రీ ప్రసాద్..

## ఫస్ట్‌లుక్ చూశారా?

సంగీత దర్శకుడిగా చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు దేవిశ్రీ ప్రసాద్ . ఇప్పుడాయన వెండితెరపై అలరించబోతున్న సంగతి తెలిసిందే. 'బలగం' వేణు యెల్దండి దర్శకత్వంలో దేవిశ్రీ ప్రసాద్ నటిస్తున్న తాజా చిత్రం 'ఎల్లమ్మ'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఆగస్టు 2న దేవి పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీలోని ఆయన లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. చేతిలో కిరీటం పట్టుకుని రెట్రోలుక్‌లో ఆయన కనిపించారు.

**"ఎల్లమ్మ... నుంచి పర్షిని పరిచయం చేస్తున్నాం. మట్టి నుంచి పుట్టిన ఈ పాత్రను మీరెప్పటికీ గుర్తుంచుకుంటారు. ఈ ప్రయాణాన్ని కూడా మీరెప్పటికీ మర్చిపోలేరు. ఆయన సంగీతాన్ని మనం సెలబ్రేట్ చేసుకున్నాం. దాంతో పాటు, ఈసారి వెండితెరపై ఆయన నటనను కూడా వేడుకగా జరుపుకొందాం. రాక్‌స్టార్ డీఎస్‌పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. రాబోయే అద్భుతాలను ఈ ప్రపంచం అస్సలు ఊహించలేదు" – ఎల్లమ్మ టీమ్**

ఈ చిత్రంలో దేవిశ్రీ ప్రసాద్ డప్పు కళాకారుడిగా కనిపించనున్నట్లు ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. అంతకుమించిన సరికొత్త కథాంశంతో వేణు దీనిని రూపొందిస్తున్నారు. వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

నాగార్జున 100వ చిత్రానికి సంగీత దర్శకుడిగా..
అగ్ర కథానాయకుడు నాగార్జున 00వ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైంది. రా.కార్తిక్ దర్శకత్వంలో నాగార్జున నటిస్తున్న ఈ మూవీకి సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ పనిచేయనున్నారు. చిత్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ విషయాన్ని ప్రకటించింది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో 'మన్మథుడు', 'మాస్', 'కింగ్', 'ఢమరుకం', 'కుబేర' చిత్రాలు వచ్చిన సంగతి తెలిసిందే

ఈ ప్రయాణమంతా

# నా బిడ్డతోనే..

దీపికా పదుకొణె

బాలీవుడ్ అగ్రకథానాయిక దీపికా పదుకొణె మరోసారి తల్లి కాబోతున్న సంగతి తెలిసిందే. ఆమె తన రెండో సంతానం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా తన ప్రెగ్నెన్సీకి సంబంధించిన ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ వేదికగా అభిమానులతో



పంచుకున్నారు.
సాధారణంగా గర్భంతో ఉన్నప్పుడు ఎక్కువ బరువు ఎత్తకూడదని చెబుతుంటారు. కానీ, గర్భవతులుగా ఉన్నప్పటికీ తల్లులు తమ మొదటి బిడ్డను ఎత్తుకుంటూ ఉంటారు. సరిగ్గా ఈ విషయాన్నే చెబుతూ ఉన్న ఓ రీల్‌ను దీపిక పంచుకున్నారు. "నా ప్రెగ్నెన్సీ ప్రయాణం అంతా ఇలాగే సాగుతోంది" అని దానికి క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తన వ్యక్తిగత విషయాలను దీపిక ఎక్కువగా బయటకు వెల్లడించరు. కానీ, అప్పుడప్పుడూ ఇలాంటి పోస్ట్‌లు చేస్తూ అభిమానులను అలరిస్తుంటారు. ప్రస్తుతం ఆమె తన మొదటి బిడ్డతో సమయం గడుపుతూనే, రెండో బిడ్డకు స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి సమయాన్ని కుటుంబానికే కేటాయిస్తున్నారు.

మరోవైపు వృత్తిపరంగానూ దీపికా వార్తల్లో నిలుస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ నుంచి ఆమె తప్పుకొన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రెగ్నెన్సీ కారణంగా తాను రోజుకు కేవలం 8 గంటలు మాత్రమే పనిచేస్తానని షరతు విధించడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. 'కల్కి' తొలి భాగంలో పని చేసినప్పటికీ, ఇప్పుడు కొన్ని కారణాల వల్ల సీక్వెల్‌లో ఆమె నటించడం లేదని నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీ



# మంగ ముచ్చట్లివీ..

సినిమా సింగిడి
Cinma Singidi

సోమవారం
3-8-2026

'శ్రీనివాస మంగాపురం'తో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వనున్నారు రషా థడానీ. జయకృష్ణ ఘట్టమనేని హీరోగా రానున్న ఈ చిత్రం జులై 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆమె గురించి కొన్ని విషయాలు..

ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రషా.. పుట్టిపెరిగిందంతా ముంబయిలోనే. పూర్తి పేరు రషావిశాఖ థడానీ.
ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రషా.. పుట్టిపెరిగిందంతా ముంబయిలోనే. పూర్తి పేరు రషావిశాఖ థడానీ. ప్రస్తుతం బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ చేస్తోంది. ప్రస్తుతం బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ చేస్తోంది. మార్షల్ ఆర్ట్స్ వచ్చు. తైక్వాండోలో బ్లాక్ బెల్ట్‌నీ సాధించింది. మార్షల్ ఆర్ట్స్ వచ్చు. తైక్వాండోలో బ్లాక్ బెల్ట్‌నీ సాధించింది.సంగీతం అంటే ఎంతో ఇష్టం. జంతు ప్రేమికురాలు. కుక్కపిల్లలతో దిగిన ఫొటోలను తరచూ పంచుకుంటుంది.
సంగీతం అంటే ఎంతో ఇష్టం. జంతు ప్రేమికురాలు. కుక్కపిల్లలతో దిగిన ఫొటోలను తరచూ పంచుకుంటుంది.రషా డ్యాన్సర్ కూడా. కథక్‌తోపాటు మరికొన్ని నృత్యాల్లోనూ ప్రవేశముంది. రషా డ్యాన్సర్ కూడా. కథక్‌తోపాటు మరికొన్ని నృత్యాల్లోనూ ప్రవేశవుంది. తల్లితో పాటు ఔటింగ్‌కు వెళ్తే దర్శకుడు తనను చూసి హిందీ చిత్రం'ఆజాద్'లో అవకాశం ఇచ్చారు. అలా ఇండస్ట్రీకి వచ్చింది. అలియా భట్, దీపికా పదుకొణె అంటే ఇష్టం. వారిని చూసి ఎన్నో నేర్చుకున్నట్లు
అమ్మకుగారాల పట్టి. 'అమ్మ నేనేం చేసినా ఏమీ అనదు. తప్పుల నుంచే నేర్చుకుంటారని చెబుతుంది' అని చెప్పింది. ప్యాషన్‌ను ఇష్టపడుతుంది. ఆర్భాటంగా కనిపించడం కంటే సౌకర్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది.
ప్యాషన్‌ను ఇష్టపడుతుంది. ఆర్భాటంగా కనిపించడం కంటే సౌకర్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది.
'శ్రీనివాస మంగాపురం'లో మంగ పాత్రలో కనిపించనుంది. నిజ జీవితంలో తాను అలానే ఉంటానంటోంది. 'శ్రీనివాస మంగాపురం'లో మంగ పాత్రలో కనిపించనుంది. నిజ జీవితంలో తాను అలానే ఉంటానంటోంది.




నటనకు ఆస్కారం ఉన్న పాత్రలనే

# ఎంచుకుంటాను

## అవికా గోర్

'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌లో ఆనంది పాత్రతో గుర్తింపు తెచ్చుకున్నారు నటి అవికా గోర్ప్ర ముఖ స్టంట్ రియాలిటీ షో 'ఖత్రోన్ కే ఖిలాడి' ద్వారా ఆమె మళ్లీ బుల్లితెరపై సందడి చేయనున్నారు. ఈ షో 15వ సీజన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలు పంచుకున్నారు. "ప్రస్తుతం నేను నా ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉన్న పాత్రలనే ఎంచుకుంటున్నాను. ఏదో ఒక పాత్ర అని ఒప్పుకోవట్లేను. 'ఖత్రోన్ కే ఖిలాడి' షో అంత సులభం కాదు. అది శారీరకంగా, మానసికంగా సవాల్‌తో కూడినది. గతంలో ఈ షో 9వ సీజన్‌లో నేను కంటెస్టెంట్‌గా పాల్గొన్నాను. అప్పుడు కొన్ని స్టంట్స్ చేయాలంటే భయమేసింది. వాటితో పోలిస్తే ఈ సారి స్టంట్స్ విషయంలో ఫర్వాలేదు. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. త్వరలో టీవీకి సంబంధించి కూడా ఓ ప్రాజెక్ట్ రాబోతోంది. దానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తాను. ఓ పంజాబీ మ్యూజిక్ వీడియోలోనూ నటించాను. అది ఆగస్టు 7న విడుదల కానుంది" అని అవికా పేర్కొన్నారు. ఇక, ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి హోస్ట్ చేస్తున్న 'ఖత్రోన్ కే ఖిలాడీ 15' ప్రస్తుతం జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090